ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

3-8-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 184, పేజీలు : 10+4 వెల : 6.50


**మహిళా సాధికరతతోనే ప్రపంచ ఆర్థిక సమృద్ధి: మోడీ**

**మణిపూర్‌లో 3 నెలల్లో 30 మంది అదృశ్యం**

5లో

## ఎమ్మెల్యేల ఆస్తులు 55వేల కోట్లు పైనే..

అందరూ బిలియనీర్లే..

మొత్తం బిజెపి ఎమ్మెల్యేల ఆస్తులు - 16,234 కోట్లు

కాంగ్రెస్ ఎమ్మెల్యేలు 15,798 కోట్లు

వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు 3,379 కోట్లు

బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు 1,443 కోట్లు

**న్యూఢిల్లీ,ఆగస్టు 2:** దేశంలోని సంపన్నులైన ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు సుమారు 4వేల మందికిపైగా ఉన్నసంగతితెలిసిందే. ఇపుడు వీరందరి వద్ద ఉన్న ఆస్తుల విలువ అక్షరాలా 55 వేల కోట్ల రూపాయలని తేలింది. ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక ఎడిఆర్ నేషనల్ ఎలక్షన్‌వాచ్, ఎన్ఇడబ్ల్యు సంస్థలు సంయుక్తంగా అధ్యయనంచేసిన నివేదికను తాజాగా విడుదలచేసారు. ఈ ఎమ్మెల్యేల్లో ఒక్క కర్ణాటక ఎమ్మెల్యేల ఆస్తుల విలువలే దేశంలోని మూడు రాష్ట్రాల వార్షిక బడ్జెట్ మొత్తంకలిపినా కూడా ఎక్కువగానే ఉన్నాయి. ఇక బిజెపి కాంగ్రెస్ పార్టీలకు చెందిన ఎమ్మెల్యేల ఆస్తుల మొత్తం విలువలు 32 వేలకోట్లకుపైగానే ఉనర్నాయి.
దేశంలో సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఎన్నికల సంఘానికి అందించిన అఫిడవిట్‌లలో పొందుపరిచిన సమాచారం ఆధారంగానే ఈ నివేదికలనుక్రోడీకరించారు. మొత్తం 28రాష్ట్రాలు, అసెంబ్లీలు ఉన్న రెండు కేంద్ర పాలితప్రాంతాల్లోని ఎమ్మెల్యేల సమాచారంతో ఈ నివేదిక విడుదలయింది. ≫2

## గర్భిణులు బాలింతలకు పౌష్టికాహారం



వైఎస్సార్ సంపూర్ణ పోషణ, సంపూర్ణ పోషణ్ ప్లస్ టెక్‌హోమ్ రేషన్ కిట్లుపంపిణీ చేస్తున్న సిఎం జగన్

### చిన్నారులకు అత్యంత నాణ్యమైన చదువు

### ఆంగ్ల పరిజ్ఞానం, సామాజిక విజ్ఞానం బోధన

### వైఎస్సార్ సంపూర్ణ పోషణ, పోషణ్ ప్లస్ కిట్ల పంపిణీని ప్రారంభించిన సిఎం జగన్

**విజయవాడ ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** చిన్నారులకు భవిష్యత్తు దిక్సూచులుగా అంగన్‌వాడీలను రూపొందించినట్లు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఈ పౌండేషన్ స్కూళ్లలో పిల్లలకు అత్యంత నాణ్యమైన విద్య. శక్తివంతమైన పౌష్టికాహారం అందిస్తామన్నారు. ఆరోగ్యవంతమైన భవిష్యత్తు తరాల కోసం సంపూర్ణ పోషణ, సంపూర్ణ పోషణ్ ప్లస్ కార్యక్రమాలను మరింత బలోపేతం చేసామన్నారు. చిన్న వయస్సులోనే పిల్లలు అత్యున్నత, నాణ్యమైన విద్యాఅవగాహనకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈక్రమంలోనే రాష్ట్రంలోని అంగన్‌వాడీలను ఫౌండేషన్ స్కూళ్లగా రూపొందించామన్నారు. ఈ పూర్వ ప్రాథమిక విద్యాలయాలో విద్యార్థులను అతి చిన్న వయస్సునుంచే ప్రపంచాన్ని అర్థం చేసుకునే సామాజిక విజ్ఞానం, ఆంగ్ల పరిజ్ఞానం అందిస్తామన్నారు.
ఈ క్రమంలో 10వేలకుపైగా అంగన్‌వాడీల్లో మౌలిక సదుపాయాలు, విద్యాంశాలను అందుబాటులోకి తీసుకుని రావడంతో పాటుగా శాశ్వత భవనాలుండే విధంగా చర్యలు చేపట్టామన్నారు. సుమారు 45వేల అంగన్‌వాడీ కేంద్రాలను ప్రాధాన్యతాక్రమంలో అన్ని పనులను ముందుకుకెళ్లాలని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు. పౌండేషన్ స్కూళ్ళలో చిన్నారులకు బోధనపై దృష్టిపెట్టాలన్నారు. రాష్ట్రంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్తి స్థాయి సిబ్బంది కావాలన్నారు. ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు పోస్టులను భర్తీ చేయాలన్నారు. మహిళాభివృద్ధి, శిశుసంక్షేమంపై సిఎం జగన్ తన మజిలీ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్షను నిర్వహించారు. అంతకు ముందు గర్భిణీలు, బాలింతలకు ఇచ్చే వైఎస్సార్ సంపూర్ణ పోషణ, వైఎస్సార్ సంపూర్ణ పోషణ్ ప్లస్‌హోమ్ రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన గర్భిణీలు, బాలింతలకు టేక్‌హోమ్ కిట్‌లను సిఎం అందించారు. వారితో చిన్నారులతో ముచ్చటించారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ కిట్ క్రింద నెలకు 2కిలోల మల్టీగ్రెయిన్ ఆటా, అరకిలో వేరుశెనగచిక్కీ, అరకిలో రాగిపిండి, అరకిలోబెల్లం, అరకిలో ఎండు ఖర్జూరం పంపిణీ చేయనున్నారు. ఒక్కో ≫2



## ఈ సభకు.. నే రాను!

### ఇంత గందరగోళమా! సభ జరగనివ్వరా?

### ఎంపిల ప్రవర్తనలో మార్పు వచ్చేదాకా లోక్‌సభలో అడుగుపెట్టబోనంటూ ఆవేదన వ్యక్తం చేసిన స్పీకర్ ఓం బిర్లా

**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** మణిపూర్ అంశంతో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముందుకు సాగడం లేదు. ఈ తరుణంలో బుధవారం కూడా ఆందోళనలు కొనసాగాయి. అయితే ఈ వ్యవహారాన్ని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తీవ్రంగా పరిగణించారు. ఎంపీల ప్రవర్తనలో మార్పు వచ్చేంత వరకు తాను సభలో అడుగుపెట్టబోనంటూ ప్రకటించారు ఆయన. ఓ వైపు అధికార పక్షం, మరోవైపు విపక్ష సభ్యులపైనా ≫2

## టోల్‌ప్లాజాల వద్ద ఇక ఆగక్కర్లేదు

5లో

### కేంద్ర రహదారుల శాఖ సహాయ మంత్రి వికె సింగ్

## కిడ్నీ మార్పిడి కేసులో వీడిన మిస్టరీ



మీడియాతో మాట్లాడుతున్న ఎసిపి హనుమంతరావు

### నలుగురు నిందితుల అరెస్ట్, తప్పుడు పత్రాలతో అర్జీ పెట్టుకున్నట్లు వెల్లడి

**విజయవాడ క్రైం,ఆగస్టు 2,ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన విజయవాడ కిడ్నీ మార్పిడి కేసులో భవానీపురం పోలీసులు భవానీపురం, హెచ్‌బి కాలనీకి చెందిన కాటి కార్తీక్, కాటి నాగమణి, తమ్మిశెట్టి వెంకయ్య, బాలభాస్కర్‌నగర్ ప్రాంతానికి చెందిన వనమాల కనకలక్ష్మి అలియాస్ బంగారిలను అరెస్ట్ చేశారు. ఈ కేసు గురించి మధ్యాహ్నం 2 గంటలకు భవానీపురం పోలీస్ స్టేషన్‌లో పశ్చిమ ఎసిపి డాక్టర్ కె.హనుమంతరావు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 27న భవానీపురం తహసీల్దార్ భవానీపురం పోలీసులకు ఒక ఫిర్యాదు చేశాడని తెలిపారు. అందులో ఒక మహిళ తన బంధువుకు కిడ్నీ సమస్య ఉందని తన కిడ్నీని అతనికి దానమివ్వడానికి నిర్ణయించుకున్నానని, దీని నిమిత్తం ఫ్యామిలీ స్ట్రక్చర్ వాస్తవిక, రెసిడెన్స్ సర్టిఫికెట్ కోసం అర్జీ పెట్టుకున్నామని, సదరు అర్జీని విచారించగా సదరు మహిళ డబ్బు కోసం తప్పుడు పత్రాలతో అర్జీ పెట్టుకున్నట్లు విచారణలో తేలిందని, దీనిపై తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారని తెలిపారు. దానిపై భవానీపురం పోలీసులు కేసు నమోదు చేశారని పేర్కొన్నారు. అంతేకాక సదరు తహసీల్దారుపై వ్యక్తులు కిడ్నీ డొనేట్ చేయడానికి ఫ్యామిలీ స్ట్రక్చర్, వాస్తవిక, రెసిడెన్స్ సర్టిఫికెట్ కోసం అర్జీ పెట్టుకుందని మరొక ఫిర్యాదును దాఖలు చేయగా దానిపై కూడ భవానీపురం పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ విషయంపై సిపి క్రాంతి రాణా టాటా తీవ్రంగా స్పందించి, ఆయన ఇచ్చిన ఆదేశాల మేరకు డిసిపి విశాల్ గున్ని పర్యవేక్షణలో పశ్చిమ ఎసిపి హనుమంతరావు, భవానీపురం సిఐ అబ్దుల్ సలాం వారి సిబ్బందితో కలిసి పలు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి అనుమానితులపై నిఘాను ఏర్పాటు చేసామని వెల్లడించారు.
బుధవారం భవానీపురం షాదీఖానావద్ద పై నిందితులు నలుగురిని అరెస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కేసు వివరాలను వెల్లడించారు. కాటి కార్తిక్ తాపి పనిచేస్తుంటాడు. కరోనా అనంతరం తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురుద్దేశ్యంతో తనకు తెలిసిన వారి ద్వారా కిడ్నీ మార్పిడిలో మధ్యవర్తిగా వ్యవహరించే బాబూరావు అను వ్యక్తి పరిచయం కాగా, బాబూరావు వద్ద కొన్ని రోజులు రోజు వారి జీతం క్రింద పనిచేస్తూ బాబూరావు చెప్పిన వ్యక్తులను ఆస్పత్రికి తీసుకెళ్లడం, పరీక్షలు చేయించడం, తీసుకురావడం వంటి పనులను చేసేవాడు. ఈ క్రమంలో ప్రముఖ ఆస్పత్రిలో పనిచేసే ఒక వ్యక్తి ద్వారా దీపక్‌రెడ్డి(కిడ్నీ రిసీవర్)ని పరిచయం చేసుకుని కిడ్నీ ఇచ్చినందుకు గాను రూ.29 లక్షలు ఇచ్చే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారు. కార్తీక్ తనకు తెలిసిన మహిళ ద్వారా వేరొక మహిళ కిడ్నీ, ఇవ్వడానికి సుముఖం తెలిపిందని ఆమెను తనిఖీ ≫2

## కమిషన్లకోసమే వారందరు



బుధవారం జమ్మలమడుగు పట్టణం రోడ్డుషోలో పాల్గొన్న చంద్రబాబు

### పెండింగ్ పనులను పరిశీలించిన చంద్రబాబు

### వచ్చే ఎన్నికలో టిడిపి జెండా ఎగురవేస్తాం

**జమ్మలమడుగు, ఆగస్టు 2, ప్రభాతవార్త:** . బుధవారం పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల పరిశీలన కార్యక్రమంలో భాగంగా మాజీ సిఎం చంద్రబాబునాయుడు జమ్మలమడుగు, పులివెందుల నియోజకవర్గాల్లో రోడ్డుషో క్యాక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మలమడుగు పట్టణంలో రోడ్డుషో కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జమ్మలమడుగు నియోజకవర్గ ఎమ్మెల్యే కేవలం కమీషన్లు తినేందుకే పని చేస్తున్నారని తోపుడు బండి వ్యాపారం చేసుకునే వారి దగ్గర నుంచి చికెన్ సెంటర్ నడుపుకునే వారి వరకు ఒక్కొక్కరి వద్ద కమీషన్ల కోసమే పని చేస్తున్నారన్నారు. వారి ఆస్తులు పెంచుకునేందుకే వారి పనితీరు ఉందన్నారు. భూపేష్‌రెడ్డి అలా కాదని జమ్మలమడుగు నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. కావునా జమ్మలమడుగు నియోజకవర్గాన్ని అభివృద్ధి పరిచే భూపేష్‌రెడ్డిని రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం తథ్యమని టిడిపి తల్లులు, ఆడపడుచులు మహిళలకు టిడిపి మేనిఫెస్టో ఎంతో ఉపయోగపడుతుందని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెండుగా కల్పిస్తామన్నారు. ప్రతి కుటుంబానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తామని తెలిపారు. తల్లికి వందనం పథకంతో ప్రతితల్లి ఖాతాలో రూ.15వేలు వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. టిడిపి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అన్ని రకా లుగా అభివృద్ధి చెందుతుందన్నారు.

**వైఎస్సార్సీ నాయకుల రాకతో కాసేపు ఉత్కంఠ**

చంద్రబాబు నాయుడు పర్యటించనున్న నేపథ్యంలో పులివెందుల పూలంగళ్ల వద్ద వైఎస్సార్సీకి చెందిన కొంతమంది వైఎస్సార్సీ జెండాలు పట్టుకొని కేకలు వేయడంతో టిడిపి వర్గీయులుమధ్య ఘర్షణవాతావరణం ఏర్పడింది. చంద్రబాబు పులివెందుల పర్యటన సందర్భంగా టిడిపి శ్రేణులు పులివెందుల పూలంగళ్ల వద్ద భారీగా చేరుకున్నారు. అయితే వైఎస్సార్సీ శ్రేణులు రెండు వాహనాల్లో వైఎస్సార్సీ జెండా చేతబట్టి జై జగన్ అంటూ నినాదాలు చేస్తూ ఇక్కడికి రావడంతో, దీంతో కోపోద్రిక్తులైన టిడిపి శ్రేణులు వారిని వెంబడించారు. దీంతో కొద్దిసేపు పట్టణంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది క్రింద పడిన వైఎస్సార్సీ జెండాను టిడిపి కార్యకర్తలు కాల్చాలని చూస్తున్న తరుణంలో అక్కడే ఉన్న ఒక వైఎస్సార్సీ కార్యకర్త జెండాపై నీళ్ల చల్లారు. అక్కడే ఉన్న పోలీసులు వారిని చెదరగొట్టి వైఎస్సార్సీ కార్యకర్తను అక్కడి నుంచి పంపించి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.

## జనసేన తెనాలి అభ్యర్థిగా నాదెండ్ల

### ఖరారు చేసిన పవన్ కల్యాణ్

**విజయవాడ,ఆగస్టు 2,ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ దూకుడు పెంచారు. తనకు అత్యంత సన్నిహితుడు, పార్టీ రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జీ నాదెండ్ల మనోహర్‌ను తెనాలి జనసేన అభ్యర్థిగా ప్రకటించారు. ఈ స్థానం నుంచే 2019 ఎన్నికల్లో జనసేన అభ్యర్థిగా నాదెండ్ల మనోహర్ పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆయనకు ఆ ఎన్నికల్లో 25వేల వరకు ఓట్లు లభించాయి. ఎన్నికల అనంతర పరిణామాల్లో ఐఎఎస్ అధికారి తోట చంద్రశేఖర్, ఐపిఎస్ అధికారి వివి (జెడీ) లక్ష్మీనారాయణ పవన్‌ను వదిలి వెళ్లినా, వైకా ంగ్రెస్‌ను నుంచి భారీ ఆఫర్ లభించిన నాదెండ్ల పవన్‌ను అంటి పెట్టుకుని ఉన్నారు. ఆయన పవన్ కీలక రాజకీయ మార్గనిర్దేశకుడు. ఆయన గత నాలుగేళ్లుగా తెనాలి నుంచే పోటీచేసి గెలుస్తాననిస్పష్టం చేసారు.
ఈ క్రమంలో తమ పార్టీ తొలి అభ్య ≫2

## అమాయకులకు 'షేర్' టోకరా

### హైదరాబాద్‌లో పట్టుబడిన ఎపి నేరగాళ్ల ముఠా

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** షేర్ మార్కెట్ వ్యాపారం పేరిట అమాయకులను నిండా ముంచిన ఓ ముఠా బాగోతాన్ని నగర సైబర్ క్రైం పోలీసులు రట్టు చే శారు. ఈ సందర్భంగా ఎపిలోని పీలేరుకు చెందిన ఐదుగురు నేరగాళ్లను అరెస్టు చేసి వారి వద్దనుంచి 31 లాప్‌టాప్‌లు, ఆరు సెల్‌ఫోన్లను జప్తుచేశారు. దీనికి సంబంధించిన వివరాలను సైబర్ క్రైం డిసిపి స్నేహా మెహ్రా బుధవారం మీడియాకు వెల్లడించారు. పీలేరుకు చెందిన తిప్పనగిరి సాయిచరణ్ కుమార్ రెడ్డి ఎనిమిది నెలల క్రి తం ఇంటిగెయర్ కన్సల్టన్సీ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట ఓ గోల్‌మాల్ కంపెనీని ఏర్పాటు చేశాడు. షేర్ మార్కెట్‌లో వ్యాపారం చేసేవారికి సలహాలు ఇచ్చేందు కోసం దీనిని ఏర్పాటు చేశాడు. ఈ కంపెనీకి సెబి నుంచి లైసెన్స్ తీసుకోవాల్సి వుండగా అలాంటిది ఏమీ చేయలేదు. దీంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా ఎలాంటి అను మతి పొందలేదు.
ఇదే సమయంలో పీలేరులో తన కంపెనీని ప్రారంభించి 38 మంది టెలికాలర్స్‌ను ఉద్యోగులుగా చేర్చుకున్నాడు. దీంతో పాటు తన కంపెనీలో సహాయంగా వుండేందుకు తానుండే ప్రాంతానికే చెందిన కొత్తల మహేష్‌ను మేనేజర్‌గానూ, రెడ్డివారి హరిబాబు యాదవ్, కొర్రు అజిత్‌లను ఫ్లోర్ మేనేజర్లుగానూ మాదిగ దివాకర్‌ను టీం లీడర్‌గానూ నియమించుకున్నాడు. దీని తరువాత సాయిచరణ్ కుమార్ రెడ్డి తన కార్యాలయంలో పనిచేసే టెలికాలర్స్ సహాయంతో దేశవ్యాప్తంగా ఆయా ప్రాంతాలకు చెందిన షేర్ మార్కెట్ ≫2




## రైతు బజారులో టమాటా రూ.50కే

### విజయవాడలో టమాటాల కోసం బారులు తీరుతున్న జనం

**విజయవాడ,ఆగస్టు 2,ప్రభాతవార్త ప్రతినిధి:** టమాటాధరలు ఆకాశంవైపు దూసుకుని పోతుంటే వినియోగదారులు అల్లాడుతున్నారు. మార్కెట్లో రూ.120 నుంచి రూ.160 టమాటా ధర ఉంటే, కార్పోరేట్ మాల్స్‌లో రూ.200లు అమ్ముతున్నారు. ఈ క్రమంలో మార్కెటింగ్ శాఖ ద్వారా ప్రభుత్వం రూ.50కే విక్రయిస్తుంది. రైతు బజారుల్లో రాయితీపై ఇచ్చే ఈ టమాటాల కోసం వినియోగదారులు తెగ ఎగబడుతున్నారు. విజయవాడలో ఉదయం ఏడు గంటల నుండే జనం రైతు బజా రుల వద్ద టమాటాల కోసం బారులు కట్టి ఉంటున్నారు. మాములు మార్కెట్లో టమాటా ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో రైతుబజారుల్లో టమాటాలు రూ.50కే ఇవ్వడంతో క్యూలుకట్టి కొనుగోలు చేస్తున్నారు.

## అన్ని విద్యాసంస్థల్లో సనాతన ధర్మప్రచారం

### 6న అన్నవరం దేవస్థానం నుంచి ప్రారంభం: మంత్రి సత్యనారాయణ



**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో అన్ని విద్యాసంస్థల్లో సనాతన ధర్మ ప్రచారం చేస్తామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి (దేవాదాయశాఖ) కొట్టు సత్యనారాయణ తెలిపారు ఉపముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడుతూ పాఠశాలల నుంచి కళాశాలల వరకు ఈ ప్రచారాన్ని నిర్వహిస్తున్నామన్నారు. దీనివల్ల విద్యార్థుల్లో రుజువర్తనం, మౌలిక, నైతిక విలువలను పెంపొందిస్తామన్నారు. ఈ నెల 6వ తేది నుంచి అన్నవరం దేవస్థానం నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు.
నెలరోజుల పాటు చుట్టుపక్కల ఉన్న దేవాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో ఆధ్యాత్మిక, తాత్విక, ధర్మ ప్రవచనాలతో పాటు చట్టుపక్కల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. స్థానిక కళాకారులను ఇందులో భాగస్వాములను చేసి, వారి ప్రతిభకు గుర్తింపుగా పారితోషకం అందిస్తామన్నారు. సనాతన ధర్మప్రాశస్త్యాన్ని నేటి తరానికి తెలియజేయాలనే లక్ష్యంతో ధర్మప్రచార పరిషత్‌ను త్వరలో ఏర్పాటుచేయనున్నట్లు ప్రకటించారు. తిరుపతి హాథీ రాంజీ మఠానికి గతంలో మహాతుగా ఉన్న అర్జున్‌దాస్ పలు అక్రమాలకు పాల్ప డినట్లు త్రిసభ్య కమిటీ ధ్రువీకరించిందన్నారు. అతనిపై తదుపరి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ధార్మిక పరిషత్ నిర్ణయించింద న్నారు. శ్రీవాణి ట్రస్టు నిధులతో చేపట్టిన 1917 దేవాలయాల నిర్మాణాలు నవంబరు నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నామన్నారు.
రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులను కలు షితం చేయడానికి చంద్రబాబు, ఆయన దత్త పుత్రుడు ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రతి చిన్న విషయాన్ని రాద్ధాంత చేయాలని ప్రయత్నిస్తున్నారన్నారు. రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాల అమలును అడ్డుకోవాలని నానా తిప్పలు పడుతున్నారన్నారు.



బుధవారం గురుగ్రామ్‌లో ఆందోళనకారుల ఆగ్రహానికి ధ్వంసమైన దుకాణాలు

# 55వేల కోట్లు పైనే..

≫ మొత్తం 84 రాజకీయ పార్టీలకు చెందిన 4033 మంది ఎమ్మెల్యేల్లో సిట్టింగ్‌లుగా ఉన్న 4001 మంది అఫిడవిట్లను పరిశీలిస్తే ఆశ్చర్యకరమైన ఆస్తులవివరాలు వెల్లడి అయ్యాయి. వీరి మొత్తం ఆస్తుల విలువ 54,545 వేలకోట్లుగా ఎమ్మెల్యేల సగటు ఆస్తివిలువలు 13.63 కోట్లుగా ఉంది. మొత్తం ఎమ్మెల్యేల ఆస్తుల్లో సగానికిపైగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, విపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీల ఎమ్మెల్యేలవేనని తేల్చింది. ఈ రెండుపార్టీలకు చెందిన ఎమ్మెల్యేలకు మొత్తం 32,032 కోట్ల ఆస్తులున్నాయి. మొత్తం ఎమ్మెల్యేల ఆస్తుల్లో 58.73 శాతం బిజెపి,కాంగ్రెస్ పార్టీలవేకాగా బిజెపి కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఆస్తుల విలువ సిక్కింలో బడ్జెట్ 11,807 కోట్లు, మిజోరమ్‌బడ్జెట్ 14,210 కోట్లు బడ్జెట్లు కంటే ఎక్కువ ఉన్నట్లు తేలింది. ఇక మొత్తం ఆస్తుల విలువను చూస్తే నాగాలాండ్, మిజోరమ్, సిక్కిం రాష్ట్రాల్లోని తాజా బడ్జెట్‌కంటే ఎక్కువ ఉంది. ఈ మూడు రాష్ట్రాల వార్షిక బడ్జెట్ మొత్తం కలిపినా 49,103 కోట్లుమాత్రమేనని ఎడిఆర్ స్పష్టం చేసింది. దేశంలో అత్యధిక ఆస్తులున్న ఎమ్మెల్యే రాష్ట్రంగా కాంగ్రెస్‌పాలిత కర్ణాటక ఎక్కువగా ఉంది.మొత్తం 14,359 కోట్లుగా ఎమ్మెల్యేల ఆస్తులున్నాయి. ఇక త్రిపురలో అతితక్కువ ఆస్తులు ఉన్న ఎమ్మెల్యేల రాష్ట్రంగా నిలిచింది. ఇక్కడ మొత్తం 90 కోట్లుమాత్రమే ఉన్నట్లు తేల్చింది. ఇక కర్ణాటక ఎమ్మెల్యేల ఆస్తుల విలువలు మిజోరం, సిక్కిం రాష్ట్రాల బడ్జెట్‌కంటే ఎక్కువ ఉన్నట్లు ఎడిఆర్ నివేదికలోపొందుపరిచారు. ఎమ్మెల్యేల మొత్తం ఆస్తుల్లో కర్ణాటక సభ్యుల వాటాయే 26శాతంగా ఉంది. ఇక రాజస్థాన్, పంజాబ్, బీహార్,బెంగాల్, అరుణాచల్‌ప్రదేశ్, ఢిల్లీ, ఒడిశా, అస్సాం ఛత్తీస్‌గఢ్, కేరళ, హిమాచల్‌ప్రదేశ్, గోవా, ఉత్తరాఖండ్, మేఘాలయ సిక్కిం, నాగాలాండ్, జార్ఖండ్, మిజోరామ్, మణిపూర్, త్రిపుర, పుదుచ్చేరి వంటి 21 రాష్ట్రాల ఎమ్మెల్యేల మొత్తం ఆస్తులకంటే కర్ణాటక ఎమ్మెల్యేల ఆస్తులే ఎక్కువ అని తేలింది. 21 రాష్ట్రాల ఎమ్మెల్యేల ఆస్తుల విలువ 13,976 కోట్లు మాత్రమేనని నిర్ధారించింది. కర్ణాటకలో 223 మందిఎమ్మెల్యేలుంటే 14,359 కోట్లు ఆస్తులతో అగ్రస్థానంలో ఉంది.

రెండోస్థానంలో 284 మంది ఎమ్మెల్యేలున్న మహారాష్ట్ర 6679 కోట్లుతో ఉంది. మూడో స్థానంలో ఉన్న 175 మంది ఎమ్మెల్యేల ఆంధ్రప్రదేశ్ 4914 కోట్లతో ఉంది. ఇక చివరి మూడు స్థానాల్లో మణిపూర్, మిజోరం, త్రిపురలునిలిచాయి. 60స్థానాలున్న మణిపూర్‌లో ఎమ్మెల్యేల మొత్తం ఆస్తులు రూ.225 కోట్లు, 40 మంది స్థానాలున్న మిజోరమ్ ఎమ్మెల్యేల ఆస్తులు 190 కోట్లు, 59 స్థానాలున్న త్రిపుర ఎమ్మెల్యేల ఆస్తులు 90 కోట్లుగా ఉన్నట్లు ఎడిఆర్ వెల్లడించింది. దేశంలో ఉన్న పార్టీల ఆధారంగా ఎమ్మెల్యే లెక్కలు కూడా ఎడిఆర్ విడుదలచేసింది.

వీటిలో 1356 మంది ఉన్న బిజెపి ఎమ్మెల్యేల ఆస్తులు 16,234 కోట్లుగా ఉంది. 719 మంది ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఆస్తులు 15,798 కోట్లుగా ఉన్నాయి. ఇక146 మంది వైసిపి ఎమ్మెల్యేల ఆస్తులు 3379 కోట్లుకాగా 131 మంది ఎమ్మెల్యేలున్న డిఎంకెపార్టీ సభ్యుల ఆస్తులు 1663 కోట్లు అని తేల్చింది. 103 మంది ఉన్న బిఆర్ఎస్ ఎమ్మెల్యేల మొత్తం ఆస్తులు 1443 కోట్లుగా ఉన్నట్లు ఎడిఆర్‌నివేదిక వెల్లడించింది.

# పౌష్టికాహారం

లబ్దిదారులకిపై నెలకు రు.1,100 చొప్పున మొత్తం రు.87.12కోట్లు ఖర్చుచేయనున్నామన్నారు. 36 నుండి 72 నెలలలోపు ఉన్న చిన్నారులకు నెలలో 25రోజులపాటు వేడి అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలతోపాటు 200 మిల్లీ లీటర్ల పాలు, కోడిగ్రుడ్డు, 50గ్రాముల బాలామృతం లడ్డు ఇస్తారు. ఒక్కొక్కరికి రు.553 చొప్పున ఖర్చు చేయనున్నారు. 6 నుండి 36 నెలలలోపు ఉన్న చిన్నారులకు టేకోహోమ్ న్యూట్రిషన్‌కిట్ క్రింద నెలకు 2.5కిలోల బాలామృతం, 30కోడిగ్రుడ్లు, 6లీటర్ల పాలు అందించనున్నారు. ఒక్కొక్కరిపై నెలకు రు.620 చొప్పున ఖర్చుచేయనున్నారు. వైయస్ఆర్ సంపూర్ణ పోషణ్ పథకం క్రింద 26.36లక్షల మంది గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల కొరకు రు.1555.56 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు సీఎం జగన్మోహనరెడ్డి పేర్కొన్నారు. టేకోహోమ్ న్యూట్రిషన్ క్రింద నెలకు 250గ్రాముల వేరుశెనగ చిక్కి, కిలో రాగిపిండి, 250 గ్రాముల బెల్లం, 250గ్రాముల ఎండుఖర్జూరం, కిలో సజ్జపిండి అందిస్తారుఅంగన్‌వాడీల్లో కొత్తగా ఖాళీగా ఉన్న సూపర్‌వైజర్ పోస్టులను భర్తీ చేసామన్నారు. అంగన్‌వాడీల్లో పిల్లలకు ఇచ్చే ఆహారంలో నాణ్యత,పౌష్టికతల విషయంలో కచ్చితంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆహారపదార్థాల నాణ్యత,పౌష్టికతలపై కేంద్ర ప్రభుత్వ సంస్థతో థర్డ్ పార్టీ పర్యవేక్షణ తప్పని సరిగా ఉండాలన్నారు.చిన్న వయస్సులోనే పసిమొగ్గలలాంటి వారికి జీవితాన్ని చిదిమేస్తుంటే సహించేది లేదన్నారు. మహిళ సంక్షేమం కోసం అనేక పథకాలు అమలులోకి తీసుకుని వచ్చామన్నారు.గత 46నెలల తమ పరిపాలనలో మహిళా సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలని ఎంతో మంచి స్పందన లభిస్తోందన్నారు.2011 జనాభా లెక్కల ప్రకారం మహిళల్లో 60శాతం మాత్రమే అక్షరాశ్యత ఉందన్నారు.ఇప్పటికి 40శాతం మంది మహిళలకు చదువు అందడం లేదన్నారు.ఆ ఉద్దేశంతోనే అమ్మఒడిని ప్రవేశ పెట్టామని మరో పర్యాయం స్పష్టం చేసారు.సంపూర్ణపోషణ్,షెస్.గోరుముద్ద పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు.వైఎస్సార్ కాలనీల్లో అక్షరాల 31లక్షల ఇళ్ళ నిర్మాణం అక్కచెల్లెమ్మలకే హక్కు కల్పిస్తూ చేస్తున్నామన్నారు.రాజకీయంగా కుడా అక్కచెల్లెమ్మలు వాళ్ళకాళ్ళ మీద నిలబడటానికి వీలుగా నామినేటెడ్ పదవుల్లో 50శాతం అవకాశం కల్పించామన్నారు.రాష్ట్రంలో గతంలో పోల్చితే మహిళలపై నేరాలు తగ్గాయన్నారు. మహిళలపై నేరాల దర్యాప్తు గతంలో100 రోజులు పడితే ఇప్పుడు 53రోజులు అంతకన్నా తక్కువకు తగ్గించామన్నారు.1000 వరకు నేరాలకు వారం రోజుల లోపు చార్జీషీటులు తయారు చేసినట్లు తెలిపారు.సైబరు నేరాలకు సంబంధించి కేసుల్లో, లైంగిక నేరాలకు సంబంధించి కేసుల్లోను చార్జీషీటు అత్యంత వేగంగా నమోదు చేసామన్నారు.ఈ రోజున అక్క చెల్లెమ్మలకు ఏ సమస్య వచ్చినా ఎటువంటి వేదింపు జరిగినా దిశ యాప్ డౌన్లోడు చేసుకుని వాళ్ళ ఫోటో దిశ యాప్ బటన్ నొక్కిన వెంటనే కేవలం 20 నిమిషాల్లో పోలీసులు వారి దగ్గరకు వచ్చి,వారికి అన్ని విధాలుగా తోడుండే వ్యవస్థను తీసుకుని రాగలిగామన్నారు.రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 7 నుంచి 12 వతరగతి వరకు చదువుతున్న చిన్నారులకు స్వేచ్ఛ కార్యక్రమంలో భాగంగా ఉచిత శానిటరీ నేప్‌కిన్స్ ఉచితంగా అందిస్తున్నామన్నారు,18 దిశ స్టేషన్లుకు సంబంధించి 18 దిశ దర్యాప్తు వాహనాలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.900ల దిశ పెట్రోలింగ్ స్కూటీలను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.సైబరు కవచ్ పేరిట కియోస్క్‌లను ఏర్పాటు చేసామన్నారు.అక్కచెల్లెమ్మలకు మంచి చేసే అవకాశం దేవుడు ఇంకా ఇవ్వాలని కోరుకుంటున్నట్లు తెలిపారుఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుంచి పిల్లలకుతెలుగు, ఇంగ్లీషు మాధ్యమాల పట్ల అవగాహన కల్పించాలన్నారు.అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా వారికి విద్య అందాలన్నారు. వర్తమాన సమాజంలో అంగన్‌వాడీ విద్యార్దులు ప్లేస్కూళ్ళలో చదివే స్టూడెంట్స్ కన్నా మంచి అవగాహన కలిగివుండాలన్నారు.వారికి తదనుగుణంగా పాఠ్యాంశాలు అందుబాటులో ఉంచాలన్నారు.

గర్భిణీలు, బాలిం తలకు నెలలో 25రోజులపాటు వేడిపాలు,అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలు, గ్రుడ్డు అందజేస్తారు. మూడవ తరగతి నుంచే టోఫెల్ శిక్షణ ఇచ్చే కార్యక్రమం మొదలైందన్నారు.ఫ్యామిలీ డాక్టర్ కచ్చితంగా పూర్వ ప్రాథమిక పాఠశాలలను సందర్శించాలన్నారు.ఎట్టి పరిస్థితులో పౌండేషన్ స్కూళ్లలో చదువు విషయంలో నాణ్యతా ప్రమాణాలుండాలన్నారు.ఇంగ్లీషు భాషా పరిజ్ఞానం, ఫోనిటిక్స్, వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలనా న్నరు.మాంటిసోరి విద్యావిధానంపైన శ్రద్ధపెట్టాల న్నారు. మాంటిసోరి విద్యావిధానంపై ఆ సంస్ద ప్రతినిధితో ఇదే సమావేశంలో సీఎం జగన్ చర్చించారు. సమావేశంలో మహిళాభివృద్ధి,శిశు సంక్షేమశాఖమంత్రి కెవి ఉషాకిరణ్, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్ రెడ్డి, మహిళాభివృద్ధి ,శిశు సంక్షేమశాఖ ముఖ్యకార ్యదర్శి జి.జయలక్ష్మి,పాఠశాల విద్యా.కమిషనర్(మౌలిక సదుపాయాలు) కాటమనేని భాస్కర్ ఏపీ స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పోరేషన్ లిమిటెడ వీసీ అండ్ ఎండీ వీరపాండియన్, ఏపీ డెయిరీ డెవలప్‌మెంట్ కోపరేటివ్ ఫెడరేషన్ ఎండీ అహమ్మద్‌బాబు,మహిళాభివృద్ధి,శిశు సంక్షేమశాఖ డైరెక్టర్ ఎం.విజయ సునీత,ఆరోగ్య కుటుంబ సంక్షేమ కమీషనర్ జె.నివాస్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు బుధవారం న్యూఢిల్లీలో ప్రధాని మోదీతో భేటీ దృశ్యం

# 'షేర్' టోకరా

≫ వ్యాపారం చేసే వారి సెల్ నంబర్లను వెబ్‌సైట్ల ద్వారా సేకరించడం ప్రారంభించారు. వీరందరికి ఫోన్లు చేస్తూ మీ షేర్ మార్కెట్ వ్యాపారం బాగా సాగాలంటే మా సలహాలు తీసుకోవాలని నమ్మించేవారు. ముందుగా వారి వద్ద నుంచి కొంతమేర నగదు తీసుకుని లాభాలు వచ్చినట్టు వారిని నమ్మించి వారి ఖాతాల్లో కొంత డబ్బులను వేసేవారు. ఆ తరువాత తన నమ్మిన షేర్ మార్కెట్ వ్యాపారం డి..మ్యాట్ బ్యాంకు ఖాతాల వివరాలను తీసుకుని వా టిని తనకు ఇవ్వాలని కోరేవారు. వీటిని తనే నిర్వహిస్తామని నమ్మించేవారు. అనంతరం తనను నమ్మిన వారి నుంచి ఫోన్ పే, గూగుల్ పే ద్వారా లక్ష రూపాయల నుంచి మూడు లక్షల రూపాయల వరకు నగదు తీసుకుని ఆ తరువా త ఫోన్‌లను స్విచాఫ్ చేసేవారు. ఈ క్రమంలో ఇతని వద్ద ఉద్యోగులుగా పనిచేసే టెలికాలర్స్ సిం కార్డులను మార్చేసే వారు. ఇలా ఇప్పటి వరకు 140 మందికి పైగా షేర్ మార్కెట్ వ్యాపారులను నిండా ముంచి వారి వద్ద నుంచి కోటి ఎనిమిది లక్షల రూపాయలను కాజేశారు. హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి రెండు లక్షల 60 వేల రూపాయలు ఇలా సమర్పించుకుని మోసపోయామ గత జూలై నెల 11వ తేదిన సైబర్ క్రైం పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై రంగంలో దిగిన సైబర్ క్రైం పోలీసులు సాయిచరణ్ కుమార్ రెడ్డి గోల్ మాల్ బండారాన్ని రట్టు చేశారు. ఇదే క్రమంలో వీరిలో అతని కార్యాలయంపై దాడిచేసి అతని సహచరులుగా వున్న నలుగురు ఉద్యోగులను కూడా అరెస్టు చేశారు. దీంతో పాటు ఆరు సెల్‌ఫోన్లు, 31 లాప్‌టాప్ ‌ను జప్తు చేశారు. కాగా ఈ మోసకారి ముఠా తమ లావాదేవీల కోసం తాముండే ప్రాంతంలోనే ఐదు బ్యాంకు ఖాతాలను నిర్వహించింది. ఈ ఖాతాలను పోలీసులు జప్తు చేశారు. ఈ సంస్థలో టెలికాలర్లుగా పనిచేసిన 38 మంది మహిళా ఉద్యోగులకు సిఆర్‌పిసి 41 కింద నోటీసులు జారీ చేసి విచారణకు రావాలని కోరారు. ఈ సంస్థ ఇప్పటి వరకు మోసాలకు పాల్పడినట్లు రికార్డులు లేవని డిసిపి స్నేహ మెహ్రా తెలిపారు. ఇప్పటి వరకు 140 మందిని మోసం చేసినట్లుగా తేలినా ఈ సంఖ్య ఇంకా ఎక్కువగానే వుండే వీలుందని ఆమె తెలిపారు.

బాధితులు ఏ ఏ ప్రాంతాలకు చెందిన వారన్నది ఇంకా తెలియరాలేదని ఆమె చెప్పారు. ఈ వివరాలు సేకరిస్తు న్నామని, దీంతో పాటు ఈ కంపెనీ అధిపతి సాయిచరణ్ కుమార్ రెడ్డి అతని అనుచరులు ఇంతకు ముందు ఏమైనా నేరాలకు పాల్పడ్డారా...? అనే విషయమై కూడా ఆరా తీస్తున్నామని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో ఎసిపి శివమారుతితో పాటు ఇన్‌స్పెక్టర్ హరిభూషణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# 16 మంది టిడిపి నేతలకు పార్టీ షోకాజు నోటీసులు

**సత్తెనపల్లి (పల్నాడుజిల్లా), ఆగస్టు 2 ప్రభాతవార్త :** పట్టణంతో పాటు నియోజకవర్గంలోని 16 మంది టిడిపి నాయకులకు పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షుడు జి.వి.ఆంజనేయులు షోకాజు నోటీసులు జారీ చేశారు. సత్తెనపల్లి టిడిపి ఇన్‌ఛార్జిగా రాష్ట్ర మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణను టిడిపి అధ్యక్షులు చంద్రబాబునాయుడు నియమించారు. ఈ నేపథ్యంలో షోకాజు నోటీసులు జారీ చేసిన 16 మంది పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకుండా ఉంటున్న నేపథ్యంలో నోటీసులు జారీ చేశారు. ఇకనైనా పార్టీలో చురుకైన పాత్ర పోషించి పార్టీ గెలుపుకు పాటు పడాలని నోటీసులో సూచించారు. నోటీసులు అందుకున్న వారిలో సయ్యద్ పెద్ద కరిముల్లా, గుర్రం వెంకటేశ్వర్లు, పురుషోత్తమ్ నాయక్, సయ్యద్ ఖాశిం, షేక్.పెద్ద మస్తాన్‌వలి, ఎన్.కృష్ణప్రసాద్, సునీల్, వెంకట్రావు, కొల్లు రామమల్లేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# కిడ్నీ మార్పిడి కేసులో వీడిన మిస్టరీ

≫ చేయగా ఆరోగ్యం సరిగా లేదని ఆమెను వద్దని అనుకున్నారు. తర్వాత మరో మహిళకు డబ్బులు ఆశ చూపి తీసుకురాగా ఆమెకూడ అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నట్లు వైద్య పరీక్షలో తేలింది. అనంతరం గతంలో బాబూరావు ద్వారా పరిచయమైన భవానీపురం బాలభాస్కర్ నగర్ ఏరియాకు చెందిన వనమాల కలకమాహలక్ష్మి అలియాస్ బంగారిని సంప్రదించగా తాను గాడు చిన్నా అనే మహిళకు ఎక్కువ డబ్బులు వస్తాయని మాయమాటలు చెప్పి కిడ్నీ ఇవ్వడానికి ఒప్పించి కార్తీక్,కార్తీక్ భార్య ఆయిన నాగమణికి అప్పగించింది. ఈ విధంగా కనకమహాలక్ష్మి ఒక కిడ్నీ డోనేట్ చేయడానికి అప్పజెప్పినందుకు గాను సుమారు 80 వేల రూపాయల నుండి లక్ష వరకు తీసుకుంటుందని తెలిపారు. ఈ ముగ్గురికి పరీక్షలు చేయించినందుకు గాను దీపక్ రెడ్డి వద్ద నుండి రూ.3లక్షల50వేలను కార్తీక్ తీసుకున్నాడు. గాను చిన్నా వైద్య పరీక్షల్లో సరిపోవడంతో దీపక్‌రెడ్డి తనకు అన్నయ్య అవుతాడని తప్పుడు పత్రాలను సృష్టించి అర్జీ పెట్టుకున్నట్లు విచారణలో వెల్లడైందని పేర్కొన్నారు. అదే విధంగా సుమారు 2 నెల క్రితం మరో మహిళ సత్యవతి(కిడ్నీ రిసీవర్)కు కిడ్నీ కావాలని బాబూరావు ద్వారా కార్తీక్‌కు పరిచయమైనట్లు, కార్తీక్ తన భార్య నాగమణి ద్వారా తెలియగా, కార్తీక్ తన భార్య కాళి నాగమణి తన ఇంటి పక్కన నివసించే తమ్మిశెట్టి వెంకయ్యతో విషయం చెప్పి వెంకయ్య భార్యకు మాయమాటలు చెప్పి కిడ్నీ మార్పిడికి ఒప్పించి భాధితుల వద్దకు తీసుకెళ్ళి డబ్బులకు కిడ్నీ ఇచ్చే విధంగా మాట్లాడుకొని నేపథ్యంలో డబ్బులు దగ్గర తేడా రావడంతో కార్తీక్ వదిలేశాడని తెలిపారు. కొద్ది రోజులకు తమ్మిశెట్టి వెంకయ్య సత్యవతి(కిడ్నీ రిసీవర్)కుటుంబ సభ్యులతో నేరుగా మాట్లాడుకొని తన బార్య కిడ్నీ ఇచ్చే విధంగా మాట్లాడుకున్నారని తెలిపారు. ఈ క్రమంలో మాట్లాడుకున్న తర్వాత కిడ్నీ డొనేట్ చేయడానికి ఫ్యామిలీ స్ట్రక్చర్ వాస్తవిక,రెసిడెన్స్ సర్టిఫికెట్ కోసం తప్పుడు వివరాలతో అర్జీ పెట్టారని తెలిపారు. సదరు అర్జీ విచారణలో తప్పుడు వివరాలని తెలియడంతో వీరిపై భవానీపురం తహశీల్దార్ భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసారని తెలుసుకొని వీరు ఎక్కడికైనా వెళ్ళిపోదామని నిర్ణయించుకొని భవానీపురం షాదీఖానా వద్ద నలుగురు కలుసుకున్న సమయంలో వారిని అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేశామని పేర్కొన్నారు.

# ఈ సభకు.. నే రాను!

≫ స్పీకర్ ఓం బిర్లా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సభ కార్యకలాపాలు జరగకుండా ఇరు పక్షాలు వ్యవహరిస్తున్నాయని ఆయన మండిపడ్డారు. ఈ క్రమంలో బుధవారం సెషన్‌కు కూడా ఆయన హాజరు కాలేదు. ఎంపీలు సభ గౌరవానికి అనుగుణంగా నడుచుకున్నప్పుడే తాను తిరిగి సభలో అడుగుపెడతానంటూ ప్రటించారాయన. ఇక మణిపూర్ నినాదాల మధ్యే బుధవారం లోక్‌సభ జరగలేదు. గురువారానికి సభ వాయిదా పడింది. మణిపూర్ అంశంపై సుదీర్ఘ చర్చ జరగాలని రూల్ 267 ప్రధాని మోడీ మాట్లాడాలని విపక్ష సభ్యులు డిమాండ్ చేస్తుండగా, స్వల్ప కాలిక చర్చతో రూల్ 176 సరిపెడతామని, అదీ కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడతారంటూ కేంద్రం చెబుతోంది. మణిపూర్ అల్లర్లపైనా, హర్యానా హింసాకాండపైనా ప్రతిపక్షం పట్టుబడుతున్న సంగతి తెలిసిందే.ప్రత్యేకించి మణిపూర్ హింసాకాండపై ప్రధాని మోడీ నోరువిప్పాలని, ఆయన సభకు వచ్చి మాట్లాడాలని విపక్ష కూటమి ఇండియా డిమాండ్‌చేస్తోంది. వర్షాకాల సమావేశాలుప్రారంభం అయినప్పటినుంచి సభా సమావేశాలు సజావుగా సాగిన సందర్భాలు లేవు. దీనితో తీవ్ర అసహనం, ఉద్వేగానికి లోనయిన స్పీకర్ సభలో సామరస్య వాతావరణం ఏర్పడేంతవరకూ తాను సభకు హాజరుకానని స్పష్టంచేసారు. అందుకు తగినట్లుగానే బుధవారం లోక్‌సభ సమావేశాలకు స్పీకర్ హాజరుకాలేదు. బిగ్గరగా నినాదాలు కొనసాగాయి. దీనితో మధ్యాహ్నం రెండు గంటలవరకూ సభను వాయిదావేసారు. మళ్లీ అదేపరిస్థితి కొనసాగించడంతో చివరకు గురువారానికి వాయిదాపడింది. మణిపూర్ సంఘటనలపైనే విపక్షాలు ప్రభుత్వపరంగా సమగ్ర చర్చకు అనుమతించాలని, ప్రధానిమోడీ ప్రకటన చేయాలని పట్టుబడుతున్నాయి. బిజెపి సభ్యుడు కిరీట్‌సోలంకి మాట్లాడుతూ ప్రతిపక్ష సభ్యులు సభ హుందాతనాన్ని గౌరవాన్ని పరిరక్షించాలని పదేపదే కోరారు. అయినా కూడా నిరసనల హోరు కొనసాగడంతో సభను వాయిదావేసారు. వాస్తవానికి ఢిల్లీ ప్రభుత్వ సేవలు అధికారుల బదలీలకు సంబంధించిన సవరణ బిల్లు ఆమోదం పొందాల్సి ఉంది. సభ వాయిదాపడటంతో వోటింగ్, బిల్లుపై చర్చ జరగలేదు. అధికార, విపక్ష సభ్యుల వైఖరికి స్పీకర్ ఓంబిర్లా మనసు నొచ్చుకున్నారని తెలుస్తోంది. బిల్లుల ఆమోదంపరంగా మంగళవారం లోక్‌సభలో జరిగిన సంఘటనలపై ఆయన కలతచెందారని నాయకులు చెపుతున్నారు.

# తెనాలి అభ్యర్ధిగా నాదెండ్ల

≫ ర్ధిగా నాదెండ్లను పవన్ ప్రకటించారు.జెఎస్పీ,టిడిపి మధ్య పొత్తు ఉన్నా లేకున్నా టిడిపి ఇక్కడ పోటీ చేయాలని భావిస్తోంది. 2019 ఎన్నికల్లో ఇక్కడ టిడిపి అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ పోటీ చేసినప్పుడు 70వేల ఓట్లు లభించాయి.నాదెండ్లను అభ్యర్ధిగా ప్రకటిస్తూ ఆయన ఈ పర్యాయం అక్కడ నుంచి మంచి మేజార్టీతో గెలుస్తారని వెల్లడించడం విశేషం,పవన్ నాదెండ్లను అభ్యర్థిగా ప్రకటించడం ఒక రకంగా షాకేనని చెప్పాలి. పొత్తులో ఈ సీటు తమదనుకున్న టిడిపికి ఇది ఉహించని పరిణామేనంటున్నారు. ఇంకా టీడీపీ,జెఎస్పీల మధ్య పొత్తులు ఖరారు కాలేదు.ఒక వేళ పొత్తులు ఖారైన ప్పటికి తాము ఏ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తామో టిడిపి అక్కడ పోటీ చేయదని కార్యకర్తలతో వ్యాఖ్యానిస్తున్నట్లు చెబుతున్నారు.ఈ క్రమంలో జనసేన విజయవాడ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో విజయవాడ పశ్చిమ, సెంట్రల్, మైలవరం, నందిగామ నియోజకవర్గాలకు అభ్యర్దులను ప్రకటించే అవకాశం ఉందంటున్నారు.మచిలీపట్టణ పార్లమెంటు నియోజకవర్గంలో మచిలీపట్టణం, పెడన, పెనమలూరు ,పామర్రు నియోజకవర్గాల్లో అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉందంటున్నారు.ఈ నియోజకవర్గాలపై టిడిపి ఇప్పటికే ఆశలు పెట్టుకుంది.

## వారం - వర్జ్యం

**3-8-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, అధిక శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తె పుష్యమి

విదియ రా.07-39; ధనిష్ఠ మ.01-38

వర్జ్యం రా.08-20 ల 09-49

రా.కా.మ.1-30 ల 3-00 వ

యమగండం ఉ.6-00 ల 7-30 వ

దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ

మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** రుణాలు తీరుస్తారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**వృషభం:** కుటుంబ ఖర్చులు అధికం. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం.

**మిథునం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. రుణాలు లభిస్తాయి.

**కర్కాటకం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**సింహం:** తీర్థ యాత్రలు చేస్తారు. ఆర్థికాభివృద్ధి బాగుంటుంది.

**కన్య:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. కొత్త విషయాలు తెలుసుకుంటారు.

**తుల:** విలువైన వస్తువులు కొనుగోలు. వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం.

**వృశ్చికం:** ఆకస్మిక ధన యోగం. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**ధనుస్సు:** సామాన్యంగా ఉంటుంది. ప్రతికూలతలున్నా పనులు పూర్తి.

**మకరం:** దేశ సంచారం చేస్తారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కుంభం:** ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి. ప్రయాణ సూచనలున్నాయి.

**మీనం:** కొన్ని చోట్ల స్వల్ప ధన నష్ట సూచనలున్నాయి. సామాన్యంగా ఉంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

**SINGAM KUIL RED WEDNESDAY**
DrawDate on:02/08/23

DAY - SINGAM SERIES Dr No:198
1st Prize Rs.100000/- 155539
2nd Prize Rs.7000/- 07073
3rd Prize Rs.3500/-
23950 30623 32374 32518 33314
35355 45536 51247 62893 69327
4th Prize Rs.200/-
2380 2898 3823 4975 5345 5975 6131
7390 9521 9651
5th Prize Rs.100/-
0916 1283 1721 2314 3981 4145 5210
8160 8179 9809
6th Prize Rs.50/-
0063 1453 2263 3985 5469 7029 8623
0131 1504 2684 4026 5604 7049 8715
0269 1516 2836 4306 5628 7084 8725
0273 1552 3303 4373 5663 7143 8750
0297 1638 3396 4398 5726 7246 8980
0317 1682 3420 4417 5752 7261 8991
0596 1723 3454 4555 5821 7400 9122
0615 1771 3516 4603 5953 7544 9348
0687 1788 3555 4720 6048 7608 9454
0729 1939 3596 4778 6140 7655 9788
0835 1981 3651 4876 6376 8101
0887 1984 3661 4962 6534 8127
0941 2021 3702 5108 6739 8408
0961 2064 3776 5251 6825 8515
1163 2098 3936 5466 6995 8542

DAY - KUIL SERIES Dr No:198
1st Prize Rs.100000/- 587293
2nd Prize Rs.7000/- 88015
3rd Prize Rs.3500/-
22503 60536 62204 63320 65460
70537 73039 77377 81209 81520
4th Prize Rs.200/-
0037 1231 3402 3964 4379 4598 5592
5855 6862 8071
5th Prize Rs.100/-
0095 3799 4261 4836 5049 5244 6506
7030 7410 9199
6th Prize Rs.50/-
0090 2369 3403 4848 6618 7560 8812
0103 2456 3750 4946 6620 7577 8840
0311 2462 4122 5061 6630 7623 8878
0893 2495 4138 5076 6641 7717 8991
1235 2679 4223 5106 6703 7786 9025
1262 2751 4290 5211 6761 7824 9204
1359 2769 4366 5549 6772 7961 9371
1604 2809 4466 5697 6887 8360 9765
1606 2899 4480 5719 6932 8366 9862
1641 2910 4487 5784 7007 8407 9911
1669 2963 4527 6179 7024 8449
1692 3035 4577 6220 7335 8620
1784 3058 4658 6227 7354 8645
2155 3178 4714 6245 7464 8698
2206 3283 4721 6497 7548 8720

**ROSA DEAR PEARL WEDNESDAY**
DrawDate on:02/08/23

DAY - ROSA SERIES Dr No:198
1st Prize Rs.100000/- 539825
2nd Prize Rs.7000/- 07277
3rd Prize Rs.3500/-
17463 30891 32186 33631 34341
36432 50864 62456 77531 86720
4th Prize Rs.200/-
0410 0841 1295 1342 3829 4102 5982
7592 8394 9497
5th Prize Rs.100/-
0065 2139 4369 6327 6674 8361 8640
8822 9401 9864
6th Prize Rs.50/-
0218 2067 3451 4598 5807 7221 9136
0704 2302 3473 4812 5993 7347 9241
0801 2330 3491 4895 6010 7584 9410
0869 2352 3608 5100 6064 7638 9415
0980 2359 3625 5104 6210 7698 9556
0981 2669 3674 5175 6329 7801 9615
1130 2872 3931 5244 6339 7894 9706
1219 2976 3935 5270 6412 7959 9749
1347 3053 3944 5285 6474 8317 9952
1423 3094 4089 5428 6598 8598 9955
1494 3106 4246 5469 6679 8807
1779 3140 4288 5620 6756 8892
1859 3177 4512 5682 6783 8893
1871 3297 4526 5713 6821 8942
1900 3398 4565 5726 6856 9073

DAY - DEAR SERIES Dr No:198
1st Prize Rs.100000/- 445457
2nd Prize Rs.7000/- 80072
3rd Prize Rs.3500/-
02768 04419 06565 16063 26424
33715 45235 78301 86752 88378
4th Prize Rs.200/-
4564 6031 6049 6056 6660 6738 7717
8254 8934 9029
5th Prize Rs.100/-
1477 2932 3120 3363 3403 5902 6371
6972 8295 9883
6th Prize Rs.50/-
0302 1498 2835 4578 6016 7521 9333
0308 1712 2886 4678 6053 7527 9448
0465 1736 3116 4787 6193 7821 9504
0572 2105 3213 4806 6197 7932 9626
0717 2162 3369 4934 6241 8150 9698
0807 2216 3528 4952 6250 8458 9712
0906 2315 3633 4977 6429 8494 9731
1051 2461 3644 5107 6497 8642 9828
1072 2503 3655 5417 6502 8719 9835
1144 2525 3657 5434 6517 8953 9853
1283 2531 3703 5448 6524 8991
1302 2554 4139 5460 7167 9000
1322 2609 4216 5654 7300 9083
1331 2662 4220 5834 7485 9089
1362 2663 4395 5936 7506 9258

**THANGAM VAIRAM FORTUNE WEDNESDAY**
DrawDate on:02/08/23

DAY - THANGAM SERIES Dr No:198
1st Prize Rs.100000/- 831156
2nd Prize Rs.7000/- 43171
3rd Prize Rs.3500/-
02173 07621 37529 39789 44981
52043 52559 83511 87560 90803
4th Prize Rs.200/-
1026 1150 1544 1702 2496 4772 6095
7145 8365 8600
5th Prize Rs.100/-
0027 0765 2575 4288 4813 5661 6216
8064 8976 9462
6th Prize Rs.50/-
0009 0948 2815 3928 5597 7151 9283
0052 0993 2896 3961 5682 7210 9288
0214 1096 2906 4110 5705 7636 9307
0300 1130 3198 4309 5740 7970 9380
0319 1148 3220 4517 5855 8304 9534
0489 1335 3256 4552 5871 8310 9555
0494 1925 3502 4652 6285 8405 9750
0495 2210 3558 4859 6392 8458 9773
0535 2425 3638 5040 6505 8511 9811
0545 2443 3712 5055 6751 8547 9961
0613 2611 3759 5204 6826 8669
0716 2618 3835 5360 6897 8791
0866 2621 3839 5425 7006 9013
0874 2704 3869 5546 7044 9064
0915 2769 3925 5591 7084 9119

DAY - VAIRAM SERIES Dr No:57
1st Prize Rs.50000/- 795728
2nd Prize Rs.7000/- 78912
3rd Prize Rs.3500/-
01058 08473 09868 19243 30547
32809 35456 83271 83745 90979
4th Prize Rs.200/-
0666 1001 1107 1744 4029 4360 4491
5348 7136 9698
5th Prize Rs.100/-
0878 1215 2017 2535 2842 4663 5097
6679 8063 9931
6th Prize Rs.50/-
0034 1498 2830 4470 5855 7222 8861
0075 1505 2879 4593 5874 7253 9034
0241 1531 2929 4630 5956 7459 9036
0301 1553 3282 4761 5984 7480 9245
0357 1560 3430 4881 6370 7485 9387
0566 1722 3488 4893 6640 7703 9584
0591 1880 3519 4928 6834 7805 9715
0728 2131 3570 5047 6869 7825 9746
0788 2132 3644 5138 6886 7861 9790
0929 2182 3649 5160 6988 7878 9861
1152 2295 3704 5454 6993 7993
1228 2391 3794 5571 7021 8061
1237 2439 4301 5731 7070 8108
1263 2464 4310 5771 7124 8599
1307 2791 4467 5822 7151 8638

**NALLANERAM MANI FORTUNE WEDNESDAY**
DrawDate on:02/08/23

DAY - NALLANERAM SERIES Dr No:198
1st Prize Rs.50000/- 763938
2nd Prize Rs.7000/- 79295
3rd Prize Rs.3500/-
13477 18720 34008 36475 40003
48651 73231 79780 84354 92100
4th Prize Rs.200/-
0917 1069 1151 1448 3963 4887 6313
7237 8784 9666
5th Prize Rs.100/-
0239 0245 1039 1519 3494 3697 4294
4839 6399 7893
6th Prize Rs.50/-
0006 2374 3414 4904 6318 7560 8869
0111 2381 3484 5087 6561 7773 8895
0249 2519 3699 5135 6575 7793 9004
0280 2652 3750 5195 6590 8086 9102
1083 2726 3919 5408 6685 8123 9261
1263 2773 3932 5487 6699 8130 9301
1286 2806 4057 5563 6768 8166 9540
1302 2817 4098 5653 6786 8181 9758
1436 2849 4351 5774 6852 8182 9782
1485 2870 4423 5828 7118 8199 9800
1492 2957 4471 5883 7186 8590
1656 2958 4502 5952 7270 8689
2167 3068 4538 5967 7290 8743
2177 3378 4809 5969 7368 8773
2324 3413 4901 6269 7386 8814

DAY - MANI SERIES Dr No:57
1st Prize Rs.50000/- 816638
2nd Prize Rs.7000/- 13529
3rd Prize Rs.3500/-
02697 04665 14906 17270 28794
30305 31068 34153 46274 81758
4th Prize Rs.200/-
0541 1768 3294 4623 5136 5278 6469
8737 9315 9794
5th Prize Rs.100/-
1276 1544 3005 4048 4715 6910 7035
7556 7583 7803
6th Prize Rs.50/-
0002 1952 3749 5135 6216 7599 8747
0011 2019 3790 5152 6251 7638 9087
0130 2099 3843 5175 6257 7719 9116
0432 2162 3879 5180 6492 7752 9126
0486 2186 3957 5195 6522 7779 9168
0543 2202 4038 5310 6542 7953 9365
0924 2328 4079 5408 6687 8004 9550
0936 2358 4195 5428 6778 8021 9707
1009 2656 4462 5469 7072 8102 9917
1082 2869 4643 5515 7131 8131 9991
1136 2902 4719 5567 7390 8321
1611 2997 4886 5606 7394 8547
1636 3350 4935 5623 7454 8551
1878 3448 4997 5640 7544 8600
1881 3556 5112 5958 7548 8609

**KUMARAN VISHNU STAR WEDNESDAY**
DrawDate on:02/08/23

DAY - KUMARAN SERIES Dr No:198
1st Prize Rs.50000/- 923847
2nd Prize Rs.7000/- 33724
3rd Prize Rs.3500/-
11870 11988 17799 18465 33520
35710 50658 54772 73719 86646
4th Prize Rs.200/-
0843 1087 1933 2746 3485 4731 5088
6008 6842 8682
5th Prize Rs.100/-
0151 0178 0534 0713 3010 4299 4879
5435 7505 8860
6th Prize Rs.50/-
0025 1453 2945 4635 6097 7358 8924
0085 1642 2984 4705 6142 7405 8986
0139 1779 3040 4865 6263 7564 9037
0144 1868 3041 5067 6274 7771 9358
0162 2009 3092 5123 6384 7775 9395
0170 2309 3151 5154 6411 7886 9439
0236 2409 3183 5258 6547 8061 9571
0254 2438 3358 5359 6580 8117 9581
0313 2478 3671 5397 6780 8178 9693
0337 2577 3809 5438 6811 8254 9998
0498 2588 4118 5767 6982 8358
0669 2663 4170 5864 7085 8783
0676 2755 4558 5915 7213 8823
0717 2890 4617 5943 7214 8876
1208 2920 4621 5980 7235 8896

DAY - VISHNU SERIES Dr No:198
1st Prize Rs.50000/- 963504
2nd Prize Rs.7000/- 46916
3rd Prize Rs.3500/-
11655 22003 22600 38058 38799
39337 47874 53444 61316 96612
4th Prize Rs.200/-
0626 0922 2590 3035 4676 4952 5785
6407 6920 7747
5th Prize Rs.100/-
0728 1146 5245 5598 6244 6401 7077
7165 7577 8115
6th Prize Rs.50/-
0224 1509 3311 4756 6092 7391 9007
0281 1514 3594 4849 6190 7397 9185
0449 1635 3630 4922 6493 7707 9187
0501 1801 3639 4976 6530 7733 9276
0551 1842 3666 5135 6536 7863 9306
0572 2079 3820 5249 6541 7905 9458
0612 2522 3850 5318 6574 8094 9543
0679 2622 3968 5419 6691 8129 9630
0793 2720 4132 5456 6766 8176 9854
0952 2802 4202 5730 6786 8402 9884
1183 3058 4242 5733 6891 8518
1262 3104 4305 5875 6946 8766
1358 3155 4426 5885 6956 8836
1449 3180 4618 5999 7207 8879
1463 3260 4622 6081 7353 8948

**SWARNALAXMI LION EMERALD WEDNESDAY**
DrawDate on:02/08/23

SWARNALAXMI SERIES Dr No:198
1st Prize Rs.50000/- 241802
2nd Prize Rs.7000/- 74861
3rd Prize Rs.3500/-
17258 28433 41171 52480 52726
63820 74303 85616 96118 96719
4th Prize Rs.200/-
1580 1708 2650 4019 4178 4416 4682
6383 6503 8641
5th Prize Rs.100/-
0164 0610 3919 3978 5014 5054 8796
9075 9228 9450
6th Prize Rs.50/-
0048 1363 2309 4005 5525 6707 9067
0200 1390 2660 4068 5636 6758 9200
0268 1444 2788 4077 5655 6772 9493
0526 1465 2910 4213 5778 7075 9600
0620 1486 2955 4235 5840 7495 9624
0701 1614 3016 4289 6024 7857 9636
0755 1633 3446 4320 6077 7865 9719
0760 1640 3469 4328 6165 8054 9777
0805 1654 3508 4706 6306 8401 9868
0899 1803 3568 4799 6487 8558 9950
1000 1815 3635 4851 6622 8702
1100 1907 3748 5079 6645 8869
1130 1914 3809 5415 6669 8932
1225 1990 3813 5498 6674 8965
1324 2294 3970 5523 6682 9041

DAY - LION SERIES Dr No:57
1st Prize Rs.50000/- 527289
2nd Prize Rs.7000/- 49525
3rd Prize Rs.3500/-
16678 27738 38614 38782 49815
51540 62448 73470 84375 95641
4th Prize Rs.200/-
1047 3171 3712 5982 7317 7598 7640
7754 8946 9896
5th Prize Rs.100/-
0225 0880 1188 1192 4387 5108 5261
6007 6648 6873
6th Prize Rs.50/-
0111 1704 3073 4247 5777 7362 8702
0180 1763 3175 4280 5801 7410 8752
0309 1822 3265 4294 5854 7426 8925
0452 2020 3361 4391 5857 7564 9148
0627 2065 3492 4577 5910 7796 9320
0776 2163 3504 4990 6224 7887 9442
0982 2208 3620 5017 6281 7895 9555
1123 2414 3675 5038 6350 7918 9602
1351 2500 3676 5443 6507 7973 9638
1394 2587 3692 5481 6621 7982 9983
1400 2660 3699 5538 6841 8000
1404 2695 3765 5567 6937 8052
1429 2722 3814 5580 7123 8080
1533 2841 4056 5687 7137 8324
1657 2972 4100 5753 7234 8534

# పర్యావరణ హిత స్టీల్ ఉత్పత్తి లక్ష్యం

## తిరుపతిలో జిందాల్, కడపలో జెఎస్‌డబ్ల్యు ఉక్కుకర్మాగారాలు: స్పెషల్ సిఎస్ నీరబ్ కుమార్‌ప్రసాద్



బుధవారం తిరుపతిలో జరిగిన సభలో ప్రసంగిస్తున్న నీరబ్ కుమార్

**తిరుపతి, ఆగస్టు 2, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచవ్యాప్తంగా కాలుష్యనియంత్రణలో భాగంగా పర్యావరణ హిత స్టీల్ ఉత్పత్తి లక్ష్యం కావాలని రాష్ట్రపర్యావరణ, అటవీ, సైన్స్‌టెక్నాలజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్‌ప్రసాద్ తెలిపారు. ఆంధ్రప్రదేవ్‌రాష్ట్రంలో త్వరలో మరో రెండు ప్రధాన ఉక్కుకర్మాగారాలు తిరుపతిలో జిందాల్‌స్టీల్ (2.25 ఎంటి),కడపలో జెఎస్‌డబ్ల్యు (3ఎంటి)సామర్థ్యంతో ఏర్పాటు జరుగుతోందని చెప్పారు. పరిశ్రమల స్థాపనకు అన్ని విధాలా అనుకూలమని ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఆంధ్రప్రదేశ్ వరుసగా 2వసారి ర్యాంకింగ్‌లో కూడా అగ్రస్థానంలో ఉందని తెలిపారు. బుధవారం తిరుపతిలోని ఓ హోటల్‌లో కాన్ఫెడరేషన్ ఇండియన్ ఇండస్ట్రీ(సిఐఐ), ఆంధ్రప్రదేశ్ దేశంలోని పలు రాష్ట్రాల స్టీల్ ఉత్పత్తిదారులు, ట్రేడర్స్, సప్లయిర్స్‌తో "ఉక్కు భవిష్యత్ రూపొందించడం"అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు రాష్ట్రపర్యావరణ, అటవీ, సైన్స్ టెక్నాలజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తిరుపతిలో జిందాల్, కడపలో జెఎస్‌డబ్ల్యు ఉక్కుకర్మాగారాల ఏర్పాటు జరుగుతుండటం శుభపరిణామమన్నారు. ఉక్కు మన జీవితంలో, సమాజంలో కీలక పాత్ర పోషిస్తోందని, కాలుష్యనియంత్రణలో భాగంగా పర్యావరణ హిత స్టీల్ ఉత్పత్తి లక్ష్యం కావాలని అన్నారు. స్టీల్ అల్లాయ్ సుస్థిరత, భవిష్యత్తుపై ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. స్టీల్ ఉత్పత్తిలో ప్రపంచంలో మనదేశం రెండవ స్థానంలో ఉందని అన్నారు. ప్రపంచంలో 8శాతం కార్బన్ డై ఆక్సైడ్ ఉద్గారాలు స్టీల్ ఉత్పత్తి నుండి వస్తున్నాయనితద్వారా పర్యావరణ, వాతావరణ మార్పులకు దోహదం చేస్తున్నాయన్నారు. అలాగాకుండా కార్బన్ డై ఆక్సైడ్ ఉద్గారాలను తగ్గించే దిశలో పర్యావరణ హిత స్టీల్ ఉత్పత్తి ఉండేలా సమర్ధ, వినూత్న విధానాల్ని, సరికొత్త టెక్నాలజీని అమలు చేయడం ద్వారా ఇది సాధ్యం అన్నారు. జాతీయ ఉక్కుపాలసీ 2017 సూచించిన మేరకు స్వల్పకాలిక ప్రణాళిక ప్రకారం 2030 నాటికి ముడి ఉక్కు ఉత్పత్తి తలసరి వినియోగాన్ని మూడురెట్లు పెంచడం, ఇనుము ఉక్కురంగం ప్రత్యక్ష సిఓ2 తీవ్రత తగ్గింపు, మధ్యస్థకాలం (2030-2047),గ్రీన్ హైడ్రోజన్ ,కార్బన్ క్యాప్చర్ ,నిల్వ, వినియోగం దీర్ఘకాలిక నికర సున్నాకి పరివర్తనను సాధించడంలో సహాయపడుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ విషయంలో 9.4ఎంటిపిఎ ఉక్కు ఉత్పత్తితో భారతదేశంలో ఉక్కు ఉత్పత్తిలో 7శాతం వాటాను కలిగి ఉందన్నారు. నెలకు 1.20లక్షల టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో దాదాపు 35పరిశ్రమల ఉనికితో ఫెర్రో మిశ్రమాల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉందన్నారు.

ఐఐటి డైరెక్టర్ కెఎన్ సత్యనారాయణ మాట్లాడుతూ పరిశ్రమలకు కావలసిన వివిధ స్థాయిల్లో నైపుణ్యం వున్న ఇంజనీర్లను వివిధ యూనివర్సిటీలు తయారుచేస్తున్నాయని అన్నారు.

ఈ కార్యక్రమం ప్రారంభానికి ముందు సిఐఐ ఛైర్‌పర్సన్ ప్రియమంజరి సదస్సు ముఖ్య ఉద్దేశ్యం వివరించారు. ఈ సదస్సులో ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ, ఆచార్య డిసి కిరణ్, సిఐఐ ప్రతినిధులు మాజీ ఛైర్మన్ విజయ్‌నాయుడు గల్లా, తిరుపతి ఛైర్మన్ ప్రియమంజరి, వైస్‌ఛైర్మన్ పుస్‌పిట్‌గార్గ్, ఎలక్ట్రో స్టీల్ రాజీవ్ ప్రకాష్, టాటాస్టీల్ హరిబాబు ఉపాధ్యాయ, గాడ్రేజ్ గ్రీన్ ముతుసిజియన్, జిసి అడ్వయిజరీ ప్రియాంక, ఆర్థాస్‌స్టీల్ కృష్ణమూర్తి, డేనియల్ ఇండియా గజేంద్రసన్వార్, వీల్స్ ఇండియా భారతి, వోల్వో -గిరీష్ ,నిస్సాన్‌స్టీల్ రాఘవన్,పారిశ్రామికవేత్తలు, వ్యాపారులు పాల్గొన్నారు.


సిఎం జగన్‌కు ఎన్‌సిసి డిప్యూటీ డైరెక్టర్ విఎం రెడ్డి జ్ఞాపికను అందిస్తున్న దృశ్యం

## సిఎం జగన్‌తో ఎన్‌సిసి డిప్యూటీ డైరెక్టర్ విఎం రెడ్డి భేటీ

**విజయవాడ, ఆగస్టు2, ప్రభాతవార్త ప్రతినిధి:** విపత్తుల నిర్వహణలో ఎన్‌సిసి క్యాడెట్‌లు అందిస్తున్న సేవలు అపూర్వమని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. సిఎం జగన్ క్యాంప్ కార్యాలయంలో ఎపి,తెలంగాణా ఎన్‌సిసి డిప్యూటీ డైరెక్టర్ విఎం రెడ్డి ఆయనను కలుసుకున్నారు. విపత్తుల నిర్వహణలో ఎన్‌సిసి క్యాడెట్‌ల పాత్ర, బాధ్యతలు, ప్రజలకు అవగాహన కల్పించడం వంటి అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. ఎపిలో ఎన్‌సిసి విస్తరణ ప్రణాళికపై కూడా సమావేశంలో చర్చ జరిగింది. అదనంగా 60వేల మంది ఎన్‌సిసి క్యాడెట్‌లను రిక్రూట్ చేయడం ద్వారా ప్రతి జిల్లాలో ఎన్‌సిసి క్యాడెట్‌లు అందుబాటులో ఉంటారని సీఎం జగన్‌కు ఎన్‌సిసి డిప్యూటీ డైరెక్టర్ విఎం రెడ్డి వివరించారు. ఎన్‌సిసి క్యాడెట్లు చాలా క్రమశిక్షణతో అందించే సేవలు స్ఫూర్తిదాయకమని సిఎం జగన్ వ్యాఖ్యానించారు. ఎపిలో విద్యార్థులకు సమర్ధవంతమైన శిక్షణను అందించేందుకు వీలుగా ఎపిలో సెంట్రల్ ట్రైనింగ్ అకాడమీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. అందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని సిఎం జగన్ వెల్లడించారు.

ఎన్‌సిసి డిప్యూటీ డైరెక్టర్ విఎం రెడ్డి సీఎం జగన్‌కు ఎన్‌సిసి తరపున జ్ఞాపికను అందించారు. ఎన్‌సిసి అసిస్టెంట్ డైరెక్టర్ కల్నల్ సంజయ్‌గుప్తా,గ్రూప్ కమాండర్ చంద్రశేఖర్ సిఎం జగన్‌తో ఎన్‌సిసి డిప్యూటీ డైరెక్టర్ విఎం రెడ్డితో కలిసి భేటీలో పాల్గొన్నారు.



## రేపు డయల్ యువర్ ఇఒ

**తిరుమల, ఆగస్టు 2 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులు స్వామివారి దర్శనం, వసతి,లడ్డూప్రసాదాలు తదితర వాటిపై కలిగిన అనుభవాలు, మెరుగుపరచాల్సిన అంశంపై సూచనలు చేసేందుకు నిర్వహించే "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం (రేపు)శుక్రవారం 04వతేదీ ఉదయం జరగనుంది. ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు తిరుమల అన్నమయ్యభవనంలో జరగనున్న ఈ కార్యక్రమానికి భక్తులు 0877-2263261 నంబర్‌కు కాల్‌చేసి ఇఒ ధర్మారెడ్డితో మాట్లాడే అవకాశం కలుగుతుంది.

## కన్న కొడుకుకు కొరివి పెట్టిన తల్లి


కొడుకు అంతిమసంస్కారం చేస్తున్న తల్లి

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** కొన్ని సంఘటనలు హృదయాన్ని ద్రవీస్తాయి.ఈ కష్టం ఎవ్వరికి వద్దు దేవా అన్పిస్తాయి. కడుపున మోసిన కన్నకొడుకుకే కొరివి పెట్టాల్సి వస్తే ఆ కన్నతల్లి గుండే ఆటకదరా శివా, ఆటకదారా కేశవా అంటూ తల్లడిల్లుతుంది.కృష్ణా జిల్లా మోపీదేవి మండలం మేరకపల్లి గ్రామంలో ఇటువంటి సంఘటననే చోటు చేసుకుంది.గ్రామానికి చెందిన పామర్తి ప్రసాద్‌కు ఇద్దరు ఆడపిల్లలు. ఇటీవల ప్రసాద్ తీవ్ర అనారోగ్యంతో మరణించారు.ఆయనకు కొడుకులు లేరు, తండ్రిలేడు. ఈ క్రమంలో కన్నతల్లి పామర్తి ఝాన్సీ కొరివి పెట్టారు. ఆమెకు బదులుగా ప్రసాద్‌కు కొరివి పెట్టడానికి బంధువులు, స్నేహితులు ముందుకు వచ్చారు. ఎందుకో కోడుకు పోయిన దుఃఖాన్ని గుండెల్లోనే దాచుకుని ఝాన్సీ కుమారుడి చితికి నిప్పు పెట్టారు. హృదయాలను ద్రవీంచే ఈ ఘటన ప్రజలందరి కళ్లలో నీళ్లు నింపింది.ఆ తరువాత ఆమె కన్నీటి వెక్కి,వెక్కి ఏడుస్తూ గుండెలు బాదుకుంది.ఎవ్వరు ఆమెను ఒదార్చినా ఆమె తన తలరాతను తిట్టుకుంటూ శోకిస్తోంది. ఆమెకు దేవుడే ధైర్యాన్నివ్వాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## వాటర్ హీటరుతో విద్యుత్ షాక్: తల్లి, కూతురు మృతి

**విజయవాడ, ఆగస్టు 2, ,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణాజిల్లా బంటుమిల్లి మండల పరిధిలోని జానకీపురం బిసి కాలనీలో వాటర్ హీటరుతో విద్యుత్తు షాక్‌కుగురై తల్లి, కూతురు మృతి చెందిన సంఘటన చోటు చూసుకుంది. గ్రామానికి చెందిన వల్లభ అనూష (23), ఆమె కుమార్తె చిన్నారి వల్లభ ధన్విక(1) ఇంట్లో వాటర్ హీటరు ఆకస్మాత్తుగా పట్టుకోవడంతో విద్యుత్తు షాక్‌కు గురై అక్కడిక్కడే మృత్యువాత పడ్డారు.ఈ సంఘటన గమనించిన వారిని ఆస్పత్రికి తరలించినా ఫలితం లేకపోయింది.ఈ ఘటనతో జానకీరామపురంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వపరమైన సహకారం అందించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. వాటర్ హీటర్లు వాడకం విషయంలో పూర్తి స్థాయి భద్రత చర్యలు తీసుకోవాలని ఈ ఘటన సందర్భంగా అధికారులు ప్రజలు సూచించారు. పిల్లలకు అందుబాటులో ఉండే విధంగా వీటి ఉంచకూడదని వారు సూచించారు.

# విజయవంతంగా ముగిసిన బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ



**నెల్లూరుటౌన్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన అధికారిక రాష్ట్ర పండుగ అయిన నెల్లూరు బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ అధికారికంగా గత నెల 29వ తేదీన ప్రారంభమై బుధవారం అన్ని శాఖల అధికారుల సమిష్టికృషితో విజయవంతంగా ముగిసింది. బుధవారం రొట్టెల పండుగలో చివరి రోజు దర్గాలో భక్తులు ప్రశాంతంగా దర్గాలో దర్శనం, స్వర్ణాల చెరువులో రొట్టెల మార్పిడి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ దిశానిర్దేశంలో అలుపెరగక శ్రమించి అధికార యంత్రాంగం ప్రణాళిక మేరకు శాఖలను విడగొట్టి విధులు అప్పగించడంతో సత్ఫలితాలు వచ్చాయి. ఇందులో అన్ని శాఖలు సమిష్టిగా కృషి చేయడంతో భక్తులందరూ అన్ని చోట్ల ఏర్పాట్ల విషయంలో సంతృప్తి వ్యక్తం చేయడంతో బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ విజయవంతం అయింది. అధికారులు చేపట్టిన రొట్టెల పండుగ ఏర్పాట్లు ఘనంగా ఉండడంతో అందరితో ప్రశంసలు అందుకున్నారు. అన్నింటా భక్తుల సంతృప్తే ఈ పండుగలో ప్రధానాంశంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పారిశుధ్య విభాగానికి అధికంగా భక్తుల నుంచి విశేషంగా ప్రశంసలు అందుకున్నారు.

# పెరుగుతున్న శివయ్య హుండీ రాబడి

## రూ.1.28 కోట్ల ఆదాయం


శ్రీకాళహస్తీశ్వరుని హుండీల లెక్కింపులను పర్యవేక్షిస్తున్న ఇఒ సాగర్‌బాబు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 2 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరుని హుండీల ద్వారా భక్తులు సమర్పిస్తున్న రాబడి పెరుగుతుంది. ఈ నేపథ్యంలో బుధవారం ఇక్కడి ఆలయంలోని హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకలను గురుదక్షిణామూర్తి ఆలయం ఎదురుగా లెక్కింపు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి కె వి సాగర్‌బాబు డెప్యూటీ ఇఒ వెంకటసుబ్బయ్య,ఎసి మల్లికార్జున్ ప్రసాద్ సారధ్యంలో లెక్కింపు నిర్వహించారు. హుండీల్లో నగదు రూ.1కోటి,28 లక్షల 91వేల 813లు వచ్చినట్లు అధికారికంగా తెలిపారు. అలాగే హుండీల్లో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్న భక్తులు సమర్పించిన వెండి నాగపడగలు రూపంలో 412 కిలోలు వచ్చింది.

**పెరుగుతున్న హుండీ రాబడి:**
గతంలో నెలకు 60లక్షల లోపు వస్తున్న ఆదాయాలు గణనీయంగా పెరగటానికి ఎన్నో కట్టుదిట్టమైన చర్యలు, కఠిన చర్యలు,దళారులపై నిఘా,కంచుగడపల వద్ద దళారుల ఆటకట్టించటంతో హుండీల ఆదాయాలు పెరిగాయని చెప్పవచ్చు.స్వామి ఆదాయాలకు గండి పడకుండా ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు.మరో వైపు ఇఓ కె వి సాగర్‌బాబు నిత్య పరిశీలనలు పోలీసు అధికారి సిఐ అంజూ యాదవ్ దళారులపై నిఘా పెట్టి అరికట్టడానికి తీసుకున్న నిర్ణయాలు హుండీల్లో ఆదాయాలు పెరిగి ఉండవచ్చునని భావిస్తున్నారు.గత కొంత కాలంగా శివయ్య రాబడికి గండిపడుతున్న అంశాలపై ఛైర్మెన్ కఠినంగా వ్యవహారిస్తున్నారు. ముఖ్యంగా ప్రత్యేక దర్శన టిక్కెట్లకు సంబంధించి కట్టడి చేసారు. ఎవరైనా సరే ప్రత్యేక దర్శన టిక్కెట్లు కొనుగోలు చేయాల్సిందే అని నిర్ధారించారు. అంతేకాక ఆయనే స్వతహాగా కంచుగడప వద్దకూర్చొని పరిశీలించటంతో భక్తులు ఆ సొమ్ములను హుండీల్లో వేస్తున్నారు. అంతేకాక పూజలు జరిపించుకున్న భక్తుల వద్ద నిర్బంధ వసూళ్లపై, ఆలయంలో హారతి తట్టలపై ఆంక్షలు విధించారు. ఇది కూడా హుండీల్లో ఆదాయాలు పెరగటానికి దోహదపడ్డాయని చెప్పవచ్చు. అయితే ఈ విధానాలు పూర్తిగా అమలు జరగకపోయిన సిబ్బందిలో విచ్చల విడి వసూళ్లకు తెరపడిందని చెప్పవచ్చు.దాంతోహుండీల ఆదాయాలు గణనీయంగా పెరిగాయి. బుధవారం హుండీల లెక్కింపుల్లో ఇంజనీరింగ్ ఇఇ నూకరత్నం, డిఇఇ శ్రీనివాసులురెడ్డివారి సిబ్బంది పాల్గొన్నారు.21రోజుల హుండీ రాబడి గణనీయంగా పెరిగింది.

# ఆడికృత్తిక మహోత్సవాలకు కుమారస్వామి కొండ ముస్తాబు

## ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు, ఛైర్మన్



కుమారస్వామి కొండ పై ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఇఒ సాగర్‌బాబు, ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 2 ప్రభాతవార్త:** నేటి నుంచి శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆడికృత్తిక మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఉత్సవాలకు నిలయంగా ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రతినెల ఓ ఉత్సవం నిర్వహిస్తున్నారు.ఈ నెపధ్యంలో ఈ నెల 4 నుంచి ఆడికృత్తిక మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందుకు అధికారులు ఏర్పాట్లలో తలమునకలై ఉన్నారు.ఆలయంలోని చెంగల్వ రాయస్వామి ఆలయంలో అంకుర్పారణతో ప్రారంభమయ్యే ఉత్సవాలు కుమారస్వామితిప్పపై భక్తుల భాగస్వామ్యంతో ఉత్సవాలు ఘనంగా నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో బుధవారం ఆలయంలో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి గోడపత్రికలను ఆవిష్కరించగా ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఇఓ వికె సాగర్‌బాబు వారి సిబ్బందితో కలసి ఏర్పాట్లను పరిశీలించారు.

**సంప్రదాయాలకు ప్రతీక ఉత్సవాలు:**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఉత్సవాలు మన సంప్రదాయాలు,సంస్కృతికి నిదర్శనాలని ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. ఆయన మాట్లాడుతూ నెలనెలా ఓ ఉత్సవంతో నిత్యకల్యాణం పచ్చతోరణం అన్నట్లు పట్టణం కళకళ లాడుతుందన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గానికి ఆలయం హృదయమని దీనిపై ప్రతి ఒక్కరి కన్ను ఉంటుందన్నారు.ఇక్కడి పాలన పారదర్శకంగా సాగాలన్నారు. ఒక్క మహాశివరాత్రి పర్వదినాన ఆలయంలో దర్శనం తప్ప మిగిలిన అన్ని ఉత్సవాలు కూడా జనంతో సంబంధం ఉన్నవే అన్నారు ధర్మరాజు స్వామి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా జరిపిన అధికారులు అదే స్ఫూర్తితో రాబోవు ఆడికృత్తిక మహోత్సవాల్ని ఇంకా బాగా జరపాలని ఛైర్మెన్ అధికారులను కోరారు.

**ఉత్సవాలతో సందడి:**
'శ్రీకాళహస్తీశ్వరాలయంలో నెలనెలా ఓ ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి, జూలై నెలలో ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాలు, అలాగే ఆలయంలోనూ, విజ్ఞానగిరిపై వెలసిన కుమారస్వామి మహోత్సవాలు నిర్వహించటం ఆనవాయితి. చెంగల్వరాయస్వామి ఉత్సవాలు ఆలయంలో నిర్వహించగా ఆడికృత్తిక నాలుగురోజులు భారీ ఎత్తున విజ్ఞాన గిరిపై ఉత్సవాలు నిర్వహించటం జరుగుతుంది. ఈ ఉత్సవాలకు వేలాది మంది భక్తులు తరలి వస్తారు. కాబట్టి ఇక్కడ వచ్చే భక్తులకు సకల సదుపాయాలు కల్పించాలని బుధవారం ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల నుంచి జనం తండోపతండాలుగా వస్తారన్నారు. పట్టణంలోనూ పరిసర గ్రామాల్లో సుమారు 15వేల మందికి పైగా తమిళ సోదరులున్నారన్నారు. గతంలో శ్రీకాళహస్తికి చెందిన భక్తులు ఆడికృత్తికకు తిరుత్తణి వెళ్లెవారు. కానీ గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడే నిర్వహిస్తున్నారని వివరించారు. ద్రౌపదీ సమేత ధర్మరాజుల ఉత్సవాలు ఎలాంటి విమర్శలు,ఆరోపణలు లేకుండా పక్కా ప్రణాళికతో నిర్వహించారు. ఇందుకు దేవస్థానం పోలీసు, మున్సిపల్ అధికారులు సిబ్బందిని అభినందించాలి.

ఈ నెల 4 నుంచి ఆలయంలోనూ, 8నుంచి విజ్ఞానగిరిపై జరిగే మహోత్సవాలను కూడా అంతే ప్రణాళికతో పోలీసుల సహకారంతో విజయవంతం చేస్తామన్నారు.తాను ధర్మకర్తల మండలి ఛైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత వచ్చిన రెండవ ఉత్సవాలు ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాల్ని ప్రజల మనోభావాలకు అనుగుణంగా నిర్వహించటంతో మంచి పేరు వచ్చిందన్నారు. అలాగే ఆడికృత్తిక మహోత్సవాల్ని కూడా గతంలో నిర్వహించని రీతిలో నిర్వహించాలని సూచించారని ఈ మేరకు అధికారులకు ఏర్పాట్ల గురించి వివరించామన్నారు.ఈ నెల 8 భరణి, 9 ఆడికృత్తిక, 10 తెప్పొత్సవం, 11 కల్యాణోత్సవం నిర్వహించబడుతుందని వివరించారు.


శివయ్యను దర్శించుకుని వస్తున్న యుఎస్ కౌన్సిల్ జనరల్ ఇన్ హైదరాబాద్ జెనీఫర్ లార్సన్

## శివయ్య సన్నిధిలో యుఎస్‌కాన్సల్ జనరల్

**శ్రీకాళహస్తి, ఆగస్టు 2 ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వరాలయానికి యుఎస్ కౌన్సిల్ జనరల్ ఇన్ హైదరాబాద్ జెనీఫర్ లార్సన్‌లు విచ్చేశారు. వీరికి ఆలయ కార్యనిర్వహణాధికారి కెవి.సాగర్‌బాబు, ఎంఎల్‌ఏ తనయ బియ్యపుపవిత్రారెడ్డి, తనయుడు బియ్యపు ఆకర్ష రెడ్డిలు దక్షిణగోపురం వద్ద ఘనస్వాగతం పలికారు. ఆలయంలో వెలసిన స్వామిఅమ్మవార్లను ప్రత్యేకంగా దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. ఆలయంలో శిల్పకళ, ఇక్కడ వెలసిన పలువురు దేవుళ్ళను దర్శనం చేసుకుని శ్రీకాళహస్తీశ్వరాలయంలో శిల్పకళ అద్భుతంగా ఉందని ప్రశంసించారు. అనంతరం వీరికి ఆలయంలోని మేధాగురుదక్షిణామూర్తి సన్నిధి వద్ద ఆలయ ఇఓ కెవి.సాగర్‌బాబు స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి స్వామిఅమ్మవార్ల చిత్రపటం అందించడంతో పాటు వేదపండితుల ఆశీర్వచనాలను అందించారు. అనంతరం పవిత్రారెడ్డి వారిని కలంకారి కండువాతో సత్కరించి స్వామిఅమ్మవార్ల కలంకారి చిత్రపటాన్ని బహూకరించారు. దర్శన ఏర్పాట్లు పర్యవేక్షించిన వారిలో ఏఈఓ సతీష్‌మాలిక్. సూపరింటెండెంట్ నాగభూషణంయాదవ్, పిఆర్‌ఓ నాగభూషణం నాయక్, ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రాజకీయాల్లోకి వచ్చిన ఓ నటుని జీవితం ఆధారంగా సినిమా

## పవన్ సినిమాలన్నీ ఇక అట్టర్ ఫ్లాప్‌లే: మంత్రి అంబటి



**విజయవాడ,ఆగస్టు2 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయాల్లోకి వచ్చి వచ్చిన ఓ నటుని జీవితం ఆధారంగా తామో సినిమా చేయాలనుకుంటున్నామని ఎపి జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు తెలిపారు.ఈ సినిమాకు నిత్య పెళ్లికొడుకు, బహుభార్య ప్రవీణుడు, పెళ్లిళ్ల పెటాకులు, తాళి-ఎగతాళి,మూడు ముళ్ళు- ఆరుపెళ్లిళ్ల, మ్రో (మ్యారెజెస్ రిలేషన్స్ అఫెండర్) వంటి టైటిల్స్‌ను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఆయన తాడేపల్లి వైకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ సినిమా రంగంలో హీరోగా రాణించి, మూడు,నాలుగు పెళ్ళిళ్ళు చేసుకుని రాజకీయాల్లోకి వచ్చిన ఓవ్యక్తి కథతో తాము ఈ సినిమా చేయాలను కుంటున్నామన్నారు.పవన్ కల్యాణ్ సినిమాలు ఇక ఆడవన్నారు.ఆయన రాజకీయాల కోసం సినిమాలు తీస్తున్నందు వలనే అవి అట్టర్‌ప్లాప్ అవుతున్నాయన్నా,బ్రో సినిమాకు ప్లాప్ కావడం కోసం,ఓ ఎన్‌ఆర్‌ఐ నల్లధనం వైట్ కావడం కోసం చంద్రబాబు ఎత్తుగడ మేరకు తీసారన్నారు,బ్రోను తీసిన విశ్వప్రసాద్ ఎన్‌ఆర్‌ఐ,పైగా తెలుగుదేశం కార్యకర్త అన్నారు.,ఈ సినిమాకు అన్ని కలెక్షన్లు,ఇన్ని కలెక్షన్లు అని ఊదరగొట్టించారన్నారు.పవన్ కల్యాణ్ సినిమాలు ఇక ఆడవని గతంలో తాను చెప్పిన మాటకు కట్టుబడి ఉంటానన్నారు.ఎందుకంటే వారాహి వంటి పవిత్ర పేరును తన వాహనానికి పెట్టుకుని,దానిపై ఎక్కి ఆడిన అబద్దాలు, విమర్శలు, ఆఖరికి దిగజారి మరి బూతులు తిట్టన పవన్‌కు అమ్మవారి శాపం తగులుతుందన్నారు. పవన్ పూర్తి స్థాయి రాజకీయ చిత్రం తీసినా పర్వాలేదు,తప్పులేదన్నారు. ఒక కమర్షియల్ సినిమాలో కావాలని ఒక పాత్రను సృష్టించి తన కక్ష తీర్చుకోవాలనుకున్నారు.ఈ విషయంలో నిర్మాత విశ్వప్రసాద్ జాగ్రత్తగా ఉండాల్సిందన్నారు. విశ్వప్రసాద్‌కు అమెరికాలో చాలా సాఫ్ట్‌వేర్ కంపెనీలు ఉన్నాయన్నారు.చంద్రబాబునాయుడు ఆయన ముఠా సభ్యులు అమెరికాలో డబ్బులు కలెక్ట్ చేసి, విశ్వప్రసాద్‌కు ఇస్తే, ప్యాకేజీ జమచేయడం కోసం పవన్‌కు ఇస్తున్నారన్నారు. రాజకీయాల్లో ఉండి సినిమాలు తీయొచ్చు.సినిమాల్లో ఉండి రాజకీయాలు చేస్తూ సినిమాలు వదలక పోతే ఇటు సినిమాలు, అటు రాజకీయాలు నాశనం అవుతాయ న్నారు. ఎన్టీఆర్ లాంటి వ్యక్తి రాజకీయాల్లోకి వచ్చిన తరువాత ఒకట్రెండు సినిమాలు తప్పపెద్దగా చేయలేదన్నారు.చిరంజీవి రాజకీయాల్లో ఉండగా సినిమాలు చేయలేదన్నారు.పవన్ కల్యాణ్ ఇటు రాజకీయాలు, అటు సినిమాలు చేస్తున్నారన్నారు. పవన్ కల్యాణ్ తనను కించపర్చడానికి సినిమాలు చేస్తున్నారన్నారు.పవన్ సినిమా హవాల సొమ్ముతో తీసారన్నారు.బ్రో సినిమా లావాదేవిల ఈ అంశంపై ఢిల్లీ వెళ్తామన్నారు. ఆయనకు దమ్ముంటే సినిమాలో తనపైవ్యంగ్యంగాపెట్టిన పాత్రకు శ్యాంబాబు అని కాకుండా రాంబాబు అనేపెట్టాల్సిందే నన్నారు. తానేమి అనుకునే వాడిని కాదన్నారు.బ్రో సినిమా కలెక్షన్లపై ట్రేడ్ వర్గాలు చెబుతున్న సమాచారం మేరకు భారీగానష్టాలు చవిచూస్తుందన్నారు. పవన్ కల్యాణ్‌కు ఇచ్చిన పారితోషకం కుడా సినిమా మీద కలెక్షన్ రాదన్నారు. రాద న్నారు. శ్యాంబాబు పాత్ర తనను ఉద్దేశించి తీసిం దని ప్రచారం చేసేందుకు ఆ సినిమాల్లో ఇతర నటులు ప్రయత్నిస్తున్నారన్నారు. మంచి కేరిర్‌ను పవన్‌మీద ఆశలు పెట్టుకుని నాశనం చేసుకుంటు న్నారన్నారు.

ప్రకృతిని కాపీకొట్టే రచయిత ఉత్తమ రచనను ఉత్పత్తి చేయలేడు.

- రేనాల్డ్స్

# వాయిదాల పర్వం!

ఎన్నో ప్రజాసమస్యలు, ప్రభుత్వ విధానాలు కూలంకషంగా చర్చించి నిర్ణయాలు తీసుకొని దేశ ప్రజలకు దిశ,దశ నిర్దేశించాల్సిన, ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మగా, రాజ్యాంగానికి పుట్టినిల్లుగా భావిస్తున్న దేశ అత్యున్నత సభాసమావేశాలు జరుగుతున్న తీరు ప్రజాస్వామ్యవాదులు జీర్ణించుకోలేకపోతున్నారు. వర్షాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుండి నేటికీ వాయిదాల పర్వంలో కొనసాగుతున్నాయి. పార్లమెంటు ప్రతిష్ట ఇలా దిగజారిపోతే ప్రజాస్వామ్యం మంటగలిసిపోతుందని ప్రజాస్వామ్యవాదులు ఆవేదన చెందుతున్నారు. దేశంలో రాష్ట్రాలకు చెందిన ఎన్నో చట్టసభలకు, సమావేశాలకు ప్రజాప్రతినిధులకు అనుకరణీయంగా, ఆచరణీయంగా, ఆదర్శంగా ఉండాల్సిన దేశ అత్యున్నత వేదిక పార్లమెంటులోనే చర్చలకు అవకాశాలు లేకపోవడం అత్యంత దురదృష్టకరం.ఈ సభల నిర్వాకం ద్వారా ఎలాంటి సంకేతాలు ఇస్తున్నారో పెద్దలు మనసు పెట్టి ఆలోచించాలి. ఒకటి,రెండు రోజులు కాదు. వారాల తరబడి సభలు చర్చలు లేకుండా వాయిదాలుపడుతుంటే ఏమనుకోవాలి? మణిపూర్‌లో జరిగిన అత్యంత దారుణమైన అమానవీయమైన సంఘటన పట్ల దేశవ్యాప్తంగా ఆమాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా కూడా ఆందోళనలు, ఆవేదనలు వ్యక్తమవుతున్నాయి. ఆసంఘటనపై పార్లమెంటులో చర్చించాలని విపక్షాలు ప్రారంభమైన మొదటి రోజునుంచే డిమాండ్ చేస్తున్నాయి. గతనెల 20వ తేదీన ఉదయం 11గంటలకు ఉభయసభలు ప్రారంభం కాగానే ఇటీవల మృతిచెందిన సిట్టింగ్ సభ్యులు మాజీ ఎంపిలకు ఉభయ సభలు సంతాపన ప్రకటించాయి. లోక్‌సభ తిరిగి సమావేశం కాగానే 'మణిపూర్, మణిపూర్' అంటూ ప్రతిపక్షపార్టీలు నినాదాలతో హోరెత్తించాయి. కొంతసేపు వాయిదాపడి తిరిగి సమావేశం అయినా ఇదే పరిస్థితి కొనసాగడంతో వాయిదాలపర్వానికి స్పీకర్ శ్రీకారం చుట్టారు. ఇక రాజ్యసభ మధ్యాహ్నం 12గంటలకు తిరిగి మొదలవ్వగానే అక్కడ కూడా అదే పరిస్థితి. మణిపూర్ అల్లర్లపై చర్చించాలని ప్రధానంగా ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనసభను కుదిపేసింది. ఆనాటి నుంచి ఉభయసభలు వాయిదాల మీద వాయిదాలు పడుతున్నాయి. ప్రధానమంత్రి నరేంద్రమోడీ స్వయంగా నోరు విప్పి మాట్లాడాలని ప్రతిపక్షాల డిమాండ్‌కు సానుకూలత వ్యక్తం కాకపోవడంతో ఉభయ సభల్లోనూ భారీ ఎత్తున నినాదాలు చేస్తూ ప్లకార్డ్ ప్రదర్శిస్తూ సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగిస్తున్నారు. అత్యంత కిరాతకమైన ఈ సంఘటనపై సమగ్రంగా చర్చిస్తే మరెన్నో వాస్తవాలు బయటకువచ్చే అవకాశాలున్నాయి. చర్చించకపోవడంతో అందుకు పాలకపెద్దలు ముందుకురాకపోవడం అనేక ఆరోపణలకు బలం చేకూర్చినట్లు అవుతుంది. వాస్తవంగా మణిపూర్‌లో సామాజికంగా, రాజకీయంగా ప్రాబల్య వర్గీయులైన మైతీలు తమను ఎస్టీలుగా గుర్తించాలని ఎంతోకాలంగా కోరుతున్నారు. వారి డిమాండ్‌ను అంగీకరిస్తే తమ అస్తిత్వం ప్రమాదంలో పడుతుందని కుకీలతోపాటు మరికొందరు ఆదివాసులు గట్టిగా వాదిస్తున్నారు. రక్షిత అటవీ ప్రాంతాల్లో ఆక్రమణల తొలగింపు పేరిట నిర్వాసితులను రాష్ట్రప్రభుత్వమే ఖాళీ చేయించడం, గిరిజన వర్గాల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమయింది. పాలకులు తమపై సవతితల్లి ప్రేమ కనబరుస్తున్నారని కుకీ విద్యార్థుల సంఘం చాలాకాలం క్రితమే గళమెత్తాయి. మైతీలను ఎస్టీజాబితాలో చేర్చడం కోసం కేంద్రానికి సిఫారసు చేయాలని రాష్ట్రప్రభుత్వాన్ని మణిపూర్ హైకోర్టు కొద్దినెలల క్రితమే నిర్దేశించడంతో ఆదివాసుల్లో భయాందోళనలు పెరిగిపోయాయి. ఈ పరిస్థితుల్లో చోటు చేసుకున్న అమానుష సంఘటనల్లో దాదాపు 150 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు.అరవైవేల మందికి పైగా నిర్వాసితులయ్యారు. మహిళలకు భద్రత లేకుండా పోయింది. సామూహిక అత్యాచారాలు, లైంగిక వేధింపులను అడ్డుకునేవారే లేకుండాపోయారు. పోలీసులు ఒక వర్గం వారికి చేయూతనిస్తున్నారనే ఆరోపణలే కాదు జరిగిన, జరుగుతున్న సంఘటనలను చూస్తే అవివాస్తవమనే నమ్మకం ఏర్పడుతున్నది. కేంద్ర సాయుధబలాలు,సైన్యం రంగంలోకి దిగినా పరిస్థితులు ఏమాత్రం మెరుగుపడలేదు. మణిపూర్‌లో శాంతిస్థాపనకు గవర్నర్ నేతృత్వంలో ప్రత్యేక కమిటీని ఏర్పాటుచేసినా ఆశించిన ప్రయోజనాలు చేకూరలేదు. స్థానిక పోలీసుయంత్రాంగం శాంతిభద్రతలు కాపాడడంలో ఘోరంగా విఫలమైందనేది వాస్తవం. సోమవారం దేశ అత్యున్నత న్యాయస్థానం ఈ విషయంలో తీవ్రమైన ఆగ్రహం, అసంతృప్తి వ్యక్తంచేసింది. అత్యంత భయంకర పరిణామంగా పేర్కొన్నది. సాయుధమూకలకు మహిళలను పోలీసులే అప్పగించారన్న వార్తలు తమను తీవ్రంగా కలచివేశాయని ఆవేదన వ్యక్తం చేసింది. మే 4 తేదీన సంఘటన జరిగితే పద్నాలుగు రోజుల తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ఏమిటని పోలీసులనే సూటిగా ప్రశ్నించింది. దేశవ్యాప్తంగా మహిళలకు వ్యతిరేకంగా నేరాలు జరుగుతున్న మాటవాస్తవమే అయినా మణిపూర్‌లో జరిగింది అసాధారణ సంఘటన అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.మరొకపక్క విపక్షాలు బుధవారం రాష్ట్రపతిని కలిసి విజ్ఞాపన పత్రం అందించారు. ఇప్పటికైనా పాలకపెద్దలు ఆలోచించాలి. పార్లమెంట్ సమావేశాల నిర్వహణకు కోట్లాది ప్రజాధనం ఖర్చు చేస్తున్నామనే విషయాన్ని పాలకపెద్దలు విస్మరించరాదు. మణిపూర్‌లో జరిగిన సంఘటనలు ప్రధానంగా శాంతిభద్రతలపై చర్చలకు అవకాశం ఇవ్వాలి.అలాగే దేశంలో ప్రజలు వరదలు, వానలు,ధరల మంటలు ఒకటేమిటి రకరకాల సమస్యలతో అల్లాడిపోతున్నారు. వాటిపై కూడా సమగ్రచర్చ జరిపి సమస్యలకు పరిష్కారంవైపు అడుగులు వేయాలి.

ఇది లేదని బాధలేనివాడు యోగి, ఎంతున్నా తృప్తి పడనివాడు భోగి.



అమ్మ

మర్రి విత్తనమంత చిన్న పద్యంలో మహావృక్షమంత అనుభవాన్ని ఇవ్వగలవాడు మహాకవి.



బైరన్

## ప్రజావాక్కు



### పిఆర్‌సి మీద ప్రకటన చేయని కేబినెట్

తెలంగాణ మంత్రివర్గ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పిఆర్‌సిమీద నిర్ణయం తీసుకుని ఐ.ఆర్ ప్రకటిస్తారని ఆశపడ్డ రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులునిరాశ, నిస్పృహలకు గురి అయినారు. వారం ముందు నుండే అన్ని పత్రికల్లో ఏజెండా అంశంగా పిఆర్‌సి ఉంటుందని కనీసం రెండు కరవు భత్యాలు ఇచ్చే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. తీరా కేబినెట్ సమావేశం తర్వాత టివీలకు అత్తుకుపోయి ఖుషీగా ఉన్న ఉద్యోగులకు తీపి కబురు లేకపోవడంతో నారాజు అయినారు. ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త చెప్పి, ఉద్యోగ, ఉపాధ్యాయులకు వరాలు ప్రకటించకపోవడం, పాత పెన్షన్ రద్దు పునరాలోచనగూర్చి చర్చించకపోవడం బాధాకరం.పిఆర్‌సి గడువు కూడా అయిపోయింది. నెల కూడా దాటింది. నాలుగు విడతల కరవు భత్యం బకాయి ఉంది. టీచర్లకు బదలీలు, పదోన్నతులు లేక అసంతృప్తిగా ఉన్నారు. కోర్టు కేసువల్ల వాయిదా పడుతూ ఉంది. ప్రభుత్వం మళ్లీ చర్చించి ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించి పిఆర్‌సి ప్రకటించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ప్రజలకు రక్షణ ఏది?

ఎన్నికల సమయంలో రాష్ట్రాల్లో సుడిగాలి పర్యటనలు చేస్తున్న తమపార్టీ గెలుపుకోసం ప్రచారం చేసుకునే ప్రధాని గృహదహనాలు, పౌరుల మరణాలు, మహిళలపై అత్యాచారాలతో అట్టుడికిపోతున్న మణిపూర్‌లో ఇంతవరకు పర్యటించలేదు. బాధితులను పరామర్శించలేదు. శాసనసభ ఎన్నికలు జరగబోతున్న రాజస్థాన్‌లో పర్యటించి ప్రచారాన్ని ప్రారంభించారు. ఆ రాష్ట్రంలో పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.ఇది ఎంతవరకు సమంజసం.మణిపూర్‌లో శాంతి భద్రతలను నెలకొల్పి ఆ రాష్ట్రంలో నివసిస్తున్న ప్రజలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రధానికి లేదా?

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### దశాబ్దాలుగా అన్యాయమే

అసెంబ్లీ ఎన్నికలు దగ్గరకు వస్తున్న క్రమంలో అన్ని రాజకీయ పార్టీలు బిసిల పట్ల ఎప్పుడూ లేని ప్రేమను కనబరుస్తున్నాయి. దశాబ్దాలుగా బిసిలకు రాజకీయంగా అన్యాయం జరుగుతుంది. అన్ని రాజకీయ పార్టీలు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిసిలకు జనాభా దామాషా ప్రకారం 50-60 సీట్లు కేటాయించాలి. బిసిలకు న్యాయం చేయాలి.

-రంగు శశిగౌడ్, సిద్ధిపేటజిల్లా

### నిద్రమత్తులో రోడ్డు ప్రమాదాలు

దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలురోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఎక్కడ చూసినా ఏదో చోట అత్యంత ఘోర దుర్ఘటనలతో మరణాల సంఖ్య పెరుగుతుంది. అయితే ఇవి ఎక్కువగా నిద్ర మత్తు, మద్యంమత్తు, అతివేగంతో జరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. డ్రైవర్‌లేదా వాహనదారుడు గంటలు, రోజుల తరబడి నడపడంతో అలసిపోతారు. అదే విధంగా ప్రయాణానికి ముందురోజు మద్యంసేవించడం వల్లవాహనం నడుపుతున్నప్పుడు నిద్రమత్తులోకి జారే అవకాశం ఉంటుంది. ఇటువంటి సమయాల్లో ఆగిఉన్న,కదులుతున్న బండిని ఢీకొడితే ప్రమాదం జరుగుతుంది. నిద్ర వస్తోందని అనుకున్నప్పుడు నడపకుండా పక్కనఆపేసికొంతసేపు పడుకోవాలి.వాహనాల వేగాన్ని నియంత్రణలో ఉంచుకోవాలి.మద్యం సేవించినడపరాదు. ఇవి పాటించడం వల్ల ప్రమాదాలను నివారించవచ్చు.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రి జిల్లా

### ఆర్టీసీలో కొరవడిన అవగాహన

నగదురహిత లావాదేవీలు ప్రోత్సహించేందుకు ఏపిఎస్ఆర్టీసీ బస్సు ప్రయాణాలలో యూనిఫైడ్ టికెటింగ్ సొల్యూషన్ సిస్టం విధానాన్ని2022లో ప్రవేశపెట్టింది.ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వారిమొబైల్స్ నుంచే నేరుగా టికెట్లు అందించేందుకు ఈ విధానం ఎంతగానో ఉపయోగపడుతుంది. ఫోన్‌పే,గూగుల్‌పే, క్యూఆర్‌కోడ్,ఇతర యూపిఐ ద్వారా నగదు చెల్లించి టికెట్‌పొందే అవకాశం ఉండడం ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరం. డిజిటల్ చెల్లింపులతో చిల్లర సమస్య ఉండదు. డిజిటల్ విధానంపై ఆర్టీసీ సిబ్బందికి కూడా పూర్తి అవగాహన ఉండటం లేదు. దీంతో చాలా తక్కువ సంఖ్యలో మాత్రమే డిజిటల్ విధానంలో టికెట్లు పొందుతున్నారు. ఆర్టీసీ యాజమాన్యం ప్రకటనలు, పోస్టర్ల రూపంలో ఈ విధానంపై ప్రజలకు విస్తృతంగా ప్రచారం, అవగాహన కల్పించాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరుజిల్లా

### విద్యార్థులకు సెలవులు తగ్గించాలి

కరోనావైరస్ కారణంగా విద్యార్థుల భవిష్యత్తే దెబ్బతిన్నది. పాఠశాలలు మూసివేయడం వల్లవిద్యార్థులు విద్యకు దూరమయ్యారు. ఆన్‌లైన్ చదువులు అంతగా ఒంటబట్టలేదు. అలా రెండు విద్యాసంవత్సరాలు గడిచిపోయాయి. ప్రస్తుత పరిస్థితుల్లో కురుస్తున్న భారీ వర్షాల వలన విద్యార్థులకు ఎన్నడూ లేని విధంగా సెలవులు ఎక్కువగా వస్తున్నాయి. దీంతో విద్యాభ్యాసానికి కొంత ఆటంకం ఏర్పడడంతో 2023-24 విద్యాసంవత్సరంలో సెలవులను తగ్గించాలి.

-ఈడునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రాజకీయాల్లో ప్రజాస్వామ్య విలువల పతనం!

తమపార్టీ గెలవటానికి ఎంత పెట్టుబడి కావాలి? భవిష్యత్తులో ఎంత మేరకు లాభాలు వస్తాయి అనే అంచనాలే తప్ప ప్రజాసంక్షేమం ఎవరికీ పట్టదు. ఇప్పుడు 'ప్రజాస్వామ్యం' అనేది ఏదో ఒక పార్టీ పేరుతో చెలామణి అవుతుంది. ఆ పార్టీ మొత్తం ఒక వ్యక్తి లేదా ఒక కుటుంబం చేతుల్లో బందీ అయిఉంది. గతంలో ఎన్నిక సమయంలో అభ్యర్థులను ఎంపిక చేసుకొనేటప్పుడు కొంతమేరకైనా కొన్ని విలువలు పాటించేవారు. విద్య సామాజిక సేవ, పార్టీలో కార్యకర్తలుగా నమ్మకంగా పనిచేసిన చరిత్ర, కుటుంబ నేపథ్యం, మొదలైన లక్షణాలను కొంతమేరకైనా చూసేవారు. ఇప్పుడు ఆ పాత పద్ధతులకు కాలం చెల్లింది. కులం, మతం, ప్రాంతం, డబ్బు, నియోజకవర్గంలో పలుకుబడి మాత్రమే అభ్యర్థుల ఎంపికకు అర్హతలుగా మారాయి. ఇందుకు ఏ పార్టీ కూడా అతీతం కాదు. అందుకే ఎన్నికల సమయంలో ఏ పార్టీలో గెలుపు అవకాశాలు ఉంటే ఆ పార్టీలోకి తేలిగ్గా పార్టీ ఫిరాయిస్తున్నారు.

డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్

మరికొద్ది రోజుల్లో దేశంలో, వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలు రానున్నాయి. అన్ని రాజకీయ పార్టీలు అప్రమత్తమై అంగబలాన్ని, అర్థబలాన్ని సమకూర్చుకుంటున్నాయి. దాదాపు అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికలలో గెలవగలిగిన అభ్యర్థులనే ఎంపిక చేసుకుంటున్నాయి. వారికి కావలసిన లక్ష్యం ఒక్కటే. ఎలాగైనా అధికారంలోకి రావటం. అందుకు కావల్సిన అర్హతలతో కుటుంబ వారసత్వం, అవినీతి, నేరచరిత్ర, అక్రమ సంపాదన, పార్టీ ఫిరాయింపులు ఏమివున్నా అసలు పట్టించుకోవడం లేదు. పైగా ఇవి అదనపు అర్హతలని కూడా పార్టీలు భావిస్తున్నాయి. ఇప్పుడు రాజకీయ పార్టీలకు సిద్ధాంతాలు, విలువలు, గతంలో ఇచ్చిన హామీలు, ఎన్నికల ప్రణాళికలు అంత ముఖ్యం కాదు. అవి పేపర్లలో ప్రజల జ్ఞాపకాల అట్టడుగున మరుగునపడి ఉంటాయి. ఇప్పుడు ప్రజలు కూడా వాటిని అసలు పట్టించుకోవడం లేదు. రాజకీయ పార్టీలు, ప్రజలు కూడా తక్షణ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రభుత్వాలకు, ప్రజలకు మధ్య పరస్పరం ఇచ్చి,పుచ్చుకునే సంబంధాలే నడుస్తున్నాయి. దీర్ఘకాలిక లక్ష్యాలు, ప్రయోజనాలు ఎవరికి పట్టడం లేదు. తమపార్టీ గెలవటానికి ఎంత పెట్టుబడి కావాలి? భవిష్యత్తులో ఎంత మేరకు లాభాలు వస్తాయి అనే అంచనాలే తప్ప ప్రజాసంక్షేమం ఎవరికీ పట్టదు. ఇప్పుడు 'ప్రజాస్వామ్యం' అనేది ఏదో ఒక పార్టీ పేరుతో చెలామణి అవుతుంది. ఆ పార్టీ మొత్తం ఒక వ్యక్తి లేదా ఒక కుటుంబం చేతుల్లో బందీ అయి ఉంది. గతంలో ఎన్నిక సమయంలో అభ్యర్థులను ఎంపిక చేసుకొనేటప్పుడు కొంతమేరకైనా కొన్ని విలువలు పాటించేవారు. విద్య సామాజిక సేవ, పార్టీలో కార్యకర్తలుగా నమ్మకంగా పనిచేసిన చరిత్ర, కుటుంబ నేపథ్యం, మొదలైన లక్షణాలను కొంతమేరకైనా చూసేవారు. ఇప్పుడు ఆ పాత పద్ధతులకు కాలం చెల్లింది. కులం, మతం, ప్రాంతం, డబ్బు, నియోజకవర్గంలో పలుకుబడి మాత్రమే అభ్యర్థుల ఎంపికకు అర్హతలుగా మారాయి. ఇందుకు ఏ పార్టీ కూడా అతీతం కాదు. అందుకే ఎన్నికల సమయంలో ఏ పార్టీలో గెలుపు అవకాశాలు ఉంటే ఆ పార్టీలోకి తేలిగ్గా పార్టీ ఫిరాయిస్తున్నారు. నిన్నటి దాకా చెడ్డ తిట్టిన పార్టీలోకే ప్రజలు ఏమనుకుంటారోననే వెరపు, జంకు లేకుండా తమ మందీమార్బాలంతో అట్టహాసంగా, బాజాబజంత్రీలతో పార్టీలు ఫిరాయిస్తున్నారు. అలాగే ఇతర పార్టీలు కూడా 'నవ్విపోదురుగాక నాకేమి సిగ్గు' అన్నట్లుగా వారికి స్వాగత, సత్కార్యాలు చేసి తమ పార్టీ కండువాలు కప్పుతున్నారు. పైగా చాటుమాటుగా కాకుండా బాజాప్తా బహిరంగ సభలుఏర్పాటు చేసి, తమ అనుచరులతో సహా మరీ పార్టీలు ఫిరాయిస్తున్నారు. ఈ నాయకుల గుణగణాలతో, గత చరిత్రకు అంత ప్రాధాన్యత లేదు.



వారు వచ్చిందే చాలు అన్నట్లు మరోపార్టీ వారిని తమలో కలిపేసుకుని పార్టీ పదవులు కట్టబెడుతున్నారు. ఒకప్పుడు ఏ పార్టీ అయినా, తమ పార్టీ సీనియర్ నాయకులతో చర్చించి, అభ్యర్థుల ఎంపిక కమిటీతో పలు విధాలు ఆలోచించి అధిష్టాన వర్గం నిర్ణయించేది. వారి సలహా, సూచనల మేరకు పార్టీ టికెట్ల పంపిణీ జరిగేది. ఇప్పుడు పరిస్థితులు మారాయి. ఎన్నికల వ్యూహరచన అంతా సాంకేతిక నిపుణులతో కూడిన ఎన్నికల కన్సల్‌టెన్సీలు చేస్తాయి. ఇటీవలే రంగప్రవేశం చేశాయి. ఈ సంస్థలకు పార్టీ పెద్దలు కోట్ల రూపాయల ఫీజులు చెల్లించి వారు చెప్పే సలహాలు పాటిస్తే చాలు. వారే నియోజకవర్గాలను శాస్త్రీయంగా అధ్యయనం చేసి గెలుపు గుర్రాలను నిర్ణయిస్తారు. ఈ కన్సల్‌టెన్సీలు చాలా ఖరీదైనవి. వీరి సలహాలను కేంద్రంలోని పార్టీ అధిష్టానం ఒప్పుకొని తీరాలి. లేకపోతే ఎప్పుడైనా వారు ఒప్పంద కాంట్రాక్టును రద్దు చేసుకుంటారు. వారు తమ సాంకేతిక నిపుణులతో సిబ్బందితో నియోజకవర్గాలను పోలింగ్ బూత్‌వైజ్‌గా విభజించుకొని, జల్లెడ పడతారు. వారు ఎన్నికల సర్వేలు చేయడంలో, సమస్యల అధ్యయనంలో శిక్షణ పొందిన నిపుణులు. వారు నియోజకవర్గంలో మొత్తం విస్తీర్ణంలో జనాభా స్త్రీ, పురుషులు, కులాలు, మతాలు, వర్గాలు టికెట్ ఆశించేవారు, గ్రూపు తగాదాలు, పార్టీలో అసంతృప్తులు వారి ఆర్థిక స్థితిగతులు, అనుకూల ప్రతికూల అంశాలు మొదలైన అన్ని విషయాలను స్పష్టంగా, క్షుణ్ణంగా, శాస్త్రీయంగా సర్వేలు నిర్వహించి ప్రతి చిన్న విషయాన్ని లోతుగా అధ్యయనం చేసి నియోజకవర్గాల వారిగా గెలవగల అభ్యర్థుల లిస్టును, పార్టీ అధిష్టానవర్గానికి లిఖిత రూపంలో, పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తగిన విశ్లేషణలతో, గణాంకాల ఆధారాలతో గ్రూపులతో నిష్పాక్షిక నివేదిక తయారు చేసి ఇస్తారు. వారి సలహాలను పాటించిన పార్టీలు కేంద్రంలోనూ, రాష్ట్రాల్లోనూ గతంలో అధికారంలోకి వచ్చాయి. అందుకే ప్రశాంత్‌భూషన్ వంటి కన్సల్‌టెన్సీలకు ప్రాముఖ్యత, విశ్వసనీయత పెరిగాయి. వీరి సలహాలు, సూచనలు పార్టీ అధిష్టానం ఎంతమేరకు పాటిస్తాయి అనేది వారి ఇష్టం. ఇప్పుడు ఎన్నికలు చాలా ఖరీదైనవి. కోట్లు ఖర్చు పెట్టగలిగినవారే ఎన్నికల బరిలోకి దిగాలి. సిద్ధాంతాలు, విలువలుహుళక్కి వారికి అధికారం చేపట్టడమే అంతిమ లక్ష్యం. అభ్యర్థులు ఎంతగా దిగజారి, ఎన్ని బండబూతులు తిట్టగలిగితే సమాజంలో వారికి అంత పాపులారిటీ పెరుగుతుంది. ఈ రోజుల్లో ప్రచార, ప్రసార సాధనాలు, సోషల్ మీడియా గ్రూపులు అన్నీ తమ విశ్వసనీయతను కోల్పోయాయి. అవి కారుకూతలను యధాశక్తి ప్రచారం చేసి వాటిని వ్యాపార సరుకుగా అమ్ముకుంటున్నాయి. ఈ రోజుల్లో ప్రతి రాజకీయ పార్టీకి సొంత మీడియా సంస్థలు ఉన్నాయి. అవి అందించే సమాచారం ఆడియో, విడియోలు 90 శాతం బూటకం అని సామాన్య ప్రజలకు కూడా తెలుసు. ఫేక్‌న్యూస్, పేయిడ్ న్యూస్‌ను ప్రజలు గుర్తిస్తున్నారు. వాటిని ఆస్వాదిస్తున్నారు కూడా. టీవీల్లో రాజకీయ విశ్లేషకులు ముఖం చూడగానే ఆయన ఏ పార్టీకి కొమ్ముకాస్తున్నాడో, ఏం మాట్లాడతాడో ముందుగానే ప్రజలు అంచనా వేస్తున్నారు. టివీ చర్చల్లో పాల్గొనే రొటీన్ ఆస్థాన విద్వాంసులు విశ్లేషణలు వెగటు పుట్టిస్తున్నాయి. వారు ఎన్నడూ నిజాలు మాట్లాడరనీ, నిష్పాక్షికత పాటించరనీ ప్రజలు ముందుగానే నిర్ణయానికి వచ్చేశారు. ప్రస్తుతం మనదేశంలో రాజకీయ ముఖచిత్రం ఇలా ఉంది. భవిష్యత్తులో ఏమి కానుందో? ●

# పొత్తుల పంచాయతీ తెగేనా?

బొల్లం సునీల్ కుమార్

వచ్చే 2024 సార్వత్రిక లోక్‌సభ ఎన్నికలలో భారతీయ జనతాపార్టీ హ్యాట్రిక్ కొట్టకుండా నరేంద్ర మోడీని ప్రధాని కాకుండా నిలువరించడానికి దేశంలోని 26 పార్టీలు కలిసి ఇండియా ( ఇండియన్ నేషనల్ డెవలప్మెంట్ ఇంక్లూజివ్ అలియన్స్)గా జతకట్టాయి. భారత్ జోడోయాత్రతో నూతన ఉత్సాహంతో ఉండడమే కాకుండా ఇటీవల కర్ణాటకలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో సాధించిన విజయంతో మంచి ఊపు మీద ఉన్న కాంగ్రెస్ విపక్షాలన్నింటిని ఏకతాటిపై తెచ్చి జతకట్టే ప్రయత్నంలో కొంతవరకు సఫలీకృతమైందని అనొచ్చు. ఇండియా 26 జాతీయ, ప్రాంతీయ పార్టీల కలయిక ఏర్పడ్డ కూటమి మంచి రాజకీయ దురందరుల నేతృత్వంలో ప్రస్తుతానికి బలంగా కనబడుతుంది. ప్రస్తుతం ఈ కూటమి లోక్‌సభలో 143 సీట్లు కలిగి ఉంది. అలాగే రాజ్యసభలో 245 సీట్లకుగాను 98 సీట్లు కలిగి ఉంది. దేశం మొత్తంలోని 4036 అసెంబ్లీ స్థానాలకు గాను 1934 చోట్ల ప్రాతినిధ్యం వహిస్తుంది. దేశంలోని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 11 చోట్ల అధికారంలో ఉంది. ఇక ప్రాంతాల వారీగా బలాలను బేరీజు వేసుకుంటే దక్షిణాదిన కేరళలో ముఖ్యమంత్రి పినరయ్ విజయ్ నేతృత్వంలోని ఎల్‌డిఎఫ్ కూటమి అలాగే కాంగ్రెస్ నేతృత్వంలోని మరో కూటమి యుడిఎఫ్ కూడా బలంగా ఉంది. తమిళనాడులోని స్టాలిన్ ప్రభుత్వం డిఎంకె 34 పార్లమెంటు స్థానాలను 24 లోక్‌సభ, 10 మంది రాజ్యసభ సభ్యులను కలిగి ఉంది. వైకోకు చెందిన ఎండిఎంకే కూడా మద్దతుగా ఉంది. కర్ణాటకలో కూడా కాంగ్రెస్ పార్టీయే ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించింది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్‌లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణలో ముఖ్యమంత్రి కెసిఆర్ తెరాసను బారాసగా మార్చి దేశ రాజకీయాల్లో అడుగు పెట్టాలని చూస్తున్నా ప్రస్తుతానికి దక్షిణాదిలో ఇండియాకు సానుకూలంగానే ఉంది. ఇక ఉత్తరాది విషయానికి వస్తే ఇండియా కూటమికి పురుడు పోసి పేరు పెట్టిన మమత దీదీ తృణమూల్ కాంగ్రెస్ బెంగాల్‌లో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించి తన పట్టును కొనసాగిస్తుంది. అలాగే అక్కడ




సుదీర్ఘకాలం పాలించిన కమ్యూనిస్టు పార్టీ కూడా కూటమిలో భాగస్వామిగానే ఉండడం కలిసి వచ్చే అంశం. ఇక ఇండియా మొదటి సమావేశానికి వేదికైన బీహార్ విషయానికి వస్తే అప్రతిహతంగా విజయయాత్రను కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి నితీష్ కుమార్ జెడిపార్టీ లాలూ ప్రసాద్ యాదవ్, ఆయన కుమారుడు తేజస్వి యాదవ్ నేతృత్వంలోని ఆర్జెడిలు బలంగా ఉన్నాయి. మహారాష్ట్రలో శరత్‌పవార్, ఎన్‌సిపి పార్టీ, ఉద్ధవ్ థాక్రేకు చెందిన శివసేన పార్టీలు జట్టుకట్టాయి. దేశ రాజకీయాల్లో పెనుమార్పులకు శ్రీకారం చుట్టిన కేజ్రీవాల్ హయాంలోని ఆమ్ ఆద్మీపార్టీ ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాల్లో బలీయశక్తిగా ఎదిగింది. అలాగే ఉత్తరప్రదేశ్‌లో అఖిలేష్ ఎస్పీ పార్టీ జమ్మూకాశ్మీర్‌లో ఫారుక్ అబ్దుల్లా, ముక్తి మహబూబ్ పార్టీలు కూటమికి ఊపిరి అందిస్తున్నారు. ఇండియా కూటమి మొత్తంగా చూస్తే బలంగా కనబడుతున్నప్పటికీ మెజార్టీ రాష్ట్రాలలో కూటమిలోని పార్టీలు గత ఎన్నికల్లో ప్రధాన పక్షాలుగా పోటీపడ్డాయి.బీహార్‌లో నితీష్ కుమార్, లాలూ తనయుడు తేజస్వి యాదవ్ నువ్వా నేనా అన్నట్టు మాటల యుద్ధంతో తలపడ్డారు. అలాగే పంజాబ్‌లో ఆమ్ ఆద్మీపార్టీ కాంగ్రెస్‌లు కుస్తీపడ్డాయి. ఇలా చాలా రాష్ట్రాల్లో హోరాహోరీగా తలపడ్డాయి. రాష్ట్రాలలో ఆయా పార్టీలు బలమైనవిగా ఉన్నాయి. ఇక్కడే అసలైన సమస్య ఉత్పన్నమవుతున్నది. రాజకీయాలలో శాశ్వత శతృత్వం శాశ్వత మితృత్వం ఉండవు అనేది నానుడి. కానీ క్షేత్రస్థాయిలో విరోధి పార్టీ కార్యకర్తలతో ఒక్కసారిగా మిత్రుత్వం, సీట్ల పంపిణీ విషయంలో కూడా పేచీలు వచ్చే అవకాశం మెండుగా కనబడుతున్నది. ఇండియా కూటమికి వెన్నుముక ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ. కానీ ఆ పార్టీ ప్రస్తుత అధ్యక్షుడు మల్లిఖార్జున ఖార్గే. తాము అధ్యక్ష పదవికి, ప్రధాని పీఠానికి రేసులో లేమని ముందుగానే అస్త్ర సన్యాసం చేశారు. ఇక మిగిలిన వారిలో తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బలమైన అభ్యర్థిగా కనబడుతున్నప్పటికీ ఆమె అభ్యర్థిత్వాన్ని మిగిలిన పార్టీలు, ప్రధాని రేసులో తానుకూడా ఉన్నాను అంటున్నబీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ సమర్థిస్తారా? అలాగే మేధావి వర్గంలో మంచి పేరును సంపాదించుకున్న ఆమ్ ఆద్మీపార్టీ అధినేత కేజ్రీవాల్ వైపు మొగ్గు చూపుతారా లేక అన్ని పార్టీల సమన్వయంతో కాంగ్రెస్ అధ్యక్షులు దళిత సామాజిక వర్గానికి చెందిన మల్లిఖార్జున ఖార్గేనే ఎన్నుకొంటారా అనేది ముంబైలో జరిగే కూటమి మూడవ సమావేశం వరకు వేచి చూడాల్సిందే. ●

# మణిపూర్‌లో మంటలు చల్లారేదెలా?

డా.బుర్ర మధుసూదన్ రెడ్డి

ఈశాన్య భారతంలోని మణిపూర్ రాష్ట్రం జనాభా 3.22 మిలియన్ల వరకు ఉంటుంది. ఈ రాష్ట్రంలోయ ప్రాంతంలో మెజారిటీ మైతీ హిందువులు, మైనారిటీలో కుకీలతో పాటు 30కిపైగా ఇతర గిరిజన తెగలు జీవనం గడుపుతున్నారు. గిరిజన తెగలు, లోయలోని మైతీలకు సంబంధించిన మిలిటెంట్‌గ్రూపుల మధ్య 1947 పూర్వం నుంచే తరుచుగా అనేక జాతి సంఘర్షణలు జరగడం, తాత్కాలికంగా సమసిపోవడం చూస్తున్నాం. దాదాపు 60 శాతం మైతీ మెజారిటీ కలిగిన మణిపూర్‌రాష్ట్రంలో మైతీల చేతిలో పాలనాపగ్గాలు కొనసాగుతుండడం, అల్పసంఖ్య 'కూకీ, నాగా, జో' (40 శాతం) ఇతర గిరిజనులకు ప్రభుత్వంలో సరైన ప్రాతినిధ్యం లేకపోవడంతో రెండు జాతుల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గున మండుతున్నది. కుకీ మెజారిటీగా ఉన్న కొండ ప్రాంతంలో మైతీ వర్గం కుటుంబాలను, అదే విధంగా మెజారిటీ మైతీలు ఉన్న లోయ ప్రాంతంలో కుకీలను నిర్దాక్షిణ్యంగా కాల్చివేయడం, ప్రజలను హింసించడం, ఇండ్లు తగలబెట్టడం, మహిళల్ని వివస్త్రల్ని చేయడం, మానభంగాలకు కూడా వెనుకాడకపోవడం లాంటి దుర్ఘటనలు జరుగుతున్నాయి. మైతీ వర్గానికి చెందిన మణిపూర్ ముఖ్యమంత్రి ఎన్. బిరేంద్రసింగ్ నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఈ ఘర్షణలను అదుపు చేసే ప్రయత్నాల్లో పూర్తిగా విఫలమయిందని పలువురు వాపోతున్నారు. గత మూడు నెలలుగా వర్గ విద్వేషాలతో మణిపూర్ పెను మంటల్లో కుతకుత ఉడుకుతోంది. పోలీసు స్టేషన్లు, పోలీసు దళాల క్యాంపుల నుంచి వేల సంఖ్యలో అత్యాధునిక ఆయుధాలను లాక్కెళ్లి వైరివర్గాలను కాల్చివేయడం, గృహదహనాలు, హత్యలు, అత్యాచారాలు, జుగుప్సాకర నేరాలు, మహిళలపై లైంగిక వేధింపులు యధేచ్ఛగా చేసే దుస్థితికి చేరడం అత్యంత హేయనీయం. కడు విచాకరం. అల్లరి మూకలపై ఉక్కుపాదం మోపడంలో ప్రభుత్వయంత్రాంగం, కేంద్ర సాయుధ బలగాలు కూడా విఫలం కావడంతో నేటికీ దారుణ దాడులు నిరాటంకంగా కొనసాగుతూనే ఉన్నాయి. ప్రభుత్వం తమపై సవతితల్లి ప్రేమను కుమ్మరిస్తున్నదని, అటవీ రక్షిత ప్రాంతాల్లో ఆక్రమణల తొలగింపుపై కుకీ వర్గీయులు గతం నుంచే నిరసన గళాలు వినిపించడం మనకుతెలుసు. ఈ సమయంలో సంకుచిత ప్రయోజనాలను మణిపూర్‌లోని అసాంఘిక శక్తులు మానవత్వానికి మంటలు పెడుతున్నారు. ప్రభుత్వాలు, బాధ్యత గల పౌర సంఘాలు ఇరుపక్షాల మధ్య నిలిచి ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని చూపని యెడల మణిపూర్ ఘటనలు ఇతర రాష్ట్రాలకు కూడా పాకడానికి ఎంతోదూరం లేదనే హెచ్చరికలు కూడా వింటున్నాం. ఇటీవల స్థానిక కోర్టు మైతీలకు షెడ్యూల్డ్ కాస్ట్ హోదా అనుమతించడంతో మైనారిటీ కుకీలు అగ్గి మీద గుగ్గిలం అయ్యారు. తమ కొండప్రాంతంలో మైతీలు భూములను కొనుగోలు చేయడం, కొంత ప్రాంత ఖనిజ సంపదపై కన్నేయడం, ఉద్యోగాలను కొల్లగొట్టి తమ ఉనికికే ప్రమాదకరంగా మారవచ్చని భావించి ఆ కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఘర్షణలు ప్రారంభించారు.



ఈ కోర్టు తీర్పుతో కుకీల ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో రిజర్వేషన్లు భూములను మైతీలు లాక్కుంటారని కుకీలు భావించడంతో జాతిపోరు తీవ్రస్థాయిలో సాగుతున్నది. 03మే 2023న ప్రారంభమైన ప్రస్తుత పోరు గత మూడు నెలలుగా భీకర యుద్ధంలా తలపిస్తున్నది. మెజారిటీ మైతీ పక్షాలు కుకీ తెగలను తీవ్రవాదులుగా భావించి వారి ప్రార్థనాస్థలాలను ధ్వంసం చేశారని కుకీలు ఆరోపిస్తున్నారు. ఇటీవల సుప్రీంకోర్టు చొరవ తీసుకొని రాష్ట్ర కోర్టు ఇచ్చిన రిజర్వేషన్ తీర్పుకు స్టేఇచ్చినప్పటికీ పరిస్థితులు అదుపులోకి రాకపోగా మరింత భీకరంగా కొనసాగడం కొంత భయాన్ని కలిగిస్తున్నది. కుకీ గిరిజన గ్రామాలకు నిప్పంటించడం, వేలమంది కుకీలను హింసించడంతో కుకీలు కూడా ప్రతిఘటిస్తూ హింసాత్మక ఘటనలకు పూనుకోవడంతో ఇరుపక్షాలకు చెందిన 140 మంది అమాయక ప్రజలు మరణించడం, వేలమంది గాయపడడం, కొన్ని మానభంగ కేసులు నమోదుకావడం లాంటి భయానక, అవమానకర పరిస్థితుల్లో తమ ఆవాసాలు వదిలి 60వేల మందిప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని సురక్షిత ప్రాంతాలకు వలస పరుగులు తీస్తున్నారు. నేటికీ మణిపూర్‌లో ఇంటర్నెట్ సౌకర్యాలను నిలిపివేత కొనసాగుతున్నది. కుకీవర్గ ఇద్దరు మహిళల్ని వివస్త్రలను చేసి హింసిస్తూ నడిరోడ్డు, పొలాల్లో నగ్నంగా నడిపించడమే కాకుండా సామూహిక మానభంగాలు చేశారని కాంగ్‌పోక్సి జిల్లాలో 04 మే 2023 జరిగిన దుర్ఘటన నాటి వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. దీంతో మణిపూర్ మంటలకు ఆజ్యం పోసినట్లయింది. మైతీ వర్గీయులు దాడులతో తాము అభద్రతకు లోనవుతున్నామని, తమకు ప్రత్యేక రాష్ట్రం లేదా పాలన కావాలని, తమకు పూర్తిగా న్యాయం జరగాలంటే కుకీలకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని కుకీవర్గీయులు భీష్మించుకొని పోరాడుతున్నారు. కేంద్రంలో,రాష్ట్రంలో బిజెపి సర్కార్లు ఉండడంతో ఆ పార్టీ డబుల్ ఇంజన్ ప్రభుత్వాల మీద బాధ్యత ఎక్కువగా ఉందని, ఇటీవల హోంశాఖా మంత్రి అమిత్‌షా మణిపూర్ పర్యటన చేసి గవర్నర్ నేతృత్వంలో శాంతికమిటీని ఏర్పాటు చేసి చర్చలు జరిపినా పరిస్థితుల్లో ఏ మార్పురాకపోవడం, ప్రధాని ఈ పోరు పట్ల ఇప్పటివరకు మాట్లాడకపోవడం విమర్శలకు తావిస్తున్నది. మహిళల సామూహిక మానభంగాల ఘటనకు స్పందించిన ప్రధాని ఈ ఘటనకు కారణమైన వారిని వదిలేదిలేదని విశ్వాసం ప్రకటించడం చూశాం. ఈ అమానవీయ ఘటనలకు స్పందించిన సుప్రీం కోర్టు నేటి హింసాత్మక పరిస్థితులను అదుపులోకి తీసుకురావడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని హెచ్చరికలు చేయడం వరకు పరిస్థితులు దిగజారడం విచారకరం. సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా స్పందించి పాలకుల అలసత్వాన్ని ఎండగడితే ప్రత్యేక దర్యాప్తునకు ఆలోచిస్తున్నామని తెల పడం నేటి దుర్భరపరిస్థితులకు అద్దంపడుతున్నది. పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానం పెట్టేవరకు మణిపూర్ పరిస్థితులు దిగజారడం సమైక్య భారతావనికి మంచిదికాదు. రాజకీయ పార్టీలకు ఓటు బ్యాంకు గెలవడం కావాలి. సమస్య పరిష్కారం కాదు. ఒకరిమీద మరొకరు బురదజల్లుకోవడం, వర్గాల వారీగా ప్రజలను విభజించడం అనాదిగా జరుగుతూనే ఉంది. నేడు వదంతుల వ్యాప్తిని అరికట్టాలనే నెపంతో అంతర్జాల సేవలను నిషేధించడం కూడా సమస్యకు శాశ్వత పరిష్కారం కాదని, చర్చలకు ద్వారాలు తెరిచే ప్రయత్నాలు చేయడమే సంక్షోభానికి చికిత్స అని పాలకులు నమ్మాలి. ఓటు రాజకీయాలతో ప్రజల ప్రాణాలను తాకట్టు పెట్టడం ఖండనీయం. ప్రత్యేక పాలనకు కుకీలు పట్టుబడటం, మైతీలు మణిపూర్ సమగ్రత పాటలు పాడటంతో చర్చలు ఒక కొలిక్కి వచ్చేలా కనిపించడం లేదు. ●

# టోల్‌ప్లాజాల వద్ద ఇక ఆగక్కర్లేదు

## కేంద్ర రహదారుల శాఖ సహాయ మంత్రి వికెసింగ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** దేశంలోని జాతీయ రహదారులపై టోల్‌ప్లాజాల వద్ద వాహనదారులు ఆగనవసరంలేకుండా త్వరలో కొత్త టోల్ వ్యవస్థను అమలు చేయనున్నట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. అధునాతన సాంకేతికతతో కూడిన ఈ వ్యవస్థ అమల్లోకి వస్తే ప్రయాణికులు ఇకపై టోల్ ప్లాజాల వద్ద అరనిమిషం కూడా వేచి ఉండాల్సిన అవసరం ఉండదని కేంద్ర ఉపరితల రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ సహాయమంత్రి వికెసింగ్ తెలిపారు. బుధవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు.



ప్రస్తుతం ఉన్న ఫాస్టాగ్ సిస్టమ్ స్థానంలో అడ్డంకుల్లేని టోల్ వ్యవస్థ లేదా ఓపెన్ టోల్ సిస్టమ్ అమలుకు సంబంధించిన ట్రయల్స్ కొనసాగుతున్నాయన్న ఆయన ఇది విజయవంతం కాగానే అమల్లోకి తీసుకురానున్నట్లు చెప్పారు. ఈ నూతన వ్యవస్థ ద్వారా సామర్థ్యం మెరుగుపడటంతో పాటు ప్రయాణ సమయం తగ్గుతుందన్నారు. అలాగే కి.మీల ఆధారంగా చెల్లింపులు చేయవచ్చని తెలిపారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఫాస్టాగ్ వ్యవస్థతో టోల్ ప్లాజాల వద్ద వేచి ఉండే సమయాన్ని 47 సెకన్లకు తగ్గించగలిగామని ఆ సమయాన్ని 30 సెకన్ల కంటే తక్కువకు తగ్గించడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. ఉపగ్రహ, కెమెరాలు వంటి సాంకేతికతల ఆధారితంగా పనిచేసే ఈ నూతన టోల్ వ్యవస్థను ప్రస్తుతం ఢిల్లీ , మేరఠ్ ఎక్స్‌ప్రెస్‌వేలో పైలట్ ప్రాజెక్టు కింద పరీక్షిస్తున్నట్లు చెప్పారు. జాతీయరహదారిపైకి ప్రవేశించినపుడు టోల్ ప్లాజా వద్ద వాహన రిజిస్ట్రేషన్ ప్లేట్‌ను కెమెరా స్కాన్‌చేసి డేటాను క్రోడీకరిస్తుంది. ప్రయాణించిన కిలోమీటర్లకు ఛార్జీలు విధిస్తుంది. టెలికాంతో పాటు అన్ని రంగాలలో ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న కృషి ఫలితంగానే ఇలాంటి పురోగతి సాధ్యమవుతోంది. టెలికమ్యూనికేషన్స్ రంగం అన్ని ఇతర రంగాలతో అనుసంధానమై ఉంది అని మంత్రి తెలిపారు. మరోవైపు ఈ ఏడాది మార్చిలో ఢిల్లీలో సిసిఐ ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో కేంద్ర రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ ఇదే అంశంపై మాట్లాడిన విషయం తెలిసిందే. జాతీయ రహదారులపై టోల్ ఫీజు వసూలుకు జిపిఎస్ ఆధారిత వ్యవస్థను ఆరు మాసాల్లో తీసుకొస్తామని ప్రకటించారు. ప్రస్తుతం ఉన్న టోల్ ప్లాజాల స్థానే వీటిని ఏర్పాటు చేస్తామన్న ఆయన వీటివల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడంతో పాటు, ప్రయాణించిన దూరానికే ఫీజు వసూలు చేయడం వీలుపడుతుందన్నారు.

# మహిళా సాధికారతతోనే ప్రపంచ ఆర్థిక సమృద్ధి

## జి20 సదస్సులో మోడీ వర్చువల్‌ప్రసంగం



**న్యూఢిల్లీ,ఆగస్టు 2:** మహిళలు సుసంపన్నం అయినపుడే ప్రపంచం ఆర్థిక సమృద్ధి సాధిస్తుందని మహిళల ఆర్థిక సాధికారత అభివృద్ధికి ఊతంగా నిలుస్తుందని ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు. వారు మరింతగా విద్యావంతులయితే అభిప్రపంచం మరింత పురోగమించేందుకు దోహదంచేస్తుందని, మహిళల నాయకత్వం సమాజంలోని అన్ని వర్గాలను కలుపుకుని ముందుకు పోవడాన్ని ప్రోత్సహిస్తుందని ప్రధాని పేర్కొన్నారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జి20 మంత్రుల స్థాయి సమావేశంలో మహిళల సాధికారత కల్పనకున్న అంశంపై జరిగిన సదస్సులో ప్రధాని వర్చువల్‌గా ప్రసంగించారు. మహిళల వెల్లడించే అభిప్రాయాలు ఒక స్పష్టమైన మార్పునకు స్ఫూర్తినిస్తాయన్నారు. మహిళల సాధికారత కల్పనకు అన్నింటికంటేప్రభావంతం అయినటువంటి మార్గం ఏదంటే అది మహిళ నాయకత్వంలో అభివృద్ధిని సాధించాలి అనే విధానమేనని భారత్ స్పష్టంచేసింది. ఇందులోభాగంగానే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్వయంగా ప్రేరణిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యం పుట్టినిల్లు అయినటువంటి ఈదేశంలో ఓటుహక్కు ఆదినుంచి రాజ్యాంగం మహిళలుసహా పౌరులందరికీ సమానంగా అందిస్తోందన్నారు. అలాగే ఎన్నికల్లో పోటీచేసే హక్కును కూడా సమానత్వప్రాతిపదికన మహిళలకు అందుతున్నదని ప్రధాని పేర్కొన్నారు. ఎన్నికైన మహిళాప్రతినిధులు ఆర్థిక పరివర్తనకు పర్యావరణ సంబంధిత పరివర్తనకు సామాజిక పరివర్తనకు కీలకమైన ప్రతినిధులుగా ఉన్నారన్నారు. గ్రామ ప్రాంతాల స్థానిక సంస్థల్లో ఎన్నికైన ప్రతినిధులలో 46శాతం మంది ప్రతినిధులు మహిళలే ఉన్నారని మోదీ గుర్తుచేసారు. వారి సంఖ్య ప్రస్తుతం 1.4 మిలియన్లుగా ఉంటున్నారు. స్వయం సహాయకబృందాల్లో మహిళలకు ప్రేరణ అందించేవ్యక్తి ఏర్పడింది, ఒకశక్తివంతమైన వ్యవస్థగా మారుతున్నదన్నారు. కరోనా మహమ్మారి కాలంలో ప్రభుత్వ వ్యవస్థలకు వెన్నుదన్నుగా పనిచేసాయని ప్రధాని కొనియాడారు. మాస్కులు, శానిటైజర్ తయారీ, వైరస్ కట్టడికి అవసరమైన ప్రతిచర్యలోను మహిళల భాగస్వామ్యమున్నాయని కొనియాడారు. ప్రధానమంత్రి ముద్రయోజనలో సూక్ష్మస్థాయి యూనిట్లకు సాయపడటం కోసం ఒక మిలియన్ రూపాయలవరకూ సుమారు 70శాతం రుణాలను మహిళలకు మంజూరుచేయడం జరిగిందన్నారు. స్టాండప్ ఇండియా లబ్దిదారుల్లో 80శాతంమంది లబ్దిదారులు మహిళలేనని, గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుల కోసం బ్యాంకులనుంచి రుణాలు పొందారని మోదీ వివరించారు. గ్రామీణ ప్రాంత మహిళలకు ఉజ్వలయోజన కింద కోటి కనెక్షన్లు పంపిణీ అయ్యాయని, 2014నుంచి ఐటిఐల్లోని సాంకేతిక విద్య విభాగంలో మహిళల సంఖ్య రెట్టింపు అయిందని,ఇ విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక విజ్ఞానం, ఇంజనీరింగ్; గణితం పట్టభద్రుల్లో దేశంలో 43శాతంమంది మహిళలేనని గుర్తుచేసారు. చంద్రయాన్, గగన్‌యాన్, మిషన్‌మార్స్‌లవంటిప్రతిష్టాత్మక కార్యాచరణల వెనుక కూడా మహిళల శ్రమ ఉన్నదన్నారు. పౌరవిమానయానరంగంలో మహిళాపైలెట్లు పెరిగారని, వాయుసేనలో యుద్ధవిమానాలనుసైతం నడుపుతున్నట్లు ఆయన గుర్తుచేసారు. సాయుధ బలగాలన్నింటిలో మహిళా అధికారులు నిర్వహణ భూమికలను ఇద్దామని వారిని యుద్ధరంగాల్లో మోహరించడం కూడా జరుగుతోందని మోదీ చెప్పారు. పాడి రంగంలో ఒక్క గుజరాత్‌లోనే 3.6 మిలియన్ల మందివరకూ ఉన్నారన్నారు. భారత్‌లోని సుమారు 15శాతం యూనికార్న్ స్టార్టప్‌ల్లో కనీసం ఒక మహిళ వ్యవస్థాపకురాలిగా ఉన్నారని మోదీ ప్రకటించారు. మహిళల నేతృత్వంలోని యూనికార్న్‌ల ఉమ్మడి విలువలు 40 బిలియన్ డాలర్లకుపైబడింది, మహిళలకు ప్రపంచ ఐదో నిదర్శనమన్నారు. మహిళల్లో డిజిటల్ అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యతను వృద్ధిచేయడంకోసం టెక్ ఈక్విటీ ప్లాట్‌ఫార్మ్‌ను ప్రారంభించడంపట్ల సంతోషం వ్యక్తంచేసారు. జి20కి భారత్ అధ్యక్షత వహిస్తున్న ప్రస్తుత తరుణంలో మహిళలకు సాధికారత కల్పన అంశంపై కొత్తవర్కింగ్‌గ్రూప్ ఏర్పాటుచేసే సన్నాహాలుచేస్తున్నట్లు మోదీ వివరించారు.



ఢిల్లీలో టమాటా

# ధరల మంటలు

## కిలో రూ.259కి విక్రయం

**న్యూఢిల్లీ,ఆగస్టు 2:** దేశరాజధాని ఢిల్లీలో టమాటా ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. మదర్‌డైరీ అధ్వర్యంలో టమోటాలను కిలో ఒక్కింటికి 259 రూపాయలకు విక్రయిస్తున్నారు. సఫల్ రిటైల్ స్టోర్లలో కూడా ఇవేధరలు కొనసాగాయి. నెలరోజులనుంచి టమోటాధరలకు రెక్కలు వచ్చినసంగతి తెలిసిందే. ఒకప్పుడు ధరలు లేక రోడ్లపైనే పారబోసిన సందర్భాల నుంచి ఇపుడు టమోటాలను అత్యంత భద్రపరుచుకునే పరిస్థితి వచ్చింది. కేంద్రప్రభుత్వం జోక్యంతో టమోటాధరలను సబ్సిడీ రేట్లకు విక్రయించారు. తగ్గినట్లే తగ్గి మళ్లీ ధరలు పుంజుకున్నాయి. వినియోగవ్యవహారాల మంత్రిత్వశాఖ గణాంకాలప్రకారం టమోటా రిటైల్‌ధరలు బుధవారం 203 నుంచి ప్రారంభం అయ్యాయి. మదర్‌డైరీకి చెందిన సఫల్ రిటైల్ స్టోర్లలో ఈ ధరలు కిలోకు 259రూపాయలుగా కొనసాగినట్లు తేలింది. దక్షిణాది రాష్ట్రాల్లో వర్షాలు, వరదలకు పంట దెబ్బతినడంతో ఉన్న పంటను ఇతర రాష్ట్రాలకు ఎగుమతులు చేస్తుండటంతో సరఫరా కొరత ఏర్పడి డిమాండ్ గణనీయంగా పెరిగింది. కొత్తపంట వచ్చేంత వరకూ ఇదే పరిస్థితి కొనసాగుతుందని అంచనా. ఆజాద్‌పూర్ మండికి కొత్త పంట తక్కువగా మాత్రమే వస్తోంది. ఢిల్లీ నగరానికి మొత్తంగా ఆజాద్‌పూర్‌మండి నుంచే టమోటాలు సరఫరా అవుతాయి. సరఫరా కొరత కారణంగానే ధరలు మరింతగాపెరిగినట్లు మదర్‌డైయిరీ ప్రతినిధి వివరించారు. ఆజాద్‌పూర్‌మండిలో టోకుధరలు పరిశీలిస్తే కిలో ఒక్కింటికి 170 నుంచి 220 రూపాయలవరకూ పలికింది.ఆజాద్‌పూర్ టమోటా సంఘం అధ్యక్షుడు అశోక్‌కౌశిక్ మాట్లాడుతూ కొత్తపంట వచ్చినా సరఫరా లేమి తో ధరలు పెరుగుతున్నట్లుచెప్పారు. పంట సాగుచేసే రాష్ట్రాల్లో భారీ వర్షపాతం వల్లనే దిగుబడి నిలించిపోయిందన్నారు. కేవలం 15 శాతం టమోటా మాత్రమే ఆజాద్‌పూర్ మండికి వచ్చిందని ఆరు చిన్నసైజు ట్రక్కుల్లో వచ్చాయని, కర్ణాటక ఆంధ్రప్రదేశ్‌లనుంచి వచ్చినట్లు కౌశిక్ వివరించారు. పరిస్థితి వచ్చే పదిరోజుల్లో కొంత మెరుగవుతుందని ఆకాంక్షించారు.

# వారికి రాళ్లు, సిలిండర్లు ఎక్కడివి?

## 'నూహ్' హింస ముందస్తు ప్రణాళికే!

**గురుగ్రామ్, ఆగస్టు 2:** రెండు వర్గాల మధ్య చెలరేగిన ఘర్షణలో హర్యానాలోని నూహ్ జిల్లాలో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. అక్కడ చెలరేగిన హింసపై రాష్ట్ర హోం మంత్రి అనిల్ విజ్ మీడియాతో మాట్లాడారు. అది ముందస్తు ప్రణాళిక ప్రకారం జరిగిన హింసగా భావిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుత పరిస్థితులు అదుపులో ఉన్నాయి. ఘర్షణలు చెలరేగిన ప్రాంతాల్లో ఎనిమిది సెక్షన్లను విభజించి పోలీసులు పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు. అలాగే సిసిటివి ఫుటేజ్‌లను పరిశీలిస్తున్నాం. ఇప్పటి వరకు 41 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశాం. 116 మంది అనుమానితులను అదుపులోకి తీసుకున్నాం. గురుగ్రామ్, రేవారి, సోహ్నా ప్రాంతాల్లో మరికొందరిని అరెస్టు చేశాం అని చెప్పారు. అలాగే ఈ ఘటనల వెనక ఉన్న సూత్రధారులను గుర్తించేందుకు దర్యాప్తు చేపట్టినట్లు చెప్పారు.



ఈ హింసలో మొదట రాళ్ల దాడి, నిప్పంటించడం కనిపించింది. ఇది అప్పటికప్పుడు జరిగింది కాకపోవచ్చు. శాంతియుత పరిస్థితులను దెబ్బతీసేందుకు ముందస్తు ప్రణాళిక ప్రకారం జరిగినట్లు కనిపిస్తోంది. లేకపోతే ఇళ్ల మేడలపై అన్ని రాళ్లు ఎక్కడి నుంచి వచ్చాయి? సిలిండర్లు ఎక్కడివి? అక్కడ అన్నీ సిద్ధంగా ఉన్నాయి. అందుకే ఇక్కడ చెలరేగిన హింస గంటల వ్యవధిలోనే పలు ప్రాంతాలకు వ్యాపించింది. ఫైరింగ్ కూడా జరిగింది. పోలీసు స్టేషన్‌కు కూడా నిప్పంటించారు. వారికి ఆయుధాలు ఎక్కడి నుంచి వచ్చాయి' అని ప్రశ్నించారు. అలాగే రాష్ట్రంలో ప్రజలందరికీ భద్రత కల్పిస్తామని భరోసా ఇచ్చారు. పొరుగున ఉన్న హర్యానాలో హింస చెలరేగడంతో దేశ రాజధాని ఢిల్లీలోని సున్నిత ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. అదనపు బలగాలను మోహరించారు. నూహ్‌లో జరిగిన ఘర్షణలను వ్యతిరేకిస్తూ కొన్ని వర్గాలు నిరసనకు దిగాయి. ఈ ర్యాలీలు ఢిల్లీ వరకు చేరాయి. ఈ క్రమంలో ఈ ర్యాలీలపై స్టే విధించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఇదిలా ఉండగా, హర్యానాలో చెలరేగిన ఘర్షణలో మృతుల సంఖ్య ఆరుకు చేరిందని తెలిపారు.

# విహార యాత్రలో విషాదం

## నౌకలో అదృశ్యమైన మహిళ మృతి

**సింగపూర్, ఆగస్టు 2:** నడి సముద్రంలో క్రూజ్‌షిప్ నుంచి భారతీయ మహిళ అదృశ్యమైన ఘటన విషాదాంతమైంది. ఆమె మృతి చెందినట్లు కుటుంబసభ్యులు వెల్లడించారు. సిసిటివి దృశ్యాలు పరిశీలించిన అనంతరం వారు ఈ విషయాన్ని సామాజిక మాధ్యమాల్లో తెలియచేశారు. రీటా సహానీ, జాకేశ్ సహానీ భార్యభర్తలు, నాలుగు రోజుల క్రూజ్‌షిప్ విహార యాత్రకు వెళ్లారు. ఇందులో భాగంగా చివరి రోజైన సోమవారం మలేషియాలోని పెనాంగ్ రాష్ట్రం నుంచి సింగపూర్ వస్తుండగా, 70యేళ్ల జాకేశ్ నిద్రలేచే సమయానికి 64 యేళ్ల రీటా గదిలో కనిపించలేదు. దాంతో ఆయన నౌకలోని సిబ్బందికి సమాచారం అందించారు. వారు వెంటనే అప్రమత్తమై తమ ఓవర్‌బోర్డ్ డిటెక్షన్ సిస్టమ్‌ను యాక్టివేట్ చేశారు. నౌక సింగపూర్ జలసంధిలో ప్రయాణిస్తున్న సమయంలో ఏదో సముద్రంలో పడిపోయినట్లు గుర్తించారు. రీటానే జలసంధిలో దూకినట్లు అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనపై రీటా కుమారుడు అపూర్వ సహానీ సామాజిక మాధ్యమాల వేదికగా స్పందించారు. తన తల్లి జాడ గుర్తించేప్రయత్నాల్లో భాగంగా ప్రధానమంత్రి కార్యాలయం, విదేశాంగ శాఖ సహాయాన్ని కోరారు. అనంతరం మరో పోస్టు చేసిన ఆయన, తన తల్లి మరణాన్ని ధృవీకరించారు.' నౌక నిర్వాహకులు మాకు ఫుటేజ్‌ను షేర్ చేశారని చెప్పారు. గాలింపు కూడా జరుగుతోంది. అలాగే ఆ ఫుటేజ్ ద్వారా మా అమ్మ చనిపోయిందని తెలిసింది' అని పేర్కొన్నారు. దీనిపై సింగపూర్‌లోని భారత కార్యాలయం కూడా స్పందించింది. ఈ ఘటనలపై తాము సహానీ కుటుంబం, సింగపూర్ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు.

# హాలీవుడ్ రేంజ్ దొంగతనం

## పట్టపగలే రూ.100 కోట్లకు పైగా సొత్తు చోరీ

**పారిస్, ఆగస్టు 2:** అత్యంత రద్దీగా ఉండే ప్రాంతంలో బాగా ఖరీదైన ఆభరణాలు, విలువైన గడియారాలతో ఉండే దుకాణం. అదే సమయంలో అక్కడికి చేరుకున్న ముగ్గురు దొంగలు పట్టపగలే భారీ లూటీకి పాల్పడ్డారు. ఆయుధాలతో వచ్చి ఆ దుకాణంలో ఉన్న వారిని బెదిరించారు. అనంతరం అక్కడ ఉన్న ఆభరణాలు, వాచ్‌లను తమ బ్యాగుల్లో సర్దుకున్నారు. అనంతరం అక్కడి నుంచి క్షణాల్లో పరారయ్యారు. వాటి విలువ రూ.100 కోట్ల నుంచి రూ.180 కోట్ల వరకు ఉంటుందని అంచనావేస్తున్నారు. ఈ ఘటనతో ఖంగుతిన్న ఆ దుకాణం యజమాని పోలీసులను ఆశ్రయించి జరిగిన విషయం వెల్లడించాడు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటన ఫ్రాన్స్‌లో చోటు చేసుకుంది. ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో సినిమాటిక్ స్టైల్లో ఓ భారీ దోపిడీ ఘటన జరిగింది. విలువైన ఆభరణాలు, విలాసవంతమైన గడియారాలు ఉండే పియాజె దుకాణంలోకి ముగ్గురు దుండగులు ప్రవేశించారు. ఈ లగ్జరీ దుకాణంలోకి వెళ్లిన ముగ్గురు వ్యక్తుల చేతుల్లో ఆయుధాలు ఉన్నాయి. వాటితో అక్కడ ఉన్న సెక్యూరిటీ సిబ్బందితోపాటు లోపల ఉన్న దుకాణ సిబ్బందిని బెదిరించారు. దీంతో వారు వెంట తెచ్చుకున్న బ్యాగుల్లో దుకాణంలోని నగలు, డబ్బు, ఇతర ఖరీదైన వస్తువులను నింపుకుని, అక్కడి నుంచి ఉడాయించారు. అయితే ఈ చోరీ సంఘటనలో దుకాణంలో ఉన్న కస్టమర్లు, సిబ్బందికి ఎలాంటి గాయాలు కాలేదని, పారిస్ పోలీసులు వెల్లడించారు. ఈ పియాజె అనే సంస్థ స్విట్జర్లాండ్‌కు చెందినది. రిచ్‌మాంట్ గ్రూప్‌కు అనుబంధంగా ఉండే ఈ పియాజె సంస్థ విలాసవంతమైన గడియారాలు, ఖరీదైన ఆభరణాలను తయారుచేసి అమ్ముతుంది. ఇందులో ఉండే ఒక్కో గడియారం ఖరీదు కనీసం రూ.9 లక్షల నుంచి రూ.10



లక్షలు ఉంటుందని పోలీసులు వెల్లడించారు. ఈ చోరీకి గురైన పియాజె దుకాణం ఫ్రాన్స్ రాజధాని ప్యారిస్‌లోనే అత్యంత రద్దీ ప్రదేశంగా పేరు గాంచిన రూ డెలా ప్రి అనే ప్రాంతంగా జరిగింది. ఈ రూ డెలా ప్రి అనే ప్రాంతంలో మొత్తం అనేక హై ఎండ్ జ్యువెలరీ దుకాణాలు, హై ఎండ్ వాచ్‌లు విక్రయించే దుకాణాలు ఉంటాయి. ఫేమస్ టూరిస్ట్ ప్రాంతం అయిన వెండోమ్, ఈ రూ డె లా ప్రి అనే ప్రాంతానికి దగ్గర్లోనే ఉంటుంది. అయితే గత ఏప్రిల్‌లోనూ ఇలాంటి భారీ దొంగతనం ఈ ప్రాంతంలో జరిగిందని పోలీసులు తెలిపారు. బైక్‌లపై వచ్చిన ముగ్గురు దుండగులు బల్గరీ స్టోర్‌లోకి దూరి కోట్ల విలువైన వస్తువులను దోచుకుని వెళ్లినట్లు వివరించారు.

# దేశంలో కరోనా తాజా కేసులు - 36

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు2:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 36 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,95, 665కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,62,274మంది కోలుకోగా 1474 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31, 917కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,70,155కి చేరగా, 80,21,524మంది వరకు కోలుకున్నారు. 1,48,556 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,109కి చేరింది.

# మణిపూర్ అమ్మాయిల బాధ్యత నాదే

## కర్ణాటక మంత్రి మంచి మనసు



**బెంగళూరు, ఆగస్టు2:** మణిపూర్ శరణార్థుల విషయంలో కర్ణాటక మంత్రి జమీర్ అహ్మద్ మంచి మనసు చాటుకున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా 29 మంది మణిపూర్ అమ్మాయిల బాధ్యతలను తీసుకుంటున్నట్లు ప్రకటించారు. మణిపూర్ అల్లర్ల కారణంఆనే మణిపూర్ నుంచి చాలా మంది ఇతర రాష్ట్రాలకు తరలివెళ్లారు. ఆ రాష్ట్రం నుంచి కొందరు కర్ణాటక చామరాజ్‌పేట సెయింట్ థెరెస్సా విద్యాసంస్థల్లో ఆశ్రయం పొందుతున్నారు. వాళ్లలో 29 మంది చదువుకునే వయసున్న అమ్మాయిలు ఉన్నారు. ఆగస్టు 1వ తేదీన జమీర్ అహ్మద్ పుట్టినరోజు. ఈ సందర్భంగా ఆయన అక్కడికి వెళ్లారు. ఆ అమ్మాయిలతో మాటామంతీ కలిపిన ఆయన వాళ్ల పరిస్థితికి చలించిపోయారు. తక్షణ సాయంగా రూ.2 లక్షలను ప్రకటించారు. వాళ్ల చదువులు పూర్తి కావాలంటే ఏడేళ్లు పట్టొచ్చు. ఈ ఏడేళ్ల కాలంలో వాళ్లకు అయ్యే ఖర్చంతా నేనే భరిస్తా. వాళ్లు ఇక్కడ ఉన్నంతకాలం సురక్షితంగా ఉండవచ్చు అని ప్రకటించారు. జమీర్ అహ్మద్ నేషనల్ ట్రావెల్స్ భాగస్వామ్య యజమాని. చామరాజ్‌పేట నుంచి వరుసగా అయిదు సార్లు ఎమ్మెల్యేగా నెగ్గారాయన. అందులోమూడుసార్లు జెడిఎస్ నుంచి, రెండుసార్లు కాంగ్రెస్ తరఫు నుంచి నెగ్గారు. ప్రస్తుతం హౌజింగ్, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్నారాయన.



# ఉక్రెయిన్‌లో ఓడరేవు లక్ష్యంగా రష్యా డ్రోన్ల దాడి

**కీవ్, ఆగస్టు 2:** ఉక్రెయిన్‌లోని ఓడ రేవు, ధాన్యం ఎగుమతులు లక్ష్యంగా రష్యా డ్రోన్లతో దాడి చేసింది. బుధవారం ఉదయం ఉక్రెయిన్ తీరప్రాంతంలోని ఒడెసా నగరానికి దక్షిణంగా ఉన్న ఓడ రేవుతోపాటు ధాన్యం నిల్వ కేంద్రాలపై రష్యా డ్రోన్లతో దాడులకు పాల్పడింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని, ధాన్యం నిల్వలు మంటల్లో చిక్కుకున్నట్లు ఆ ప్రాంత గవర్నర్ ఒలేహ్ కీపర్ తెలిపారు. నల్ల సముద్రం మీదుగా అంతర్జాతీయ మార్కెట్‌కు ఆహార ధాన్యాల ఎగుమతుల విషయంలో ఉక్రెయిన్, రష్యాల మధ్య కుదిరిన ఒప్పందం పొడిగింపు నుంచి కొద్ది రోజుల క్రితం రష్యా బయటికొచ్చింది. అప్పటి నుంచి ఉక్రెయిన్‌లోని వ్యవసాయ, మౌలిక వసతులు లక్ష్యంగా రష్యా దాడులను వేగవంతం చేసింది. ఈ క్రమంలోనే తాజా డ్రోన్ దాడి జరిగినట్లు ఉక్రెయిన్ ఆరోపిస్తోంది. బుధవారం ఉదయం నల్ల సముద్రం మీదుగా వచ్చిన డ్రోన్లు డాన్‌బే నది తీరం వెంబడి ఇజ్మాయేల్ వైపు వెళ్లినట్లు ఉక్రెయిన్ మీడియా తెలిపింది. ప్రస్తుతం ఈ ఓడరేవు నుంచే రొమేనియాలోని నల్ల సముద్రం తీరంలో ఉన్న కాన్‌స్టాన్‌టా నగరానికి ఉక్రెయిన్ ధాన్యాన్ని తరలిస్తుంది. రష్యా ధాన్యం ఎగుమతుల ఒప్పందం నుంచి బయటికి వచ్చిన నేపథ్యంలో ధాన్యం రవాణా చేసే పలు విదేశీ ఓడలు ఆదివారం నల్ల సముద్రం గుండా ఇజ్మాయేల్ పోర్టుకు చేరుకున్నాయని ఉక్రెయిన్ మీడియా తెలిపింది. ఈ క్రమంలో రష్యా దాడులు చేసి వాటిని అడ్డుకోవాలని చూస్తుందని ఉక్రెయిన్ ఆరోపించింది. గత కొద్ది రోజులుగా మాస్కోపై ఉక్రెయిన్ డ్రోన్ల దాడులకు పాల్పడుతోంది. ఆదివారం ఉదయం మాస్కో విమానాశ్రయంపై డ్రోన్ల దాడి జరిగింది. ఈ ఘటనలో రెండు ఆఫీస్ టవర్లు దెబ్బతిన్నట్లు రష్యా పేర్కొంది.

# సింగపూర్ మంత్రి జీతం నిలిపివేసిన ప్రధాని లీ

**సింగపూర్,ఆగస్టు 2:** సింగపూర్‌ప్రధాని భారతీయ సంతతికి చెందిన రవాణా మంత్రి ఎస్ ఈశ్వరన్ మంత్రిపదవినుంచి తప్పించారు. అంతేకాకుండా ఆయన జీతాన్ని సైతం నిలిపివేసారు. ఆయనపై అవినీతి కేసులు దర్యాప్తుజరుగుతుండటం, ఆయనన్ను గతనెలలోనే అవినీతికి సంబంధించి అరెస్టుచేయడంతోప్రధాని లీ ఈ చర్యలు తీసుకున్నారు.సింగపూర్‌ను ఇటీవల కుదిపివేసిన అవినీతి కుంభకోణాలపై ప్రధాని లీ పార్లమెంటులోప్రసంగించారు. సింగపూర్ వాస్తవానికి అవినీతి రహిత సుస్థిర రాజకీయాలు నడిచే దేశంగా పేరుంది. ఇటీవలికాలంలో అవినీతి కుంభకోణాలు పెరిగిపోయాయి. 61 ఏళ్ల ఈశ్వరన్‌తోపాటు ఇద్దరు పార్లమెంటుసభ్యులు రాజీనామాలు కూడా అవినీతి ఆరోపణలపైనే జరిగాయి. స్పీకర్ తాన్‌చువాన్‌జిన్, చెంగ్‌లీహుయిలకు ఉన్న వివాహేతర సంబంధాలుకూడా వారి పదవకులకు ఎసరుపెట్టాయి. ఈశ్వరన్‌కు నెలకు 6300 డాలర్ల జీతం ఉంటుంది. తదుపరి ఉత్తర్వులు వెలువడేంతవరకూ ఈ జీతం నిలిపివేస్తున్నట్లు లీ చెప్పారు. వార్షిక ప్రాతిపదికన చూఐస్తే 8.20 లక్షల డాలర్లుగా ఉంది. సింగపూర్ అవినీతి నిరోధక చర్యల విచారణ బ్యూరో గతజులై 11వ తేదీ ఆయన్ను అరెస్టుచేసింది. అయితే ప్రస్తుతం ఆయన బెయిల్‌పై ఉన్నారు. అంతేకాకుండా గైర్హాజరు కింద ప్రభుత్వం పరిగణించింది. బిలియనీర్ ఆంగ్‌బెంగ్‌సెంగ్ ఫార్ములా వన్ రేసింగ్ తెచ్చిన బిలియనీర్‌తో అనేక అవకతవకలు చేసారని ఆయనపై ఆరోపణలున్నాయి. ఒక మంత్రికి ఉన్న రాజకీయ సంబంధాలు, ఒక ప్రభుత్వ ఉద్యోగికి ఉన్న సంబంధాలను దర్యాప్తుచేయాల్సి ఉందని, అందువల్లనే ఈనిర్ణయం తీసుకున్నట్లు ప్రధాని చెప్పారు. సిపిఐబి డైరెక్టర్ కూడా తనవద్దకు వచ్చి ఈశ్వరన్‌కేసు వివరాలు అందించారని, అంతేకాకుండా మంత్రి హోదాలో ఉన్నందున ఆయన్ను విచారించేందుకు అనుమతులు కూడా కోరారన్నారు. ఈశ్వరన్ సిపిఐబి 11వ తేదీ అరెస్టుచేసి తదనంతరం బెయిల్‌పై విడుదలచేసింది. విచారణపూర్తిచేసి సిపిఐబి తన నివేదికను అటార్నిజనరల్ ఛాంబర్స్‌కు అందించిన తర్వాత ఏంచేయాలన్నది నిర్ణయిస్తామని ప్రధాని వివరించారు.కనీసం పదిమందికిపైగా ఎంపిలు సిపిఐబి విచారణలపై ప్రశ్నలు గుప్పించారు. టాన్ చెంగ్ ఇతరులపై ఉన్న వివాహేతర సంబంధాల వ్యవహారాలపై విచారణలు జరిగిన తర్వాత చర్యలు తప్పనిసరి అయ్యాయన్నారు. అంతేకాకుండా వారికి ఎలాంటి ఇబ్బందులులేని నిష్క్రమణ ఉత్తర్వులు ఇచ్చినట్లు తెలిపారు. అయితే టాన్, చెంగ్ ఇప్పటికీ వారి వ్యవహారశైలి మార్చుకోలేదని అందువల్లనే వారిపై చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని ప్రధాని వివరించారు.



# మణిపూర్‌లో 3 నెలల్లో 30 మంది మిస్సింగ్

**ఇంఫాల్, ఆగస్టు 2:** కోచింగ్ క్లాసులకు వెళ్లిన స్టూడెంట్ ఇంటికి తిరిగి రాలేదు. ఉదయం ఎప్పట్లాగే పనికి వెళ్లిన వ్యక్తి సాయంత్రం ఇంటికి చేరుకోలే, విధుల్లో భాగంగా రోడ్డెక్కిన ఓ జర్నలిస్టు ఏమైపోయాడో తెలియదు ఇలా ఒకరిద్దరు కాదు, మూడు నెలల్లో 30 మంది



కనిపించకుండా పోయారు. అల్లర్లతో అట్టుడికిన మణిపూర్‌లో జరిగిన ఘోరాలివి. మూడు నెలలుగా కొనసాగుతున్న హింసాత్మక ఆందోళనలలో చోటు చేసుకున్న ఘోరాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. రాష్ట్రంలో ఎంతోమంది కనిపించకుండా పోయారని, వారంతా ఏమయ్యారో తెలియదని అంటున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా ఉపయోగం లేకుండా పోయిందని బాధితులు చెబుతున్నారు. అల్లర్లకు సంబంధించి ఇప్పటి వరకు సుమారు 6వేల జీరో ఎఫ్ఐఆర్‌లు నమోదయినట్లు అధికార వర్గాల సమాచారం. కుటుంబానికి ఆధారమైన కొడుకు కనిపించకుండా పోవడంతో దిక్కులేనివారిమయ్యామంటూ ఓ జర్నలిస్టు తల్లి వాపోయారు. రెండు నెలల క్రితం స్నేహితుడితో కలిసి వెళ్లిన జర్నలిస్ట్ ఆటమ్ సమరేంద్ర సింగ్ ఇంటికి తిరిగి రాలేదు. ఇప్పటికీ అతని ఆచూకీ గుర్తించలేకపోయామని పోలీసులు తెలిపారు. నీట్ కోచింగ్ క్లాసులకు వెళ్లిన పదిహేడేళ్ల కూతురు ఇంటికి తిరిగిరాలేదని ఆమె తల్లి వాపోయింది. జులై 6న బాయ్‌ఫ్రెండ్‌తో కలిసి వెళ్లిందని, సాయంత్రం అవుతున్నా ఇంటికి రాకపోవడంతో ఫోన్ చేశానని చెప్పింది. ఎక్కడున్నావని అడిగితే నంబోల్‌లో ఉన్నట్లు భయపడుతూ చెప్పిందని, అక్కడేం చేస్తున్నావని అడుగుతుండగానే ఫోన్ కట్ అయిందని వివరించింది. దీంతో భయాందోళనకు గురై పోలీసులను ఆశ్రయించామని ఆ తల్లి తెలిపారు. తన కూతురు బాయ్‌ఫ్రెండ్‌తో కలిసి బైక్‌పై నంబోల్ వెళ్లినట్లు ఓ సిసిటివి ఫుటేజీలో రికార్డైందని పోలీసులు చెప్పారన్నారు. ఆపై తన కూతురు ఎక్కడుందో తెలుసుకోవడం సాధ్యం కావడంలేదని, ప్రాణాలతో ఉందో లేదో కూడా తెలియదని వాపోయారు. బాధితురాలితో పాటు వెళ్లిన యువకుడు కూడా కనిపించకుండా పోయాడని, అతడి ఫోన్‌లో వేరే సిమ్ వేసి వాడుతున్నారని సైబర్ క్రైమ్ పోలీసులు గుర్తించారు. ఇంఫాల్ వ్యాలీ మెయిన్ రోడ్‌కు పది కిలోమీటర్ల దూరంలోని టిడ్డిమ్ రోడ్‌లో ఆ ఫోన్ లొకేషన్‌ను పోలీసులు గుర్తించారు. అయితే అక్కడికి వెళ్లేందుకు పోలీసులు భయపడుతున్నారని బాధిత యువతి తల్లి చెప్పారు. మరోవైపు అల్లర్లలో చనిపోయిన వారి మృతదేహాలను ఇంఫాల్‌లోని వివిధ ఆసుపత్రుల మార్చురీల్లో ఉన్నాయని, వాటిని సామూహిక ఖననం చేసేందుకు అనుమతివ్వాలని అధికారులను కోరినట్లు ట్రైబల్ లీడర్స్ ఫోరమ్ నేతలు చెబుతున్నారు.

# నుహ్ హింసపై ఢిల్లీలో 30 కేంద్రాల్లో భజరంగ్‌దళ్ నిరసనలు

**న్యూఢిల్లీ,ఆగస్టు 2:** హర్యానాలో జరిగిన మతఘర్షణలపై విహెచ్‌పి,భజరంగ్‌దళ్ విభాగాలు భారీ ఎత్తున నిరసనలు లేవదీసాయి. దేశరాజధాని న్యూఢిల్లీలో కనీసం 30 ప్రాంతాల్లో భారీ ఎత్తున ర్యాలీలునిర్వహించాయి. ఈర్యాలీలను గమనించిన సుప్రీంకోర్టు సిసిటివి కెమేరాలు, కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటుచేయాలని ఆదేశించింది. ర్యాలీల్లో ఎలాంటి హింసలేకుండా చర్యలు చేపట్టాలని, అంతేకాకుండా విద్వేష ప్రసంగాలను కూడా కట్టడిచేయాలని, అవసరమైతే పారామిలిటరీ సిబ్బందిని దించి చర్యలుచేపట్టాలని ఆదేశించింది. ర్యాలీల్లో ప్రతి అంశాన్ని రిపోర్టుచేసేందుకు సిసిటివి నిఘా వ్యవస్థను ఏర్పాటుచేయాలని సూచించింది. విహెచ్‌పి బజరంగ్‌దళ్ విభాగాలు ఢిల్లీలోని 30 ప్రాంతాల్లో ర్యాలీలునిర్వహించాయి. హర్యానాలో చోటుచేసుకున్న హింసపై తీవ్ర నిరసనను ప్రకటించాయి. ఈర్యాలీల్లో జాతీయ దర్యాప్తుసంస్థ విచారణచేయాలని నిరసనకారులు డిమాండ్‌చేసారు.



కాగా హర్యానా హింస సంఘటనలన్నీ సుప్రీంకోర్టువద్దకు చేరాయి. పిటిషనర్ల కౌన్సెల్ సియుసింగ్ జస్టిస్ అనిరుద్ధబోస్ బెంచ్‌వద్ద దాఖలుచేసి అత్యవసర విచారణకు కోరారు. అయితే జస్టిస్‌బోస్ పిటిషనర్‌సున చీఫ్‌జస్టిస్‌వద్దకువెళ్లాలని సూచించారు. ఈ సమయంలోనే 370వ అధికరణం రద్దుకు సంబంధించిన పిటిషన్లను ధర్మాసనం విచారణచేస్తోంది. భోజన విరామసమయంలో పిటిషనర్ చీఫ్‌జస్టిస్‌కు విజ్ఞప్తిచేయడంతో కట్టుదిట్టమైన ఆదేశాలు జారీచేసారు. పిటిషన్ల దరఖాస్తులుపరిశీలించిన చీఫ్‌జస్టిస్ విచారణకోసం ప్రత్యేక బెంచ్‌ను ఏర్పాటుచేసారు. జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ ఎస్‌విభట్టిలతో కూడిన బెంచ్ ఈ పిటిషన్‌ను విచారిస్తుందని ప్రకటించారు. రాజధాని ఢిల్లీకి 80 కిలోమీటర్లదూరంలో ఉన్న నుహ్‌లో విహెచ్‌పి, భజరంగ్‌దళ్ రాలీలపై జరిగిన విధ్వంసంపై ఢిల్లీలో భారీ నిరసనలు వ్యక్తం అయ్యాయి. రాళ్ల రువ్వడంతో సుమారు 2500 మందివరకూ ఒక దేవాలయంలో తలదాచుకున్నారు. ఈసంఘటనలపై ఎన్ఐఎ వంటి సంస్థలు దర్యాప్తుచేసి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని పిటిషనర్‌కోరడంతో ప్రత్యేక బెంచ్ ఏర్పాటుచేసారు.

# భయంతో వణుకుతున్న విపక్షాలు

## గుంట నక్కల మాటలు నమ్మొద్దు: సజ్జల

## నాలుగేళ్ల పాలనలో అన్ని రంగాలలో అభివృద్ధి : సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త :** ఆంధ్రరాష్ట్ర ప్రజలంతా సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అమలుచేస్తున్న పథకాలను హర్షిస్తుంటే ప్రతిపక్షాలకు భయం పట్టుకుందని, ఎన్నికలు సమీపిస్తున్న వేళ గుంట నక్కలు చెప్పే మాటలను నమ్మకూడదని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని



జగ్గయ్యపేట-చిల్లకల్లు ఫోర్‌లైనర్ రోడ్డును ప్రారంభిస్తున్న ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

ఉదయభాను ఆధ్వర్యంలో బుధవారం పలు అభివృద్ధి-సంక్షేమ పథకాల ప్రారంభోత్సవం అట్టహాసంగా జరిగింది. ముఖ్యఅతిథిగా ప్రభుత్వ సలహాదారు సజ్జల, ఆత్మీయ అతిథిగా నందిగామ ఎంఎల్ఏ డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పాల్గొన్నారు. జగ్గయ్యపేట-చిల్లకల్లు మధ్య దాదాపు 5 కిలోమీటర్ల మేరకు రూ.14 కోట్ల నిధులతో నిర్మించిన ఫోర్‌లైన్ రోడ్డును సజ్జల ప్రారంభించారు. ప్రభుత్వవిప్ ఉదయభాను జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలను కార్యకర్తలు నిర్వహించారు. విజయవాడ మణిపాల్ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉక్కు కళావేదికలో ఉచిత మెగా వైద్యశిబిరం, అలాగే పట్టణంలోని నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం వద్ద నిరుపేదల ఆకలితీర్చే నిరంతర రాజన్న ఉచిత భోజన శిబిరాన్ని సజ్జల, డాక్టర్ జగన్మోహనరావు ప్రారంభించారు. తొలుత విప్ ఉదయభాను నివాసం నుండి నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో బైక్, కార్ల ర్యాలీ నిర్వహించారు. బైపాస్ రోడ్డు వద్ద డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు అలంకరించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చిల్లకల్లు-జగ్గయ్యపేట ఫోర్‌లైనర్ రహదారిని ప్రారంభించారు. పట్టణంలోని ఉక్కు కళావేదికలో మణిపాల్ ఆసుపత్రి సిబ్బంది సహకారంతో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. తదనంతరం నియోజకవర్గ పార్టీ కార్యాలయం వద్ద రాజన్న ఉచిత భోజన శిబిరాన్ని ప్రారంభించారు. ఎన్‌టిఆర్ విగ్రహ కూడలిలో వాహనంపై ఏర్పాటుచేసిన వేదికకు విప్ ఉదయభాను అధ్యక్షత వహించారు. సభలో గండ్రాయి గ్రామ అభిమానులు ఏర్పాటుచేసిన 100 కిలోల భారీ కేక్‌కు కట్‌చేసి పంచిపెట్టారు. మోరె వినోద్, శేషం ప్రసాదు భారీ గజమాలతో ఉదయభానును సత్కరించారు. సభలో ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మరో తొమ్మిది నెలల్లో ఎన్నికలు వస్తున్నాయని, ప్రజల వద్దకు కొందరు గుంటనక్కలుగా వస్తారని, వారి మాటలు విని మోసపోకూడదని అన్నారు. గతంలో చంద్రబాబునాయుడు ఎన్నికల కమిషన్‌ను అడ్డుపెట్టుకొని కుయుక్తులు పన్నారన్నారు. ఐదేండ్లు పరిపాలించిన చంద్రబాబు ప్రజలకు చెప్పుకోతగిన ఒక్క పథకం కూడా లేదన్నారు. అన్నక్యాంటీన్లలో అంతా దోపిడి జరుగుతుందని ఆరోపించారు. కరోనా సమయంలో కూడా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకున్న సిఎం జగన్మోహనరెడ్డి సంక్షేమ పథకాలు అందించారని గుర్తుచేశారు. 2029 ఎన్నికల్లో కూడా విజయం సాధించేనాటికి దేశంలో ఆంధ్రప్రదేశ్ అన్నిరంగాల్లో మొదటి స్థానంలో ఉంటుందన్నారు. వైఎస్ఆర్‌కు, జగన్మోహనరెడ్డికి అత్యంత ఆత్మీయుడైన ఉదయభానుకు తగిన ప్రాధాన్యత తప్పకుండా ఉంటుందని ఆయన అన్నారు. సభలో ప్రభుత్వవిప్ ఉదయభాను మాట్లాడుతూ నియోజకవర్గంలో కోట్లాది రూపాయల నిధులతో అసంఖ్యాక అభివృద్ధి పనులు చేశామన్నారు. పారిశ్రామికరంగంతోపాటు జాతీయ రహదారి కలిగివున్న జగ్గయ్యపేట ప్రాంతంలో ప్రమాదాల నివారణకు ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు, చెరువు అభివృద్ధికి, యర్రకాల్వ ప్రక్షాళనకు తదితర మౌలిక వసతుల కల్పనకు రూ.15 కోట్లు సమకూర్చాలని సజ్జల సహకారాన్ని కోరారు. పాసింజర్ రైలు ఏర్పాటు గురించి కూడా సిఎం దృష్టికి తీసుకువెళ్ళాలన్నారు. కాగా లేబర్ కార్యాలయంలో భవన నిర్మాణ రంగ కార్మికులకు సంబంధించి పెండింగ్‌లోవున్న డెత్, డెలివరీ, పెళ్ళి కానుకలు మొత్తం 250 ఫైళ్ళ సమస్యలను సిఎం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరింపజేయాలని యూనియన్ అధ్యక్షులు నీలకంఠ శివ ప్రసాద్, సభ్యులు వి శ్రీను, చిట్యాల మల్లయ్య, మళ్ళ రామారావు, వి యాదగిరి, వి శ్రీను విప్ ఉదయభాను ద్వారా వినతిపత్రాన్ని సజ్జలకు సమర్పించారు. రాష్ట్ర వికలాంగుల సంక్షేమశాఖ ద్వారా నియోజకవర్గంలోని 11 మంది దివ్యాంగులకు మంజూరుచేసిన స్కూటీలను సజ్జల చేతుల మీదుగా పంపిణీచేశారు. కార్యక్రమాల్లో మాజీ కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్‌చైర్మన్స్ తుమ్మల ప్రభాకర్, హాఫీజున్నీసా ఫిరోజ్‌ఖాన్, యార్డు చైర్మన్ ముత్తినేని విజయశేఖర్, వైస్‌చైర్మన్ మానేపల్లి నాగబ్రహ్మం, కనకదుర్గమ్మ దేవస్థాన ధర్మకర్త నంబూరి రవి, వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విప్ ఉదయభాను నివాసంలో జరిగిన పుట్టిన రోజు వేడుకకు పార్టీ నాయకులు, శ్రేణులు, పలు శాఖల అధికారులు, సిబ్బంది తరలిరాగా నివాసం కిక్కిరిసిపోయింది. సర్కిల్ పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భారీ బందోబస్తు నిర్వహించారు.

# నిన్నటి గుడుంబా అడ్డాలే నేటి గంజాయి డెన్‌లు!

## రెచ్చిపోతున్న గంజాయి మాఫియా - విద్యార్థులను స్మగ్లర్లుగా మారుస్తున్న వైనం

**హైదరాబాద్ ఆగస్టు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గంజాయి మాఫియా మరోసారి రెచ్చిపోసాగింది. నిన్నటివరకు గుడుండా అడ్డాలుగా వున్న ప్రాంతాలు నేడు గంజాయి డెన్‌లుగా మారిపోయాయి. విద్యార్థులు, వ్యసనపరులే లక్ష్యంగా సాగుతున్న గంజాయి మాఫియా కార్యకలాపాలను నివారించడంలో పోలీసు, అబ్కారీ శాఖ సమిష్టిగా పోరు సాగించక పోవడంతో యువత మత్తులో జోగుతూ తమ జీవితాలను చేతులారా పాడుచేసుకుంటోంది. విద్యార్థులను, యువతను ఒక పథకం ప్రకారం మొదట వ్యసనపరులుగా మారుస్తూ ఆనక వారిని స్మగ్లర్లుగా తయారు చేస్తున నేరగాళ్ల హల్‌చల్ ఇటీవల కాలంలో మరింత పెరిగింది. ఎపి, ఒడిషా, ఛత్తీస్‌గడ్ రాష్ట్రాల నుంచి కొందరు విద్యార్థులు గంజాయిని హైదరాబాద్‌కు స్మగ్లింగ్ చేస్తూ పట్టుబడిన ఉదంతాలు మాఫియా డాన్‌ల బరితెగింపుకు అద్దం పడుతోంది.

రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో పాటు మరికొన్ని పట్టణాలు గంజాయి మాఫియా డాన్‌లకు సురక్షిత స్థావరాలుగా మారుతున్నాయి. ఇటీవల కాలంలో హైదరాబా ద్‌తో పాటు వరంగల్ సహా మరికొన్ని ప్రాంతాలలోని గంజాయి స్మగ్లర్లు వరుసగా పట్టుబడుతుండడం, ఇందులో అత్యధికులు ఇంటర్, డిగ్రీ విద్యార్థులే వుండడం కల కలం రేపుతోంది. గతంతో పోలిస్తే ప్రస్తుతం గంజాయి విక్రయాలు భారీగా పెరిగినట్లు పోలీసు గణాంకాలు చెబుతునా న్నయి. ఇదివరకు గుడుంబా మహమ్మారి యువ తతో పాటు మధ్య తరగతి ప్రజలను పాడు చేయగా ఇప్పుడు ఆ స్థానాన్ని గంజాయి ఆక్రమించిందని చెప్పాలి. గతంలో గుడుంబా అడ్డాలుగా వున్న ప్రాంతాలుగా పే పొందిన ధూల్‌పేట్, శివార్లలోని నానక్‌రాంగూడ సహా ఇంకొన్ని బస్తీలు నేడు గంజాయి స్మగ్లర్ల కార్యకలాపాలకు కేరాఫ్‌గా మారడం చెప్పుకోదగ్గ అంశం. దశాబ్దాల పాటు కొనసాగిన గుడుంబా వేలాది మందిని బలికొనగా దీనిని నివారించడంలో దాదాపు విజయం సాధించిన అబ్కారీ, పోలీసు విభాగాలు ఇప్పుడు ఇదే గంజాయి విషయం లో ఉక్కుపాదం మోపలేక పోవడం సర్కారుకు చెడ్డపేరు తెచ్చిపెడుతోంది. రాష్ట్రంలో గంజాయి ఎపి, ఒడిషాల నుంచి రోడ్డు, రైలు మార్గాలలో రవాణా అవుతోంది.
ఎపి నుంచి కిలో వెయ్యి రూపాయల నుంచి 1500 రూపాయలకు గంజాయి కొంటున్న ఇక్కడి స్మగ్లర్లు దీనిని కిలో నాలుగు వేల రూపాయల నుంచి ఐదు వేల రూపాయల వరకు అమ్ముతున్న స్మగ్లర్లు దండిగా సంపాదిస్తున్నారు. అల్లం, వెల్లులితో పాటు బెల్లం, ఉల్లిపాయలు ఇతర వస్తువుల మధ్య గంజాయిని చక్కగా ప్యాకింగ్ చేసి ఇక్కడకు తరలిస్తున్నారు. దీనిని విద్యార్థులు, గంజాయి వ్యసనసరుల కోసం పది గ్రాముల ప్యాకెట్‌లను తయారు చేస్తున్న స్మగ్లర్లు వీటిని 80 రూపాయల నుంచి వంద రూపాయల వరకు అమ్ముతున్నారు. ఈ గంజాయి ప్యాకెట్లు ఎక్కువగా విద్యార్థులు, వ్యసనపరులు కొంటున్నారు. ఇదే సమయంలో ఈ గంజాయి ప్యాకెటు మురికి వా డల్లో కూడా బాగానే అమ్ముతుండడం గమనార్హం. ఇక గంజాయి రవాణ మొదట హైదరాబాద్‌కు ఆ తరువాత రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాలకు రవాణా అవుతోంది. గ ంజాయి డెన్‌లకు బాస్‌లుగా వున్న వారు గతంలో గుడుంబా వ్యాపారం చేసిన వారే కావడం గమనార్హం. ఇదే సమయంలో కొత్తవారు కూడా ఇందులో పాలు పంచు కుంటున్నారు. నగరంలోని ధూల్‌పేట్, నానక్‌రాంగూడ, విద్యానగర్, కాటేదాన్, హైటెక్ సిటీతో పాటు అన్ని పారిశ్రామిక వాడలు, భవిష్యత్ ఐటి నగరంగా పేరొందిన వరంగల్, ఇతర నగరాలలో కాలేజీల ప్రాంగణాలలో గంజాయి విక్రయాలు ఇటీవల కాలంలో చాలా వరకు పెరిగినట్లు పోలీసు, అబ్కారీ శాఖ అధికారులు అంగీకరి స్తున్నారు. వరంగల్‌లోని నిట్ సహా రాష్ట్రంలోని పేరుగాంచిన కాలేజీలు, గురు కుల కాలేజీలలో ఇటీవల గంజాయి సేవిస్తూ పట్టుబడుతున్న విద్యార్థుల సంఖ్య పెరిగిపోతుండడం గమనార్హం. రాష్ట్రంలో మాదకద్రవ్యాలపై పోరుకు సర్కారు టి.నాబ్ పేరిట కొత్త విభాగం ఏర్పాటు చేసిన తరువాత కొన్ని రకాల డ్రగ్స్ విషయంలో మం చి ఫలితాలు వున్నా గంజాయి విషయంలో ఆశించిన మేరకు ప్రయోజనాలు వుండడం లేదనే అభిప్రాయాలు వున్నాయి.

**గంజాయి మాఫియాను నివారించకుంటే యువత ప్రమాదంలో పడే అవకాశం**

ఇదిలావుండగా గంజాయి స్మగ్లర్లపై కఠినంగా వ్యవహరించడంలో సర్కారీ విభాగాలు విఫలమవుతున్నట్లు విమర్శలు వున్నాయి. వాస్తవం చెప్పాలంటే పోలీసులు, అబ్కారీ అధికారులకు నెలలో కనీసం పది కేసులైనా గంజాయి స్మగ్లింగ్‌కు సంబంధించి వుంటాయంటే సందేహం లేదు. గంజాయి స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న వారిపై వీటిని అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం వల్లే ఈ తరహా ఘటనలు తరచూ వెలుగు చూస్తున్నట్లు చెప్పాలి. నార్కోటిక్ బ్యూరో నిబంధనల ప్రకారం పట్టుబడిన వారికి బెయిలు రాకుండా చేసి, ఆరు నెలలలోపు విచారణ పూర్తి చేసి ఐదు నుంచి పదేళ్ల వరకు జైలు శిక్షలు పడేలా చేయగలిగితే ఈ వ్యాపారంలో వున్న వారికి భయం వుంటుందని న్యాయ నిపుణులు అంటున్నారు. కానీ వాస్తవ పరిస్థితులు దీనికి భిన్నంగా వున్నాయి. గంజాయి స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న వారు పోలీసులు లేదా అబ్కారీ అధికారులకు పట్టుబడిన సమయంలో నెల రెండు నెలల వ్యవధిలోనే బెయిలు పొందుతూ తప్పించుకుంటున్నారు. ఇలా పారిపోతున్న వారు మళ్లీ కనిపించక పో వడం లేదా ఇతర ప్రాంతాలలో నేరాలకు పాల్పడడం జరుగుతోంది. యువతను ముఖ్యంగా విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్న గంజాయి మాఫియాపై సర్కారు వెంటనే ఉక్కుపాదం మోపాలని నిపుణులు కోరుతున్నారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో మెజారిటీ యువత పంజాబ్‌లో వున్నట్లుగా గంజాయికి బానిసలుగా మారే ప్రమాదం వుంది.

# అనంతలో టిడిపి అసెంబ్లీ టికెట్టు దక్కేదెవరికో!

## ఆశల పల్లకిలో నేతలు - నేడు చంద్రబాబు జిల్లా పర్యటన



**అనంతపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త బ్యూరో** ఎన్నికల దగ్గర పడుతున్నాయి. రాజకీయ పార్టీలో వేడి ప్రారంభమైంది. నేతల బుర్రలు వేడెక్కుతున్నాయి. టికెట్ అభ్యర్థులు తెగ టెన్షన్ పడుతున్నారు. అందులో భాగంగా ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీలో అసెంబ్లీ స్థానాల కోసం అభ్యర్థులు మధ్య తెగ పోటీ ఉంది. టికెట్ దక్కించుకునేందుకు నువ్వా నేనా అన్న రీతిలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో వివిధ అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులు వేల రూపాయిల్లో ప్రయత్నిస్తున్నారు. సాగునీటి ప్రాజెక్టులు పరిశీలన, పరిశీలించేందుకు టిడిపి అధినేత చంద్రబాబునాయుడు గురువారం ఉమ్మడి అనంతపురం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో వివిధ అసెంబ్లీ స్థానాలకు టికెట్ ఆశిస్తున్న అభ్యర్థులు పరిశీలిద్దాం. ఉమ్మడి అనంతపురం జిల్లాలో కొన్ని స్తానాలు మినహా మెజార్టీ స్థానాలకు టికెట్లు ఎవరికి దొరుకుతాయో అన్నది సస్పెన్షన్ కొనసాగుతోంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో తాడిపత్రి శాసన సభ స్థానం నుంచి జెసి సోదరులకు టికెట్ దాదాపు ఖరారు అయినట్లే. ఈ స్థానం టికెట్‌ని జెసి అస్మిత్‌రెడ్డికి దాదాపు టికెట్ కాయం అయినట్లే. అయితే వచ్చే ఎన్నికలు టిడిపి, వైసీపీ మధ్య ప్రతిష్ఠాత్మకంగా ఉండడంతో కొడుకులు బదులు మీరే బరిలో ఉండాలని మాజీ ఎమ్మెల్యే జేసి ప్రభాకర్‌రెడ్డితో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అన్నట్లు టిడిపి వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ పరిస్థితుల్లో తాడిపత్రి టికెట్టు తండ్రికా కొడుకుకా అన్నది స్పష్టంగా చెప్పలేని పరిస్థితి. రాప్తాడు శాసనసభ్యుల స్థానం టిడిపి టికెట్టు పరిటాల కుటుంబానికి దాదాపు ఖరారు. వచ్చే ఎన్నికల్లో రాప్తాడు స్థానం నుంచి మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం స్థానం నుంచి పరిటాల శ్రీరామ్ పోటీ చేయాలని ఆ మేరకు పార్టీ అధినేత నుంచి గ్రీన్ సిగ్నల్ పొందాలని పరిటాల కుటుంబం ఉంది. అయితే పరిటాల కుటుంబానికి కూడా ఒక అసెంబ్లీ స్థానం టికెట్ ఇస్తారని అందులో రాప్తాడు నుంచి తల్లి కొడుకులు ఒకరిని బరిలో దింపుతారని టిడిపిలో చర్చ సాగుతోంది. ఈ విషయంలో కూడా పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు అన్నది ఆసక్తికరంగా ఉంది. పుట్టపర్తి శాసనసభ స్థానం నుంచి మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి కుటుంబానికి టికెట్ దాదాపు ఖరారు అయిట్లే. ఈ స్థానం నుంచి ఎన్నికల బరిలో దిగాలని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి సర్వశక్తులు వడ్డుతున్నారు. అయితే ఈ స్థానం టికెట్ విషయంలో మాజీ మ ంత్రి పల్లె రఘునాథరెడ్డి కుమారుడు పల్లె కృష్ణ కిషోర్‌రెడ్డి పేరు కూడా వినిపిస్తోంది. యువతకు అవకాశం ఇవ్వాలనుకున్నప్పుడు పల్లె కృష్ణ కిషోర్ లేదా ఆయన సతీమణి పేరును పరిశీలించే అవకాశం లేకపోలేదు అని టిడిపిలో చర్చ జరుగుతోంది. ఉరవకొండ శాసనసభ స్థానం నుంచి టిడిపి సీనియర్ నాయకుడు సిట్టింగ్ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌కు మళ్లీ టికెట్ దక్కుతుంది. ఆ స్థానంలో మరొకరికి అవకాశ: లేదనే చెప్పాలి. హిందూపురం శాసనసభ స్థానం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే సినీ నటుడు నందమూరి బాలకృష్ణకు టికెట్టు దక్కుతుంది. అక్కడ మరొక అవకాశం లేదని చెప్పాలి. ఇకపోతే అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షులుగా పని చేస్తున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు, శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు బికె.పార్థసారధిలు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని ఉన్నారు. కాలవ శ్రీనివాసులు రాయదుర్గం స్థానం నుంచి, బికె.పార్థసారధి పెనుకొండ నుంచి పోటీ చేయాలని గట్టి పట్టుదలతో ఉన్నారు. అయితే వీరిని టిడిపి అధినేత లోక్‌సభ స్థానాల నుంచి టిడిపి తరుపున బరిలో దింపినా ఆశ్చర్య పడాల్సిందిలేదు.

# వైఎస్సార్సీకి ప్రజలపై శ్రద్ధ లేదు



## వరద ప్రాంత బాధితులను పట్టించుకున్న దాఖలాల్లేవు :

## పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ గౌతం

**అమలాపురం,ఆగష్టు 2, (ప్రభాతవార్త):** వైసిపి పాలకులకు ప్రజలపై ఏమాత్రం శ్రద్ధ లేదని దోచుకోవడం, దాచుకోవడానికే వారి వారి అధికారాన్ని ఉపయోగించు కుంటున్నారని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ పేర్కొన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ కోఆర్డినేటషన్ కమిటీ సమావేశం అమలాపురంలో జరిగింది. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒంటెద్దు బాబి స్వగృహం వద్ద జరిగిని విలేకర్ల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన గౌతమ్ మాట్లాడారు. జిల్లాలో ఇద్దరు మంత్రులు, ఇద్దరు ఎంపిలు, ఆరుగురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఉండి కూడా ఈ జిల్లాకు ఏం సాధించారని ప్రశ్నించారు. ఇటీవల సంభవించిన ఏ ముంపు ప్రాంతాన్ని సందర్శించ లేదని వరద ప్రాంత బాధితులను పట్టించుకున్న దాఖలాలు లేవని విమర్శించారు. మంచినీళ్లు తప్ప నా అన్న వాళ్లు ఎవరు అధికార పార్టీ నుంచి పట్టించుకున్న వాళ్లు లేరని బాధితులను వారి మానానికి వారిని వదిలేశారన్నారు. కనీసం సీఎం కూడా ఒక చోట కూడా వరద ప్రాంతాల్లో సందర్శించ లేదని అన్నారు. ఓట్లేసి ఓట్లు వేయించుకుని గెలిచిన ప్రజలతో ఇక పని ఏం ఉందిలే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పుడు ప్రవేశపెడుతున్న పథకాలతో పాటు మరో పథకం కూడా వైసిపి పాలకుల వద్ద ఉందని ఆ పథకం ఎన్నికల్లో ఓట్లను కొనుగోలు చేసే పథకమని అదే వారి ధైర్యంగా భావిస్తున్నారని గౌతమ్ ఆరోపించారు.



ప్రజలు ఆలోచించమని కాంగ్రెస్ పార్టీగా కోరుతోందని ప్రజలు సమిష్టిగా ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. కోనసీమ రైల్వేకి కనీసం 25శాతం గ్రాంట్ కూడా తీసుకురాలేని ఈ ప్రజా ప్రతినిధులకు ప్రజలు అధికారం మీకు ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. జిల్లాకు చెందిన ఈ ప్రజా ప్రతినిధులు అంతా కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్‌కు రాష్ట్రం వాటా 25శాతం గ్రాండ్ని సిఎంను అడగలేరా అని ప్రశ్నించారు. దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కొడుకుగా జగన్‌కు ఎమోషనల్‌గా అవకాశం ఇచ్చారని అయితే దివంగత రాజశేఖర్‌రెడ్డి ఏ రోజు మతతత్వాన్ని బలపరచడానికి స్వచ్ఛందంగా మద్దతు ఇచ్చే దౌర్భాగ్య పార్టీ దేశంలో ఒక వైసిపి మాత్రమేనని పేర్కొన్నారు. రాష్ట్రంలో పాలకులకు వ్యక్తిగత ప్రయోజనాలు తప్ప రాష్ట్ర ప్రజల బాగు అవసరం లేదని ధ్వజమెత్తారు. ఎన్నికల్లో వైసిపికి జగన్ తల్లి విజయమ్మ క్రైస్తవ సోదరుడిగా జగన్ ఓట్లు దండుకున్నారని కనీసం మానవతా వాదిగా కూడా మణిపూర్ సంఘటనను ఖండించ లేని దౌర్భాగ్య స్థితి ఉందని విమర్శించారు. మోడీకి బిజెపికి వంత పాడటమే వైసిపి ప్రభుత్వం పనిగా పెట్టుకుందని అన్నారు. కాంగ్రెస్ పడిలేసిన కెరటం అని రానున్న 2024లో కేంద్రంలో అధికారంలోకి వచ్చే పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని , దేశ సమైక్యత కావాలంటే కాంగ్రెస్ రావాలని గౌతమ్ పిలుపు నిచ్చారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డిసిసి అధ్యక్షుడు కామన ప్రభాకర్ మాట్లాడుతూ చమురు సంస్థల నుంచి వచ్చే సిఎస్ఆర్ గ్రాంట్‌నుస్థానిక సమస్యల పరిష్కారానికి వినియోగించడం లేదని ఆ రాయల్టీని దోచుకుంటున్నారని పాలకులపై విమర్శించారు. కనీసం ప్రతిపక్షాలు కూడా నోరు మెదపడం లేదని ఇందుకు వారంతా అవగాహనతో వాటాలు పంచుకుంటున్నారన్నారు. మట్టి, ఇసుక, గ్రావెల్ అయిన కాడికి దోచుకుంటున్నారని, అధికారులు కూడా వైసిపి కార్యకర్తలుగా తయారయ్యారని విమర్శించారు. సమస్యలపై జిల్లా కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని, గ్రామ గ్రామాన కాంగ్రెస్ ప్రజలు పక్షాన పోరాటం చేస్తు ఒదని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీకి ఇంచార్జులు వ్యవస్థ రద్దయ్యిందని నియోజకవర్గాల వారీగా సమన్వయ కమిటీలను నియమించామన్నారు. నియోజకవర్గ సమన్వయ కమిటీ కన్వీనర్లు మండపేట గెద్దం సురేష్‌బాబు, అమలాపురం మహ్మద్ ఇస్మాయిల్ అరిఫ్, రాజోలు ముషిని రామకృష్ణారావు, పి.గన్నవరంకు సంబంధించి సంగీత సత్యనారాయణ, రామచంద్రపురంకు సంబంధించి మచవరపు శివనారాయణ ఇందులో పాల్గొన్నారు.

# రైల్వే అభివృద్ధిలో సిబ్బంది సేవలు శ్లాఘనీయం

## ఉద్యోగ విరమణ గావించిన వారికి బకాయిలను పంపిణీ చేస్తున్న డిఆర్ఎం మనీష్ అగర్వాల్

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 2 ప్రభాతవార్త:** భారతీయ రైల్వే అభివృద్ధిలో సిబ్బంది సేవలు శ్లాఘనీయమని డిఆర్ఎం మనీష్ అగర్వాల్ పేర్కొన్నారు. రాయలసీమ జిల్లాల పరిధిలోని, దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో జులై మాసంలో సాధారణ/అసాధరణ పద్దతులు ద్వారా ఉద్యోగ విరమణ గావించిన వారికి బకాయిలను పంపిణీ చేసే కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక డిఆర్ఎం కార్యాలయంలోని నూతన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సాధారణ పద్దతిలో ఉద్యోగ విరమణ గావించి 20 మంది సిబ్బందికి రూ.7 కోట్ల, 21 లక్షల, 56వేల, 485 రూపాయలను, అలాగే సాధారణ, స్వచ్ఛంద పదవీ విరమణ గావించిన ముగ్గురితోపాటు, 2018లో సాధారణ



పద్దతిలో ఉద్యోగ విరమణ గావించిన ఒకరికి, సర్వీసులో మృతి చెందిన ఐదుగురికి కలిపి మొత్తం 09 మందికి కలిపి రూ.01 కోటి, 91 లక్షల 86 వేల, 530లు వెరసి మొత్తం 29 మంది రైల్వే సిబ్బందికి 9 కోట్ల, 13 లక్షల, 43 వేల, 015ల బకాయిలను, రైల్వే అభివృద్ధికి తమ విశిష్ట సేవలు అందించినందులకు గాను జ్ఞాపకంగా మెమెంటో జ్ఞాపికలను డిఆర్ఎం మనీష్ అగర్వాల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ డిఎఫ్ఎం కుందా ప్రదీప్‌బాబు, సీనియర్ డిపిఒ జయశంకర్ చౌహాన్‌లు మాట్లాడుతూ.. గత దశాబ్దం క్రితం వరకు రైల్వేలో ఉద్యోగ విరమణ గావించిన వారికి డిఆర్ఎంలు బకాయిలను పంపిణీ చేసే వారిని, క్రమేణా ఆ విధానాన్ని స్వస్తి పలకడంతో అనేక మంది అసంతృప్తి వ్యక్తం చేసేవారన్నారు. రైల్వే వ్యవస్థలో డిఆర్ఎం డివిజన్‌కు తండ్రి లాంటి వారిని, ప్రతి కార్మికుడికి డిఆర్ఎం చేతుల మీదుగా వారి బకాయిలను స్వీకరించాలనే అభిలాష ఉంటుందని, మీరే పంపిణీ చేయడం సముచితంగా ఉంటుందని డిఆర్ఎం మనీష్ అగర్వాల్‌కు వివరించగానే, అందుకు ఆయన సానుకూలంగా స్పందించడం, ఆనందంగా అంగీకరించడం విశేషమన్నారు. దశాబ్ద కాలం అనంతరం జులై మాసంలో ఉద్యోగ విరమణ గావించిన వారికి డిఆర్ఎం మనీష్ అగర్వాల్ తన స్వహస్థాలతో సిబ్బందిని బకాయిలను పంపిణీ చేయడం ఆనందదాయకం అన్నారు. ఉద్యోగ విరమణ పత్రాల్లో అక్షర దోషాలు ఉంటే తగిన ఆధారాలతో తమ తమ కార్యాలయంలో సంప్రదించి సరిచేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిపిఒ సెల్వకుమార్, ఏడిఎఫ్ఎం రవికుమార్, పర్సనల్, అకౌంట్స్ విభాగాలకు చెందిన మాబూ, రాజేశ్వరిబాయ్, చంద్రశేఖర్, మీనాకుమారి, చెంచురెడ్డి, ఖాదర్‌వలీ, రాజశేఖర్, వినయ్‌కుమార్, సెంథిల్‌కుమార్, ఆదం, తదితరులు పాల్గొన్నారు.




# బిజెపికిలోకి జయసుధ

## పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన తరుణ్‌ఛుగ్

**హైదరాబాద్, ఆగస్టు 2 ప్రభాతవార్త** ప్రముఖ నటి, మాజీ ఎమ్మెల్యే జయసుధ బిజెపిలో చేరారు. బుధవారం ఢిల్లీలో బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్‌చుగ్ జయసుధకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి, రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి, జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ ఉన్నారు. ఈ సందర్భంగా జయసుధ మాట్లాడుతూ గత యేడదిగా బిజెపి నేతలతో సంప్రదింపులు జరుపుతున్నానని అన్నారు. క్రైస్తవుల ప్రతినిధిగా తన స్వరం వినిపించనున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందిందన్నారు. మతం, కులం పరంగా కాకుండా ప్రజలకు సేవ చేయాలని బిజెపిలో చేరానని జయసుధ తెలిపారు. అంతకుముందు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సమావేశం అయ్యారు. పార్టీలో చేరే అంశంతో పాటు పలు కీలక అంశాలపై చర్చించారు. అన్ని వర్గాలకు బిజెపి అండగా ఉంటుందని జయసుధకు అమిత్ షా చెప్పినట్లు తెలుస్తుంది. జయసుధకు మనస్ఫూర్తిగా ఆహ్వానం పలుకున్నామని, జయసుధ చేరికతో పార్టీ మరింత ఉత్సాహం పెరుగుతుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో కుటుంబ అవినీతి, నియంతృత్వ పాలన పోవాలని, ప్రజస్వామ్య పాలన రావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరాలంటే బిఆర్ఎస్ ఓడిపోవాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. బస్తీలలో అభివృద్ధిపై జయసుధకు చిత్తశుద్ధి ఉందన్నారు.


# జనగామ సీటుపై బిఆర్ఎస్‌లో ఆడియో లీక్ కలకలం!

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జనగామ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌లో ఆడియో లీక్ బుధవారం కలకలం సృష్టించింది. జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి, నర్మెట జడ్పీటీసీ శ్రీనివాస్ మధ్య జరిగిన ఫోన్‌కాల్ సంభాషణ లీక్ కావడంతో జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. జనగామ జిల్లాకు చెందిన బీఆర్ఎస్ టికెట్‌ను ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి కాకుండా పల్లారాజేశ్వర్‌రెడ్డి లోకల్ వ్యక్తి కాబట్టి అతనికి సపోర్ట్ చేద్దామని జడ్పీచైర్మన్ వ్యాఖ్యానించడం, పల్లాకు టికెట్ ఇవ్వాలని సీఎం కేసీఆర్‌కు వినతిపత్రం ఇద్దామని, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి నాన్‌లోకల్ వ్యక్తి కాబట్టి పల్లాకు మద్దతు ఇద్దామని ఫోన్‌కాల్‌లో సంభాషించారు. జనగామ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి వ్యతిరేకంగా టికెట్ ఇవ్వవద్దని అంటుండగా, మరోవైపు ముత్తిరెడ్డి కుమార్తె బహిరంగంగా తనతండ్రిపై కేసులు పెట్టి భూవివాదం జరుగుతుండగా ప్రస్తుతం జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి, జడ్పీటీసీ శ్రీనివాస్ మధ్య జరిగిన ఫోన్‌కాల్ సంభాషణ జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.



# 18,19తేదీల్లో కరెన్సీ కట్ నోట్స్ ఇ- వేలం

**తిరుమల,ఆగస్టు 2 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవారి ఆలయంతోబాటు టిటిడికి అనుబంధ ఆలయాల్లో భక్తులు కానుకలుగా సమర్పించిన 31 దేశాలకు చెందిన 24,853 చిరిగిన కరెన్సీ నోట్లను ఈనెల 18,19తేదీల్లో టిటిడి ఈ వేలం వేయనున్నారు. ఇతర వివరాలకు తిరుపతిలోని టిటిడి మార్కెటింగ్ కార్యాలయాన్ని 0877-2264429 నంబర్‌లోగానీ, ఎడబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. తిరుమల.ఓఆర్‌జి సంప్రదించాలి.



# శ్రీవారి సేవలో క్రికెటర్లు

**తిరుమల,ఆగస్టు 2 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరుని బుధవారం ఉదయం క్రికెటర్లు విజయశంకర్, శ్రీశాంత్ కుటుంబంతో కలసి దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్న వీరికి టిటిడి అధికారులు దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# 2024లో పేదలకు, దోపిడీదార్లకు మధ్య యుద్ధం యువగళంలో నారా లోకేష్



**వినుకొండ,ఆగస్టు 2,ప్రభాతవార్త:** సైకో జగన్‌కు పేదలంటే కోపం జరగబోయేది పేదలకు, దోపిడి దార్లకు మధ్య యుద్ధం రాబోయే ఎన్నికల్లో సైకో ముఖ్యమంత్రిని తరిమికొట్టాలని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి, యువగళాధిపతి నారా లోకేష్ అన్నారు. బుధవారం వినుకొండ పట్టణంలోని స్థూపం సెంటర్‌లో జరిగిన యువగళం పాదయాత్ర బహిరంగ సభలో ఆయన ప్రస ంగించారు. లోకేష్ మాట్లాడుతూ సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ టిడిపి అయితే, దోపిడికి కేరాఫ్ అడ్రస్ వైసిపి అన్నారు. జగన్ ఇసుకాసురుడుగా మారి ప్రజలు ప్రాణాలు తీస్తున్నాడు. టీడీపీ హయాంలో రూ. 1500 ఉన్న ట్రాక్టర్ ఇసుక జగన్ వచ్చాక రూ. 5000 చేశాడు. ఇసుక దోపిడిలో రోజుకు జగన్ ఆదాయం రూ. 3 కోట్లు, నెలకు రూ. 90 కోట్లు, ఏడాదికి రూ. 1080 కోట్లు, ఐదేళ్ళకు రూ. 5400కోట్లు దోపిడి చేశారు. జగన్ ఇసుక మాఫియా తవ్విన గుంతల్లో పడి వందల మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఇవన్నీ సైకో జగన్ శాండ్ మాఫియా చేసిన హత్యలే. తెదేపా అధికారంలోకి వచ్చాక వీటిపై చర్యలు తీసుకుంటాం. గోదావరి వరదలు వచ్చి పేద ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే జగన్ ప్యాలెస్‌లో పడుకున్నాడు. బాధితుల్ని పరామర్శించి ఆదుకోవడానికి ఆయనకు తీరకలేదు. అదే చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు వరద వస్తే అధికారుల కంటే ముందే అక్కడే ఉండేవారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# వాళ్లంతే.. ఇదంతే..

## బిల్లులు చెల్లించినా.. ముందుకు సాగని పనులు - మధ్యలోనే నిలిచిన ప్రభుత్వ భవన నిర్మాణాలు - పోలవరం మండలంలో కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం!!



పోలవరం ప్రభాత వార్త 02: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసింది. అందుకు సంబంధించి భవనాల నిర్మాణానికి కూడా చర్యలు చేపట్టింది. అయితే పోలవరం మండలంలో మాత్రం పలు కార్యాలయాల భవనాల నిర్మాణాలకు గ్రహణం పట్టిందనే చెప్పాలి. నిర్మాణం ప్రారంభించి ఏళ్లు గడుస్తున్నా మొండి గోడలతో అవి దర్శనం ఇస్తున్నాయి. వివరాల్లోకి వెళితే.. ఇటికల కోట సచివాలయం, రైతు భరోసా కేంద్రం నిరుపయోగంగా పడి ఉంది. సుమారు 9 నెలల క్రితం స్లాబు వేశారు. తర్వాత నిర్మాణ పనులు నిలుపుదల చేశారు. బిల్లులు అంత వరకు ప్రభుత్వం పూర్తిగా చెల్లించింది అని ఒక పక్క అధికారులు చెప్తున్నా సరే భవన నిర్మాణం ఎందుకు ఆగిందో అర్థం కాని పరిస్థితి. ఇదే కాదు.. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామ సచివాలయాలు చెప్పినప్పటికీ మండలంలో చాలావరకు నిరుపయోగంగా పడి ఉన్నాయి. కట్టిన బిల్డింగులు కూడా పూర్తిగా తడపని పరిస్థితి. పోలవరం మండల అభివృద్ధి కార్యాలయం ఎదురుగా నిర్మిస్తున్న గ్రామ సచివాలయానికి రూ. 42 లక్షలు, రైతు భరోసా కేంద్రానికి రూ. 21.80 లక్షలతో నిర్మాణ పనులు ప్రారంభించారు. గ్రామ సచివాలయానికి నేటి వరకు రూ. 15 లక్షల బిల్లులు చెల్లించగా, రైతు భరోసా కేంద్రానికి రూ. 12 లక్షలు బిల్లులు చెల్లించారు. అంతవరకు ఆ భవనాలకు పనులు జరిగాయి. సుమారు పది రోజులు మాత్రమే కట్టిన భవనాలకు తడుపులు జరిగాయని ప్రజలు చెప్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామ సచివాలయాలు కట్టాలని చూసినప్పటికీ మండలంలో కొన్ని నత్త నడకని పనులు సాగుతున్నాయి. ఇలా అయితే మరికొన్ని భవనాలు మరో సంవత్సరం పాటు పనులు జరిగే అవకాశాలు కూడా ఉన్నాయి. ఎట్టి పరిస్థితుల్లోనూ సచివాలయాలకు భవనాలు త్వరగా నిర్మించాలని పలు మార్లు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అధికారుల చొరవ, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ భవనాలు నిర్మాణ దశలోనే నిలిచిపోయాయి.. ఈ విషయంపై ఇంజనీరింగ్ అధికారులు వివరణ కోరగా... ఈ భవనాలకు ఈ మధ్య కాలంలోనే బిల్లులు అయ్యాయని త్వరలో పనులు మొదలుపెడతామని అంటున్నారు.

# ఆర్ అండ్ బి రహదారులకు మహర్దశ రూ 70 కోట్లు మంజూరు

## ముదునూరి ప్రసాద్ రాజు



నరసాపురం ఆగస్టు 2, ప్రభాతవార్త : బుధవారం ప్రభుత్వ చీఫ్ విప్ క్యాంపు కార్యాలయంలో నరసాపురం నియోజకవర్గం రోడ్ల అభివృద్ధి పై ఆర్ అండ్ బి శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సర కాలంలో నరసాపురం నియోజకవర్గంలో పలు ఆర్ అండ్ బి రహదారులకు రూ:70 కోట్ల రూపాయలు నిధులుతో అభివృద్ధి చేస్తున్నామని ఏ .పి చీఫ్ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు శ్రీ ముదునూరి ప్రసాద్ రాజు అన్నారు. నియోజకవర్గంలోని చిన్న మైనవానిలంక వంతెన మరియు రోడ్లుమరమ్మత్తుల కొరకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపామని ఆయన అన్నారు. లక్ష్మనేశ్వరం నుండి కరీంశెట్టివారిపాలెం రోడ్డు రూ:8, కోట్లు లక్ష్మనేశ్వరం,పి ఎం లంక రూ:20, కోట్లు మొగల్తూరు మండలం ముత్యాలపల్లి నుండి మోల్లపర్రు రూ:28, కోట్లు కొత్తట నుండి కోమటి తిప్ప మరియు జిల్లేడు తిప్ప నుండి జగన్నాధపురం వరకు రూ:9 కోట్లు టెండర్లు పిలిచి పూర్తి చేయనున్నామని ఆయన అన్నారు. మరియు కాళీపట్నం వెస్ట్ పంచాయితీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణమునకు రూ: 2.50, కోట్లు లింగ బోయిన చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆధునీకరణ పనులకు రూ :50 లక్షలు నిధులు మంజూరు అయ్యాయి అన్నారు. జగన్నాధపురం, చిన్న మైనవానిలంక బ్రిడ్జిలుకు రూ:4 కోట్లు నిధులు మంజూరు కాగా త్వరలో పనులు మొదలు పెట్టనున్నట్లు ఆయన చెప్పారు. మరియు నరసాపురం నియోజకవర్గంలో పలు ఆర్ అండ్ బి రహదారులు అత్యవసర మరమ్మత్తుల కోసం రూ రెండు కోట్ల 80 లక్షలు నిధులు మంజూరు కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపేమన్నారు. రూ 11 కోట్లు పనులకు టెండర్లు పూర్తికాగా 50 పనులకు టెండర్లు పిలిచి పనులు మొదలు పెట్టగా ఈనెల 11వ తేదీన మరో 20 టెండర్లు పిలిచి రూ: 39 కోట్లు పనులకు శ్రీకారం చుట్టా ఉన్నట్లు ప్రభుత్వ చీఫ్ విప్ అన్నారు. ఈ సందర్భంగా టెండర్లు పూర్తయిన గుత్తేదారులతో పనులు మొదలుపెట్టి వేగవంతంగా పూర్తిచేయాలని ఆర్ అండ్ బి శాఖ అధికారులను ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ ముదునూరి ప్రసాదరాజు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్సీ ఇన్చార్జ్ లోకేశ్వరరావు, డి ఇ కిరణ్, ఏ ఇ నిక్కి క్రేజ్ పాల్గొన్నారు.

# అమృత్‌తో ఏలూరు దశతిరిగింది

- హేలాపురి పై అమృత్ వర్షం..
- ఏలూరు కు 361.55 కోట్ల అమృత్ నిధుల కేటాయింపు
- మాజీ ఉప ముఖ్యమంత్రి, ఏలూరు శాసన సభ్యులు ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్(నాని).



ఏలూరుకు కేటాయింపు చేయడంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, ఏలూరు ఎమ్మెల్యే శ్రీ ఆళ్ల నాని చేసిన కృషికి, మొక్కవోని సంకల్పానికి పలువురు ప్రజాప్రతినిధులు మాజీ ఉప ముఖ్యమంత్రి నానికి అభినందనలు తెలిపారు

ఏలూరు, ఆగస్టు, 2 : ప్రభాతవార్త ఏలూరు నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి రూ. 361.55 కోట్ల అమృత్ నిధులు మంజూరు అయ్యాయని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఏలూరు శాసన సభ్యులు ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్(నాని) తెలిపారు. ఈ నిధులతో ఏలూరు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఏలూరుకు నిర్దేశించిన రూ. 361.55 కోట్ల అమృత్ నిధుల కేటాయింపుల్లో రూ. 129.20 కోట్లతో విలీన గ్రామాల్లో సురక్షిత తాగునీటి సరఫరా, రూ. 23.79 కోట్లతో జగనన్న కాలనీలలో సురక్షిత తాగునీటి సరఫరా, రూ. 112.18 కోట్లతో నగరంలో మురుగునీటిపారుదల వ్యవస్థ, సెప్టిక్ నిర్వహణ, రూ. 87.98 కోట్లతో జగనన్న కాలనీల్లో మురుగునీటి పారుదల వ్యవస్థ, రూ. 8.40 కోట్లతో ఆరు నీటి ట్యాంకుల పునర్వ్యవస్థీకరణ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ మేరకు త్వరలో పనులు మొదలు కానున్నాయన్నారు. అమృత్ కింద రూ. 361.55 కోట్ల నిధులు

# ముంపు లో 30 గ్రామములు

- 6000 కుటుంబాలకు నిత్యావసర సరుకులు
- వరద ప్రాంతాల్లో పారిశుద్ధ్య చర్యలు



భీమవరం: ప్రభాతవార్త : వరద తాకిడికి గురైన 6,011 గృహస్తులకు నిత్యాస వస్తువులను పంపిణీ పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ శ్రీమతి పి.ప్రశాంతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలాల వారిగా ఆచంటలో 12 గ్రామాలు, నరసాపురంలో ఒక గ్రామం, యలమంచిలిలో 17 గ్రామాలు మొత్తం 30 లోతట్టు గ్రామాలు ముంపునకు గురయ్యాయన్నారు. ఆయా గ్రామాల్లో 6,011 కుటుంబాలు ఉండగా, 18,306 మంది నివసిస్తున్నట్లు తెలిపారు. యలమంచిలి లో ఒకటి, ఆచంటలో 12 మొత్తం13 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 124 మంది గర్భవతులను, 127 మంది పిల్లల తల్లులను సురక్షిత ప్రాంతాలకు తరలించడంతోపాటు, 25 మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వరద తాకిడికి గురైన యలమంచిలి మండలంలోని 4,235, నరసాపురం మండలంలోని 86, ఆచంట మండలంలోని 1,690 మొత్తం 6,011 కుటుంబాలకు నిత్యవసర వస్తువులను పంపిణీ నేటితో పూర్తి చేయడం చేయడం జరిగిందన్నారు. నిత్యవసర వస్తువులు పంపిణీ ప్రారంభించిన నాటినుండి బుధవారం సాయంత్రం వరకు ఒక్కొక్క కుటుంబానికి 25 కేజీలు చొప్పున 1,502.75 క్వింటాళ్ల బియ్యం, ప్రతి కుటుంబానికి ఒక్కొక్కటి కేజీ చొప్పున కందిపప్పు, పామాయిల్ ఒక లీటర్, ఉల్లిపాయలు కేజీ, బంగాళదుంపలు కేజీ చొప్పున 6,011 కుటుంబాలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే వంకాయలు 686 కుటుంబాలకు, పచ్చిమిర్చి 172 కుటుంబాలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. పశు దాణా 65 మెట్రిటన్నులు సేకరించి సిద్ధంగా ఉంచడం జరిగిందన్నారు. ఇప్పటివరకు మండలాల వారీగా యలమంచిలిలో 25 మెట్రిక్ టన్నులు, పెనుగొండలో 12 మెట్రిక్ టన్నులు, ఆచంటలో 28 మెట్రిక్ టన్నులు పశు దాణా పంపిణీ చేయడం జరిగిందని ఆమె తెలిపారు. తణుకు మండలం దువ్వ గ్రామం లోని 44 కుటుంబాలకు ప్రత్యేక సాయం కింద 87 వేల రూపాయలు అందజేయడం జరిగిందన్నారు. అగ్నిమాపక శాఖ నుండి 5 టీములను, 40 లైఫ్ జాకెట్స్ ను సిద్ధం చేయడం జరిగిందన్నారు. అలాగే 15 ఇంజిన్ బోట్లను, 18 కంట్రీ బోట్లను మొత్తం 33 బోట్లను సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. జూలై 29వ తేదీ 50 వేలు, 30వ తేదీ 90 వేలు, 31వ తేదీ 75 వేలు, ఆగస్టు ఒకటిన 70 వేలు వాటర్ ప్యాకెట్లను మొత్తం 2,85,000 వాటర్ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగిందనీ వెల్లడించారు. పాము కాటు కారణంగా ఒక దూడ మాత్రమే చనిపోయిందని, వరద కారణంగా ఏ విధమైన పశు నష్టం జరగలేదని స్పష్టం చేశారు. 292.52 కిలోమీటర్ల మేర రోడ్లు ఉపరితలం దెబ్బతిన్నాయని, వాటిలో స్టేట్ హైవేస్ 76.70 కిలోమీటర్లు, డిస్ట్రిక్ హైవే స్ 214.82 కిలోమీటర్ల రహదారులు ఉన్నాయన్నారు. భీమవరం డివిజన్ పరిధిలో అధిక వర్షాలు కారణంగా ఇప్పటివరకు మూడు గృహాలు పాక్షికంగాను, రెండు గుడిసెలు దెబ్బతిన్నాయని తెలిపారు. వరద ముంపు గ్రామాల్లో పెద్ద ఎత్తున పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరిగిందని, వీటి కొరకు 30 బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పారిశుద్ధ్యం, డ్రెయిన్లు శుభ్రపరచడానికి 55 మంది పనివారను, మంచినీటి ట్యాంకులు, చెరువులు శుభ్రపరచి క్లోరినేట్ చేయడానికి 22 మంది పనివారును, పైపులైన్ లీకేజీలను కట్టడానికి ఒకరికి విధులు కేటాయింపు జరిగిందని తెలిపారు. 27 ప్రాంతాలలో దోమల నివారణకు ఫాగింగ్, చేపట్టడం జరిగిందన్నారు. ముంపు గురైన ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లను అధికారుల పర్యవేక్షణలో కొనసాగుతున్నాయన్నాయని ఆ ప్రకటనలో జిల్లా కలెక్టర్ తెలిపారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా / Bank of Baroda
తాడేపల్లిగూడెం బ్రాంచ్, పశ్చిమ గోదావరి జిల్లా
అడ్వాన్స్ చెల్లించవలసిందిగా కోరుతూ ఋణగ్రహీతకు రీకాల్ నోటీసు
శ్రీమతి యరమనేడి కరుణ, భర్త : యరమనేడి సత్యనారాయణ, డి.నెం.4-172-24, ఆర్‌టిసి బస్టాండ్ రోడ్డు, సంజయ్ నగర్, తాడేపల్లిగూడెం.
డియర్ సర్ / మేడమ్,
సూచిక: మీ యొక్క గోల్డ్ లోన్ అకౌంట్ నెం.37140600009474
పైన తెలిపిన మీ ఋణ ఖాతా మీరు గడువు నాటికి బకాయి చెల్లించనందున తేది:07-07-2023న నిరర్థక ఆస్తి/ఓవర్ డ్యూగా పరిగణించబడినదని మేము తెలియజేస్తున్నాము.
కావున తేది:07-07-2023న ఎన్‌పిఏగా మారిన మొత్తం రూ.79,172/- (అక్షరాల డెబ్బై తొమ్మిది వేల నూట డెబ్బై రెండు రూపాయలు మాత్రమే) + ఇంకా విధించని వడ్డీతో సహా చెల్లించవలసినదిగా మేము కోరుచున్నాము. ఈ ప్రచురణ తేదీ నుండి 21 దినములలోగా, సదరు తేదీ నుండి మీరు చెల్లింపు చేయు తేదీ వరకు 8.05% వార్షిక వడ్డీ చొప్పున తదుపరి వడ్డీతో చెల్లించవలెను.
మీరు మా వద్ద తాకట్టు పెట్టిన బంగారం బహిరంగవేలం లేదా ప్రైవేట్ ఒప్పందం ద్వారా విక్రయించబడుతుంది. వివరముల కొరకు బ్రాంచ్ మేనేజర్, తాడేపల్లిగూడెం వారిని సంప్రదించగలరు.
తేది: 02-08-2023 — మీ విశ్వసనీయులు,
ప్రదేశం: తాడేపల్లిగూడెం — బ్రాంచ్ మేనేజర్

# చిన్నంపేటలో జూనియర్ కళాశాల ఏర్పాటుకు కసరత్తు



చాట్రాయి, ఆగస్టు1, ప్రభాతవార్త : చాట్రాయి మండలం చిన్నంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు కసరత్తు ముమ్మరంగా జరుగుతుంది. ఇటీవలే చిన్నంపేట హైస్కూల్లో జూనియర్ కళాశాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపగా పాఠశాలలో ఉన్న వసతులను పరిశీలించేందుకు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి.ప్రభాకర్ రావు మంగళవారం హై స్కూల్ కి వచ్చారు. హై స్కూల్ లో ఉన్న వసతులను క్షుణ్ణంగా పరిశీలించి తరగతి గదులు, టాయిలెట్స్, ఆట స్థలము అన్ని భేషుగ్గా ఉన్నాయని చెప్పారు. జూనియర్ కళాశాల ఏర్పాటు చేయుటకు హై స్కూల్ స్థలం అనుకూలంగా ఉందని త్వరలోనే ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ అనుమతి లభిస్తుందని చెప్పారు. విద్యార్థులు తల్లిదండ్రులు కూడా ప్రభుత్వ జూనియర్ కళాశాలపై దృష్టి సారించి కళాశాలలో చేర్పించేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వి.బ్రహ్మాచారి, చిన్నంపేట సహకార సంఘం చైర్మన్ పర్సా చెన్నారావు, విద్యా కమిటీ చైర్మన్ చింతా ఏసుబాబుతదితరులు పాల్గొన్నారు.

# మహాదేవపట్నంలో పేకాట స్థావరాలు పై పోలీసులు దాడి ...

## నలుగురు వ్యక్తులు ...రూ 10,700నగదు స్వాధీనం ...

ఉండి. ఆగస్టు 2.ప్రభాతవార్త : మండల పరిధిలోని మహాదేవపట్నం గ్రామంలో ని బొక్క వారి పాలెం లో పేకాట స్థావరాలపై ఉండి ఎస్సై కే గంగాధర్ రావు ఆధ్వర్యంలో బుధవారం దాడి చేశారు . ఈ దాడిలో నలుగురు పేకాటరాయుళ్లను అరెస్ట్ చేశారు .మీరు వద్ద నుండి రూ10,700నగదు,మూడు సెల్ ఫోన్లు స్వాధీనపరుచుకున్నారు . ఈ సందర్భంగా గంగాధర్ రావు మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు .అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన ప్రోత్సహించిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఎస్సై. గంగాధర్ రావు తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు .

బ్యాంక్ ఆఫ్ బరోడా / Bank of Baroda
తాడేపల్లిగూడెం బ్రాంచ్, పశ్చిమ గోదావరి జిల్లా
అడ్వాన్స్ చెల్లించవలసిందిగా కోరుతూ ఋణగ్రహీతకు రీకాల్ నోటీసు
శ్రీమతి యు. రజని, డి.నెం.4-172-24, సంజయ్ నగర్, 2వ వార్డు, తాడేపల్లిగూడెం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534101.
డియర్ సర్ / మేడమ్,
సూచిక: మీ యొక్క గోల్డ్ లోన్ అకౌంట్ నెం.37140600008759
పైన తెలిపిన మీ ఋణ ఖాతా మీరు గడువు నాటికి బకాయి చెల్లించనందున తేది:29-06-2023న నిరర్థక ఆస్తి/ఓవర్ డ్యూగా పరిగణించబడినదని మేము తెలియజేస్తున్నాము.
కావున తేది:29-06-2023న ఎన్‌పిఏగా మారిన మొత్తం రూ.1,31,529/- (అక్షరాల ఒక లక్ష ముప్పై ఒక్క వేల ఐదు వందల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) + ఇంకా విధించని వడ్డీతో సహా చెల్లించవలసినదిగా మేము కోరుచున్నాము. ఈ ప్రచురణ తేదీ నుండి 21 దినములలోగా, సదరు తేదీ నుండి మీరు చెల్లింపు చేయు తేదీ వరకు 7.07% వార్షిక వడ్డీ చొప్పున తదుపరి వడ్డీతో చెల్లించవలెను.
మీరు మా వద్ద తాకట్టు పెట్టిన బంగారం బహిరంగవేలం లేదా ప్రైవేట్ ఒప్పందం ద్వారా విక్రయించబడుతుంది. వివరముల కొరకు బ్రాంచ్ మేనేజర్, తాడేపల్లిగూడెం వారిని సంప్రదించగలరు.
తేది: 02-08-2023 — మీ విశ్వసనీయులు,
ప్రదేశం: తాడేపల్లిగూడెం — బ్రాంచ్ మేనేజర్

# వై ఎన్ కళాశాల లో నేషన్ ఫస్ట్

## - విద్యార్థులను చైతన్య పర్చిన మేజర్ జనరల్ రావు



నర్సాపురం, ప్రభాతవార్త : వై.న్ కళాశాల లో నేషన్ ఫస్ట్ పై అవగాహన శిభిరం నిర్వ హించారు. బుధవారం జరిగిన సెమినార్ కు ముఖ్య అతిథి గా విశిష్ట సేవ మెడల్ గ్రహీత , పరం విశిష్ట సేవ మెడల్ గ్రహీత మేజర్ జనరల్ బి.వెంకట రావు హాజరై విద్యార్థులను చైతన్య పర్చారు. అయన యూత్ ఫర్ నేషన్ కార్యక్రమం లో భాగం గా నేషన్ ఫస్ట్ అనే అంశం పై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అందరు విధి గా దేశాన్ని గౌరవించాలని, దేశం పట్ల బాధ్యతలు నిర్వర్తించాలని చెప్పారు. జాతీయ భద్రతా అంటే సరిహద్దులను రక్షించటం మాత్రమే కాదు, అంతర్గత భద్రత కు భంగం వాటిల్లకుండా చూసుకోవడం అని పేర్కొన్నారు. పిల్లలు బాగా చదువుకుని వృద్ధి లోకి రావాలని ఆశీర్వదిస్తూ, ఎంత ఎదిగిన ఎందు కాలిడినా దేశ ప్రయోజనానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి అని సూచించారు. ఈ కార్యక్రమం లో రీసెర్చ్ అండ్ అకాడమిక్ అడ్వైసర్ డా. అర్ . వి . సుబ్బారావు స్వాగతోపన్యాసం చేయగా , ఎంబిఏ విభాగాధిపతి డా. అర్. పార్థసారధి, ఐ క్యూ ఏ సి కో-ఆర్డినేటర్ డా. జి.సాయిబాబా, డీన్ అఫ్ అకాడమిక్ అఫైర్స్ డా. గంధం శ్రీ రామకృష్ణ , హెచ్ ఆర్ డి డైరెక్టర్ డా. చినిమిల్లి శ్రీనివాస్, హెచ్ ఒ డి అఫ్ ఆర్గానిక్ కెమిస్ట్రీ పొన్నాడ సుబ్రహ్మణ్యం డా. ఎల్ . రాజేంద్ర ప్రసాద్, డా. ఎం. వి . రావు , డా. అండై వెంకట రమణ, కుమారి కోటిపల్లి గీత, కు. గ్రంధి రూప తదితరులు పాల్గొన్నారు.

# వట్టి మాటలు కాదు.... గట్టి మేలే

## పేదలకు అండగా కొవ్వలి



ప్రభాతవార్త నరసాపురం : పేదలకు అండగా తన సోదరుడు కొవ్వలి రామ్మోహన్ నాయుడు నిలుస్తున్నారని కొవ్వలి ఫౌండేషన్ ఉపాధ్యక్షురాలు నిమ్మకాయల నీలిమ అన్నారు. బుధవారం కొవ్వలి ఫౌండేషన్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా నరసాపురం మండలం వేములదీవి కాపులకొడప గ్రామంలో నిరాశ్రయురాలైన వృద్ధురాలు ఉంగరాల సూర్యకాంతానికి కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ యతిరాజ రామ్మోహన్ నాయుడు ఆర్థికసాయం రూ 90 వేలుతో నిర్మించిన నూతన భవనాన్ని నిమ్మకాయల నీలిమ ప్రారంభించి మాట్లాడారు. కొవ్వలి ఫౌండేషన్ ప్రారంభమై ఏడాది గడుస్తున్నప్పటికి, తన సోదరుడు గత 25 సంవత్సరాల నుంచి సమాజానికి ఉపయోగ పడే ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి ఆపదలో ఉన్నవారిని ఆదుకున్నారని అన్నారు. అమెరికాలో వందలాదిమంది ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి ఉన్నతికి తోడ్పడ్డారని అన్నారు. ప్రమాదవశాత్తు కాళ్ళు కోల్పోయిన 100 మందికి కృత్రిమ కాళ్ళు అందజేశారని అన్నారు. కంటి వైద్య శిబిరాలతో కంటి పరీక్షలు చేయించి కళ్లజోళ్లు అందజేశారు. ఆపదలో ఉన్న పేదవారికి శస్త్ర చికిత్సల నిమిత్తం లక్షలాది రూపాయల ఆర్థికసాయం అందజేశారని అన్నారు. ప్రతీ నెల ఆక్యుపంక్చర్ వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. నర్సాపురం నియోజకవర్గంలో ప్రభుత్వ పాటశాలల్లోని విద్యార్థులందరికీ నోటు పుస్తకాలను కొవ్వలి ఫౌండేషన్ ద్వారా పంపిణీ చేశామని అన్నారు. ఎన్నో ఆధ్యాత్మిక, వైద్య, విద్యా, సామాజిక సేవా కార్యక్రమాలను విజయవంతంగా కొనసాగిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో నంద్యాల హనుమంతు, సంకు భాస్కర నాయుడు,, ఉంగరాల నాగ శ్రీను, నాగరాజు, దేవిరెడ్డి రామ చంద్రరావు, బళ్ల సత్యనారాయణ, బళ్ల సాయి, ఉంగరాల నాగేశ్వరరావు, దేవిరెడ్డీ ప్రసాద్, వడ్డే అకేష్, రేవు పద్మారావు, ముంగండ శివ, ముస్కుడి రవి, గుగ్గులపు బుజ్జిబాబు, నిమ్మకాయల బాబ్జీ, నంద్యాల బాబు, పంజా దినేష్, నందా రామకృష్ణ, గ్రంధి లక్ష్మి నాయుడు, కటకంశెట్టి పెద్దిరాజు, చామకూరి శ్రీనివాస్, చామకూరి రాంబాబు తదితరులు ఉన్నారు.



## చిన్న వెంకన్నను దర్శించుకున్న హీరో సాయిధరమ్ తేజ్



ద్వారకా తిరుమల (ప్రభాతవార్త): పవిత్ర పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయానికి సినీ హీరో సాయిధరమ్‌తేజ్ బుధవారం ఉదయం విచ్చేశారు. ఆయనకు ఆలయ అధికారులు పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకగా ప్రదక్షిణ అనంతరం స్వామి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఆలయ ముఖ మండపంలో పండితులు శేష వస్త్రాన్ని సమర్పించి వేద ఆశీర్వచనాలు అందించారు. అనంతరం అనివేటి కళ్యాణ మండపం ఆవరణలో అభిమానులు పెద్ద ఎత్తున సెల్ ఫోటోలు దిగి సందడి చేశారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



నల్లజర్ల (ప్రభాతవార్త): దూబచర్ల గ్రామంలో బి టౌన్ ఫుడ్ ప్లాజా నందు లయన్స్ క్లబ్ దూబచర్ల క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం క్లబ్ అధ్యక్షులు అంబటి శ్రీనివాసరావు అధ్యక్షతన మంగళవారం రాత్రి 8 గంటలకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గవర్నర్ గట్టిం మాణిక్యాలరావు మాజీ గవర్నర్ కె.వి కిషోర్ విచ్చేశారు. ఈ సందర్భంగా గట్టిం మాణిక్యాలరావు మాట్లాడుతూ 210 దేశాల్లో 14 లక్షల మంది సభ్యులు కలిగి లయన్స్ క్లబ్ సేవలు అందించడం చిన్న విషయం కాదన్నారు. రానున్న రోజుల్లోనూ జిల్లా క్లబ్ ద్వారా ఎన్నో కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నందున జిల్లాలోని క్లబ్బులన్నీ ఇదే ఉత్సాహంతో సమిష్టిగా కృషి చేయాలన్నారు. నూతన కమిటీ అధ్యక్షునిగా తెల్లా వాసు, కార్యదర్శిగా కాళ్ల మురళీకృష్ణ, కోశాధికారిగా నెక్కంటి వెంకటేష్ మరియు బోర్డు మెంబర్స్ తో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆరుగురు మహిళలకు 25 కేజీల బియ్యం వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వీస్ కోఆర్డినేటర్ సిహెచ్ అవినాష్ రాజు, రీజన్ చైర్మన్ ఎర్రరాజు, జోన్ చైర్మన్ వరప్రసాద్, తాతిన సత్యనారాయణ, కూచిపూడి ఉదయభాస్కర్, బూరుగుపల్లి ఆంజనేయులు, యోగా రాజారావు, మద్దుకూరి రామకృష్ణ, ఆచంట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కండ్ల కలక వ్యాపించకుండా కళ్ళజోళ్ళు పంపిణీ



మండవల్లి ఆగస్టు 2: (ప్రభాతవార్త) : ప్రస్తుత వర్షాకాలం కారణంగా కళ్ళ కలక సమస్య ఎక్కువగా ఉండటం దానివల్ల విద్యార్థులకు కళ్ళు కలకలు సోకే అవకాశం ఎక్కువగా ఉండటం అందుకు ముందస్తుగా ఏలూరు జిల్లా బిసి నాయకులు శౌంటి కుమారస్వామి కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. బుధవారం మండలంలోని కానుకొల్లు గ్రామంలోని అంగన్వాడీ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 300 మంది విద్యార్థులకు కుమారస్వామి కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కుమార్ స్వామి మాట్లాడుతూ వర్షాకాలంలో కండ్ల కలక ప్రభావం ఎక్కువగా ఉంటుందని, ఇది ఒకరి నుంచి ఒకరికి కంటి ద్వారా వ్యాపిస్తుందని దాని బారిన విద్యార్థులు పడకూడదనే తలంపుతో కళ్ళజోళ్ళు పంపిణీ చేశానన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాన్ని చేపట్టిన కుమారస్వామిని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు,ప్రముఖులు అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్ వై మాధవ కుమార్, ఉపాధ్యాయులు కర్రేళ్ళ శ్యాం కుమార్, భాగ్య కుమారి, శివ తదితరులు పాల్గొన్నారు.

# పేకేరులో వైద్య శిబిరం


ఇరగవరం , అత్తిలి - ఆగస్టు 2:( ప్రభాత వార్త ):ఇరగవరం మండలం పేకేరు గ్రామంలో కారుమూరి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా మెడికల్ హెల్త్ క్యాంపు ను రాష్ట్ర పౌరసరఫరాల వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు తనయులు కారుమూరి సునీల్ కుమార్ సందర్శించారు. క్యాంపు లో పాల్గొన్నవారికి సునీల్ మందులు పంపిణీ చేసారు . వైసీపీ నాయకులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు .

## అన్న కాంటీన్ వద్ద పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

అత్తిలి -ఆగస్టు 2( ప్రభాత వార్త ):తణుకు మాజీ శాసనసభ్యులు రాధాకృష్ణ ఆధ్వర్యంలో అత్తిలి టిడిపి కార్యాలయం వద్ద నడుస్తున్న అన్నా క్యాంటీన్ 323 వ రోజుకు చేరుకుంది.అత్తిలి గ్రామానికి చెందిన పి.ఎం.పి. సూరిబాబు కుమారుడు కుమారస్వామి పుట్టినరోజు సందర్భంగా అన్న క్యాంటీన్ నందు పేదలకు అన్నదానం చేశారు. అత్తిలి మండల టిడిపి అధ్యక్షుడు ఆనాల ఆదినారాయణ రావు, మాజీ ఏఎంసీ చైర్మన్ పోలిశెట్టి చంటి,దాసం బాబ్జి,మండల కార్యదర్శి అల్లి సత్యనారాయణ, అత్తిలి మండల బీసీ సెల్ అధ్యక్షుడు వరి శ్రీను, అత్తిలి మండల టిడిపి నాయకులు బోడపాటి సూర్యచంద్రరావు, పోలిశెట్టి రంగారావు,బలుసు వెంకటేశ్వరరావు,కొరపల్లి ప్రసాద్,చేకూరి రవి,కందుల చైతన్య, కాసా వీరభద్రుడు, దాసరి నాగరాజు, మస్తం దానయ్య ,బడేటి సత్యమూర్తి ,చిట్టాల పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికను అధ్వానంగా మార్చారు





ప్రభాతవార్త పాలకొల్లు : పాలకొల్లు స్మశాన వాటికను పాలకొల్లు శాసనసభ్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడు పరిశీలించారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఒక సుందరగా పార్కు మాదిరిగా ఈ స్మశాన వాటికను అభివృద్ధి చేస్తే ఈ ప్రభుత్వం వచ్చిన నాలుగు సంవత్సరాలు కాలంలో కనీసం మెయింటెనెన్స్ పనులు కూడా సరిగ్గా చేయకపోవడంతో పూర్తిగా పెయింటింగ్, లైట్లు, టైల్స్ పాడైపోయాయి. వెంటనే మళ్లీ ఈ కైలాస వనాన్ని సుందరంగా మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారుల ఆదేశించారు. అదేవిధంగా స్మశానం రోడ్ నుండి డంపింగ్ యార్డ్ ను షిఫ్ట్ చేసిన, మళ్లీ అక్కడే చెత్తను తీసుకొచ్చి వేయడం వల్ల పూర్తిగా దుర్వాసనతో చుట్టుపక్కల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే దీనిపై కూడా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



నర్సాపురం మండలం దర్భరేవులో తెలుగుదేశం ప్రచారం. ప్రభాతవార్త

### తిమ్మాపురం యువకులపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి : ఎమ్మార్పీఎస్ డిమాండ్



**ప్రభాతవార్త-ఏలూరు :** జిల్లాలోని తిమ్మాపురం గ్రామంలో ముగ్గురు యువకులను బంధించి తీవ్రస్థాయిలో గాయపరిచి హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో భీమడోలు రాష్ట్ర రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు బయ్యారపు రాజేష్ రావు, ఉభయగోదావరి జిల్లాల కో-ఆర్డినేటర్ కాశీ కృష్ణలు మాట్లాడుతూ ద్వారకాతిరుమల మండలంలోని తిమ్మాపురంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాలకు చెందిన ముగ్గురు వ్యక్తులు కోళ్లు దొంగతనం చేశారని నెపం వేసి వారిని వారి ఇంటి దగ్గర నుండి బలవంతంగా కిడ్నాప్ చేసి రాత్రి 7 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు పొలం గట్లు మీద రేకుల షెడ్ లోకి తీసుకెళ్లి ఆ ముగ్గురు వ్యక్తులను వివస్త్రలను చేసి శరీరంలోని అంతర్గత భాగాలపై కాలుతో, కటింగ్ బ్లేర్ తో దాడి చేసి చిత్రహింసలకు గురిచేసి చంపటానికి ప్రయత్నించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందువల్ల యువకులపై భౌతిక దాడికి పాల్పడి హత్యాయత్నాన్ని ప్రయత్నించిన వారందరిపై ఎస్సి ఎస్టి అట్రాసిటీతో పాటు హత్యాయత్నం కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా నాయకురాలు నమ్మిన లక్ష్మీ, ఎంఎస్పి జిల్లా నాయకులు అయినపర్తి మాధవరావు, ద్వారకా తిరుమల కన్వీనర్ మద్దాల వెంకటేశ్వరావు, తిమ్మాపురం కన్వీనర్ కిషోర్, రామారావు, ప్రెసిడెంట్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ సంపూర్ణ పోషణతో బావితరాలకు సంపూర్ణ ఆరోగ్యం- జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి

కైకలూరు,ఆగస్టు,2(ప్రభాతవార్త): గర్భిణీలు, బాలింతలు, ఆరేళ్ల లోపు చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు వైఎస్ఆర్. సంపూర్ణ పోషణ కింద వారి ఇళ్ల వద్దకే పౌష్టికాహార కిట్లను ప్రభుత్వం అందిస్తుందని ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ బి లావణ్యవేణి తెలిపారు. బుధవారం కైకలూరు సిఎన్ఆర్ గార్డెన్స్ లో జిల్లా స్త్రీ , శిశుసంక్షేమశాఖ ఆద్వర్యంలో వై.ఎస్.ఆర్. సంపూర్ణపోషణ-ఇంటికే రేషన్ పథకాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి,ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా జెసి లావణ్యవేణి మాట్లాడుతూ జిల్లాలో వై.ఎస్.ఆర్. సంపూర్ణపోషణ రేషన్ కింద 21,555 మంది గర్భవతులు, బాలింతలకు టేక్ హోం రేషన్ కిట్స్ అందించడం జరుగుతుందన్నారు. గర్బణీస్త్రీలకు, బాలింతలకు వై.ఎస్.ఆర్. సంపూర్ణపోషణ రేషన్ కిట్లు పంపిణీ వల్ల వారికి మెరుగైన ఆరోగ్యం సమకూర్చి తల్లి, శిశువు క్షేమంగా ఉంటారని తెలిపారు. ఏలూరు జిల్లాలో 10 ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలో 2,225 సెంటర్లలో టేక్ హోం రేషన్ పథకం ద్వారా 9334 మంది గర్భవతులు, 7519 మంది బాలింతలకు అలాగే గిరిజన మండలాల్లో 2492 మంది గర్భవతులు, 2210 మంది బాలింతలకు లబ్దిచేకూరుతుందన్నారు. జిల్లాలో టేక్ హోం రేషన్ వైఎస్ఆర్. సంపూర్ణ పోషణ కిట్లో మూడు కిలోల నాణ్యమైన బియ్యం, కిలో కందిపప్పు, అరలీటరు పామాయిల్, ఐదు లీటర్ల పాలు, రెండు కిలోల రాగిపిండి, కిలో అటుకులు, పావుకిలో బెల్లం పావుకిలో వేరుశనగ చిక్కీలు, పావుకిలో కర్జూరం, 25 కోడిగ్రుడ్లు(13 గుడ్లు ఒకసారి, 12 గుడ్లు మరోసారి) అందించడం జరుగుతుందన్నారు. గిరిజన మండలాల్లో అయితే అధనంగా రెండు కిలోల మల్టీగ్రైన్ ఆటా, పావుకిలో వేరుశనగ చిక్కీ, పావుకిలో బెల్లం అధనంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. వీటిని గర్భిణీస్త్రీలు, బాలింతలతోపాటు పిల్లలకు బాలామృతాన్ని కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. వీటి ద్వారా రక్తహీనతను అధికమించి సంపూర్ణమైన ఆరోగ్యం పొంది ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలన్నారు. ఎమ్మెల్యే డిఎన్నార్ మాట్లాడుతూ టేక్ హోం రేషన్, వైఎస్ఆర్. సంపూర్ణ పోషణ అనే పథకం ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాస్థాయిలో కైకలూరులో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. గ్రామ సర్పంచ్ లు తమ గ్రామాల్లో ఉన్న గర్భిణీ బాలింతలను గుర్తించి వారి మంచి చెడ్డలు మన గ్రామ బిడ్డలుగా



పర్యవేక్షించాలని శాసన సభ్యులు కోరారు. ఈ పోషకాహారం ద్వారా బాలింతలకు, గర్బణీస్త్రీలకు, చంటిపిల్లలకు, రక్తహీనత లేకుండా వారి ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా మాతా శిశు వు మరణాలు సంభవించకుండా ఉంటాయన్నారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ పిడి పద్మావతి, డిఎస్ఓ సత్యనారాయణరాజు, ఎంపిపిలు ఎ. కృష్ణమోహన్, బి. దుర్గాప్రసాద్, ఆర్. సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ డి. నవరత్నకుమారి, జెడ్పిటిసి యం. విజయలక్ష్మి, హౌసింగ్ డైరెక్టర్ జి. సంధ్య, ఎఎంసి చైర్మన్ డి. పుష్పవతి, వైస్. చైర్మన్ జహీర్, వివిధ ప్రజా ప్రతినిధులు, లబ్దిదారులు, జిల్లాలోని సిడిపివోలు, అంగన్ వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఏటిగట్టు పనులు పై మాధవ్ ఆరోపణలు



నరసాపురం ప్రభాతవార్త : నరసాపురం పొన్నపల్లి లో ఏటిగట్టు పనులనుహౌబుధవారం నరసాపురం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవనాయుడుహౌపరిశీలించారు.హౌగత ఏడాది వరద ఉధృతిహౌకి ఏటిగట్టు కొట్టుకుపోవడంతో ఈ వేసవి లోపు ఏటిగట్టు పటిష్ఠ పనులు పూర్తి చెయ్యాలనిహౌప్రభుత్వం రూ. 26.32 కోట్లు మంజూరు చేశారు. వేసవి కాలంలో పూర్తి చేయవలసినహౌపని ఇప్పటికిహౌపూర్తి కాలేదనిహౌఅన్నారు. వరద సమయంలో హడావుడిగాహౌపని చేస్తున్నారని అన్నారు. నాణ్యత లేని రాళ్ల ను వినియోగించిన అధికారులు పర్యవేక్షణ చేయకపోవడం దారుణం అన్నారు. ప్రభుత్వం గతంలో తిరస్కరించిన క్వారీ నుంచి నాణ్యత లేని రాళ్లు ను పనులు కు సరఫరా చేస్తున్నారనిహౌఆయన అన్నారు. ఇద్దరు ప్రజాప్రతినిధులు బినామీ పేర్లతో బంధువులకుహౌపనులు అప్పగించారన్నారు. ఈ కారణంతోనే అధికారులు పర్యవేక్షణ చేయడానికి వెనకడుగుహౌవేస్తున్నారన్నారు. రాష్ట్ర స్థాయిలో ఈ ఇద్దరు ప్రజాప్రతినిధులు ప్రాబల్యం తోనే పనులు జరగడం తో అధికారులు పై ఒత్తిడి పెరిగిపోయి పర్యవేక్షణ చేయడం లేదని అన్నారు. ఏటిగట్టు పనుల్లో కోట్ల రూపాయల భారీ అవినీతి జరిగిందని మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు అన్నారు. ఏటిగట్టు నిర్మాణంలో ఒక నిర్ణితమైనహౌసైజు రాయిని వాడాలి కానీ సరైన పరిణామం లేకుండా పనులుహౌచేస్తున్నారు. పిండి పిండి అయిపోతున్న రాళ్లుహౌతెచ్చి ఎప్పుడుహౌవాడితో వుండేహౌవశిష్ఠ గోదావరి ఏటిగట్టు పనులకు ఉపయోగిస్తే వరద ప్రభావం మరింత పెరిగితే పట్టణములోహౌవందలాది జీవితాలు రోడ్డుపాలు అవుతాయనిహౌతెలిసిన ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడం బట్టి ప్రజలు అర్ధంహౌచేసుకోవాలన్నారు.హౌప్రజలు ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఈ పనులపైహౌఎంత రాజకీయ వత్తిడిహౌఉందోహౌతెలుస్తుందనిహౌఅన్నారు. ఏటిగట్టు నిర్మాణానికి నాణ్యమైన రాళ్లనుహౌవాడేలాహౌప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.హౌఏటిగట్టుహౌపనులహౌనాణ్యత లోపాలు పై విజిలెన్స్ ఎంక్వరీ హౌచేయాలని నరసాపురం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు డిమాండ్ చేశారు.

## వేలేరుపాడు మండలం చిగురుమామిడి, బోయినపల్లిలో పర్యటించిన జెసి లావణ్య -నిత్యావసర వస్తువుల పంపిణీపై లబ్దిదారులను ఆరా తీసిన జేసి




ఏలూరు/వేలేరుపాడు : వరద ముంపు ప్రాంతాలైన వేలేరుపాడు మండలం చిగురుమామిడి, బోయినపల్లి వరద ప్రభావిత గ్రామాల్లో బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి పర్యటించారు. ఈ సందర్భంగా సంబంధిత గ్రామస్థులతో మాట్లాడుతూ వారికి ప్రభుత్వం తరపున అందిన నిత్యావసర వస్తువులు, కూరగాయలు, పంపిణీపై ఆరాతీశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్థులు తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. చిగురుమామిడి గ్రామంలో దాసబోయిన మంగమ్మను జాయింట్ కలెక్టర్ పరామర్శించి వారికి అందిన నిత్యావసర వస్తువుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సదరు ఆసామి జీలుగుమిల్లి మండలం చల్లావారిగూడెం నిర్వాసితుల కాలనీలో నివాసం ఉండగా ఆగస్టు 1వ తేదీన 25 కేజీల బియ్యం, కిలో కందిపప్పు, లీటరు పామాయిల్, ఐదున్నర కిలోల కూరగాయలు పొందియున్నట్లు తెలిపారు. అనంతరం వేలేరుపాడు మండలం చిగురుమామిడి గ్రామానికి చెందిన 190 కుటుంబాలు, జంగారెడ్డిగూడెంలోని నిర్వాసిత కాలనీలో తల దాచుకోవడం జరిగింది. వారికి నిత్యావసరాలపంపిణీపై జాయింట్ కలెక్టర్ దర్యాప్తుచేశారు. ఈ సందర్భంలో వారికి ప్రత్యేకంగా రెండు ఆటోల్లోచాల్లావారిగూడెం, బొల్లపల్లిలకు నిత్యావసర వస్తువులు తీసుకువెళ్లి పంపిణీ చేసినట్లు గుర్తించారు. చిగురుమామిడికి చెందిన చంద్రుగొండ్ర వరలక్ష్మి నిత్యావసర వస్తువులుపొందియున్నారని తెలియజేశారు. వేలేరుపాడుమండలం కట్కూరు, కోయిదా పంచాయితీల పరిధిలో 15 గ్రామాలు రోడ్లన్ని వరద ముంపుకు గురికావడంతో రాకపోకలు ఇబ్బంది అగుటచే ప్రభుత్వం వెంటనే యుద్ధప్రాతిపధికన ఐదు ఫిషర్మేన్ బోట్స్, 6 ఎన్ డిఆర్ఎఫ్ బోట్లు, రెండు లాంచీల ద్వారా నిత్యావసరవస్తువులు సదరు గ్రామాలకు తీసుకువెళ్లి వరద బాధితులకు మూడు నెలల ముందస్తు బియ్యం పంపిణీ చేయడం జరిగిందన్నారు. కోయిదాలో 537, కట్కూరులో 328 కుటుంబాలకు ముందుగా కిలో కందిపప్పు, లీటరు పామాయిల్, ఆగస్టు 1వ తేదీన పంపిణీ చేయడం జరిగిందన్నారు. 25 కేజీల చొప్పున బియ్యం ప్రస్తుతం పంపిణీ జరుగుతుందన్నారు. నిత్యావసర సరుకులకు సంబంధించి వేలేరుపాడు మండలంలో 3742, కుక్కునూరు మండలంలో 2584 వెరశి 6,326 మంది వరద బాధుతులను గుర్తించి 97 శాతం ఇప్పటికే పంపిణీ జరిగిందన్నారు. కుక్కునూరు మండలం కొవ్వాక ఆర్అండ్ఆర్ కాలనీలో వేలేరుపాడు మండలం రుద్రంకోట గ్రామానికి చెందిన కొక్కిరిపాటి రవీంధ్ర, యాతం శ్రీనివాసులును విచారణ చేయగా సదరు ఇరువురు ముందుగానే మూడు నెలల ముందస్తు బియ్యం పొందియున్నారని గుర్తించడం జరిగిందన్నారు. ఆగస్టు 1వ తేదీన కిలో కందిపప్పు, లీటరు పామాయిల్ పొందారన్నారు. బుధవారం కూడా పంపిణీ జరుగుతున్నదని మొత్తం రుద్రంకోటకు చెందిన 396 మంది వరద బాధితులకుగాను 326 మందికి పంపిణీ జరిగిందని డిఎస్ఓ దర్యాప్తులో తేలిందన్నారు.

## మణిపూర్ దోషులను కఠినంగా శిక్షించాలి: పోడూరు యుపిఏ




పోడూరు, ఆగష్టు 02, ప్రభాత వార్త : మణిపూర్ లో జరిగిన ఘోర ఘటనలపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించి దోషులను కఠినంగా శిక్షించాలని పోడూరు మండల యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ నాయకులు కోరారు.బుధవారం సాయంత్రం పోడూరు మండల యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ నాయకులు పాస్టర్స్ అధ్యక్షులు జిఎస్.కుమార్,వైస్ ప్రెసిడెంట్ బీడీవి.ప్రసాద్, ప్రధాన కార్యదర్శి యస్.యోసేపు రాజు,కోశాధికారీ వై.కిషన్ కుమార్, ఆధ్వర్యంలో మణిపూర్ లో ప్రజలపై, క్రైస్తవులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ పోడూరు మార్కెట్ వద్ద నుండి కవిటం ప్రధాన రహదారుల జంక్షన్ వద్ద వరకు శాంతియుతమైన నిరసన ర్యాలీని నిర్వహించారు. కవిటం జంక్షన్లో మానవహారాన్ని, ప్రత్యేక మోకాళ్ల ప్రార్ధనలు నిర్వహించి అనంతరం నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్,మీడియా వింగ్,రాష్ట్ర అధ్యక్షులు గుత్తుల సాల్మాన్ దొర, మాట్లాడుతూ మణిపూర్ లో జరుగుతున్న ప్రజలపై, క్రైస్తవులపై దాడులను,చర్చిల ధ్వంసంపై కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోని, దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు.ఇద్దరు ఆదివాసీల స్త్రీలను వివస్త్రలను చేసి, ఊరేగించిన ఘటనతో యావత్ భారతదేశం సిగ్గు పడాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సందర్భంలో మణిపూర్ ప్రజలు, క్రైస్తవులు పూర్తిగా అభద్రత భావానికి లోనయ్యారన్నారు. దాడిలో నష్టపోయిన ప్రజలు, క్రైస్తవులంతా భారతీయులేననీ, క్రైస్తవులపై జరుగుతున్న దాడులను కేంద్రంలో ఉన్న అధికారులు కలుగజేసుకొని వెంటనే స్పందించాలని కోరారు.ఈ క్రమంలో దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పోడూరు మండల యునైటెడ్ పాస్టర్స్ అస్సోసియేషన్ జాయింట్ సెక్రటరీ బీ.ప్రకాష్ రాజ్,జాయింట ట్రెజరర్ యన్.రాజబాబు,సీహెచ్.రాజు,కందికట్ల సహోదరులు,ఆర్.మధు,జీవివి.సుబ్బారావు,యాళ్ళడేవిడ్,థామస్,పమ్మి లాజరస్,సీహెచ్. ఇశ్రాయేలు,కే. నోవహు,జై.జాన్ పాల్,యన్.జశ్వంత్ లాల్,వి.రత్నరాజు టీం(పెనుమదం) టీ.యేసురత్నం, డీ.యేసురత్నం,ప్రేమానందం, యం.జాషువాపాల్,మరియు క్రిస్టియన్ యూత్,మహిళలు, మండల సంఘాల సభ్యులు,క్రైస్తవులు పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ కె ఆర్ లో వెబ్ ఆప్షన్ నమోదుకు జి సి సి సెంటర్




భీమవరం ఆగస్టు 2 ప్రభాతవార్త : ఇంజనీరింగ్ వెబ్ ఆప్షన్స్ నమోదుకు ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల జనరల్ కంప్యూటర్ సెంటర్ (జిసిసి) లో హెల్ప్ లైన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం జగపతి రాజు తెలిపారు. బుధవారం ఆయన మీడియాకు వివరాల అందిస్తూ ఇంజనీరింగ్ వెబ్ ఆప్షన్ నమోదులో విద్యార్థులు తమ ఇష్టమైన గ్రూపులు, తాము చేరాలనుకున్న కళాశాలలు అందుకు సంబంధించి సక్రమంగా నమోదు చేసుకునేందుకు అనుభవిజ్ఞులైన నిపుణులతో జనరల్ కంప్యూటర్ సెంటర్ లో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వెబ్ ఆప్షన్స్ సక్రమంగా నమోదు చేసుకుంటే ఎంతో ఉపయోగ ఉంటుందన్నారు. కార్యక్రమంలో, కళాశాల డెవలప్మెంట్ విభాగం హెడ్, ఐటి డిపార్ట్మెంట్ హెడ్, మరియు జిసిసి సెంటర్ ఇంచార్జ్ డాక్టర్ బి హెచ్ వి ఎన్ రామకృష్ణమరాజు, టెక్నాలజీ సెంటర్ హెడ్ డాక్టర్ డాక్టర్ ఎన్ గోపాలకృష్ణమూర్తి, అడ్మినిస్ట్రేషన్ విభాగానికి చెందిన వి సూర్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## అనుభవజ్ఞులైన పాలకులు లేని లోటు రాష్ట్రంలో స్పష్టంగా కనిపిస్తుంది : టిడిపి నేత బడేటి విమర్శ



ప్రభాతవార్త-ఏలూరు : అనుభవజుడైన పాలకుడు లేని లోటు రాష్ట్రంలో స్పష్టంగా కనిపిస్తోందని, రానున్న ఎన్నికల్లో అనుభవజ్ఞులైన టిడిపి అధినేత చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేస్తేనే రాష్ట్రానికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి బడేటి చంటి పేర్కొన్నారు. బుధవారం ఏలూరు కొత్తపేట వాటర్ ట్యాంక్ వద్ద నుంచి టిడిపి చేపట్టిన మహాశక్తి ప్రచార యాత్ర ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బడేటి చంటి మహిళలతో సభ నిర్వహించి టిడిపి మినీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. వైసిపి ప్రభుత్వం ప్రజలను ఏవిధంగా మోసగిస్తుందో వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి పాలనలోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమని, ముఖ్యంగా మహిళలకు బంగారు భవిష్యత్తు కావాలంటే టిడిపిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అసమర్థ పాలనతో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి, యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేశారని ఆందోళన వ్యక్తం చేశారు. నవరత్నాల పేరుతో రాష్ట్ర ప్రజలను నయవంచన చేస్తూ రాష్ట్రాన్ని దివాలా దిశగా తీసుకువెళ్లారని, వైసిపి ప్రభుత్వ రాక్షస పాలనలో రాష్ట్రంలోని అన్ని రంగాలు నిర్వీర్యం అయిపోయాయని ఆయన ఆరోపించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా కొన్ని ప్రాంతాల్లో సర్వం కోల్పోయిన ప్రజలు తిండి, నీరు లేక ఇబ్బందులు పడుతున్నా ముఖ్యమంత్రి పట్టించుకోకపోవడం దారుణమని బడేటి చంటి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

## జంగారెడ్డిగూడెం పోలీస్‌స్టేషన్ తనిఖీచేసిన ఎస్పీ



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం పోలీస్‌స్టేషన్‌ను బుధవారం జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ ఆవరణను పరిశీలన చేసి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పోలీస్‌సిబ్బందికి సూచించారు. గంజాయి కేసుల్లో నిందితులపై సస్పెక్ట్ షీట్‌లను ఓపెన్‌చేయాలని ఆదేశించారు. సైబర్ నేరాలు, లోన్ యాప్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షన, మహిళా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వాలన్నారు. అనంతరం సీఐ కార్యాలయాన్ని పరిశీలించారు. ఆమె వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఎంపీడీఓ కార్యాలయం ఆధునీకరణ పనులను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజ్



మొగల్తూరు ఆగస్టు 1 ప్రభాతవార్త : మొగల్తూరు మండలం స్థానిక ఎంపిడివో కార్యలయంలో రూ 15 లక్షల రూపాయల నిధులతో జరుగుతున్న ఆధునికీకరణ పనులను మగళవాం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ,నరసాపురం శాసనసభ్యుడు ముదునూరి ప్రసాద్ రాజ్ అధికారులతో కలసి పనులను పరిశీంచారు ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. రాజి పడకుండా నాణ్యతా ప్రమాణాలతో పనులు జరపాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించే ప్రభుత్వ కార్యాలయం సుందరీకరణ తీర్చిదిద్దాలన్నారు. ఈ పరిశీలనలో మండల తహసిల్దార్ అనిత కుమారి, మండల పరిషత్ అధికారి యు బాబ్జీ రాజు, సొసైటీ అధ్యక్షులు మొట్టపల్లి రాంబాస్కర్, సర్పంచ్ జెడ్పీటీసీ తిరుమాణి బాపూజి , అందే భుజంగరావు, కైలా సుబ్బారావు, తెన్నేటి గిరి, రేవు రాంబాబు, బాబి తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ కార్యాలయం ముట్టడి



జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : సీఐటీయు ఆధ్వర్యంలో మంగళవారం పారిశుద్ధ్య కార్మికులు జంగారెడ్డిగూడెం మున్సిపల్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. విధులను బహిష్కరించి మున్సిపల్ గేటు వద్ద ఆందోళనచేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయు అధ్యక్షుడు పసల సూర్యారావు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారం నిమిత్తం మున్సిపల్ ముట్టడి కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుందని, అందువల్ల ఇక్కడ కార్మికులు మున్సిపల్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం చేపట్టామన్నారు. అధికారులను ఏ ఒక్కరినీ విధులకు వెళ్ళనీయకుండా అడ్డుకున్నారు. జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత మున్సిపల్ కార్మికులకు నష్టమే గాని లాభం చేకూర్చేపని ఏ ఒక్కటిచేయలేదని ఆరోపించారు. మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని తమ ప్రధాన డిమాండ్లని పేర్కొన్నారు. సీఐటీయు టౌన్ కార్యదర్శి షేక్ సుభాషిణి మాట్లాడుతూ ప్రభుత్వానికి పలు పర్యాయాలు వినతులు అందించినా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో కార్యాలయం ముట్టడి కార్యక్రమం చేపట్టవలసి వచ్చిందన్నారు. శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేస్తుంటే అధికారులు పోలీసులను పిలిపించి, దాడి చేయించాలని చూస్తున్నారని వాపోయారు. వెంటనే ఈ సమస్య పరిష్కారం కాకపోయినా, ప్రభుత్వం స్పందించకపోయినా ఆగస్టు 7వ తేదిన కలెక్టరేట్ ముట్టడి చేస్తామని, అప్పటికి ప్రభుత్వంస్పందించకపోతే ఆగస్టు 17వ తేది తర్వాత రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. మున్సిపల్ కమిషనర్ పి.భవానీప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జగరకుండా ఎస్సై సాగర్‌బాబు పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు సీనియర్ నాయకులు చల్లారి మాణిక్యాలరావు, సంఘ అధ్యక్షుడు బి.బాలరాజు, కార్యదర్శి జి.లక్ష్మణ్,వేల్పుల రాజు, వెంకటేష్, ఇంజనీరింగ్ వర్కర్స్ కొత్తూరు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల ఆవశ్యకత అందరికీ తెలియజేయాలి



లింగపాలెం ప్రభాతవార్త ఆగస్టు 1....తల్లిపాల ఆవశ్యకతను సమాజంలో తల్లులందరికీ తెలియజేయాలని కె. గోకవరం పి హెచ్సి వైద్యాధికారి డాక్టర్ ఆర్ కృష్ణ కిషోర్ సూచించారు.మంగళవారం పిహెచ్సిలో జరిగిన ఆశా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డల్లో వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తాయని వెలెగిన తల్లిపాల ఆవశ్యకత పై అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు.ఈ నెల ఒకటో తేదీ నుండి ఎనిమిది రోజులపాటు జరిగే వారోత్సవాల్లో అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ మేరకు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు .కార్యక్రమంలో వైద్యాధికారిణి డాక్టర్ ఆబిద, ఆరోగ్య విస్తరణ అధికారి అబ్రార్ హుస్సేన్, ఉమామహేశ్వరరావు, రాణి తదితరులు పాల్గొన్నారు.

## సామాన్య ప్రయాణికుడికి ఆటో మూల సాధనం .. సిఐ దాస్

### 5 గురు ఆటో డ్రైవర్లకు సత్కారం



భీమవరం ఆగస్టు 1 ప్రభాతవార్త : రాత్రైనా, పగలైనా వర్షమైనా, ఎండైనా ఎలాంటి సమయమైనా ఒక్క పిలుపుతో మనం చేరాల్సిన చోటుకి చేర్చేవాడు ఆటో డ్రైవర్ అని, సామాన్య ప్రయాణికుడికి ఆటో మూల సాధనమని భీమవరం ట్రాఫిక్ సిఐ జి దాస్ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, భీమవరం ఆటో యూనియన్ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవం, 5 గురు ఆటో డ్రైవర్లకు సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. సిఐ దాస్ మాట్లాడుతూ సామాన్య మానవునికి దగ్గర దూరం లేకుండా ఆటో ఒక ప్రయాణ సాధనంగా ఉంటుందని, ఎంతో మంది ఆటోలపై జీవనం సాగిస్తున్నారని, అందరూ ఖచ్చితంగా నిబంధనలను పాటిస్తూ ప్రయాణికులకు గమ్య స్థానాలకు చేర్చాలని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ గుర్రపు బళ్ళు, రిక్షాలు మరెన్నో ప్రయాణ సాధనాలుగా ఉండగని, జనాభా పట్టణాలు పెరగడంతో రెండు దశాబ్దాలుగా ఆటో ప్రయాణ సాధనంగా సామాన్యులకు అనుకూలంగా ఉన్నాయని అన్నారు. లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు నరహరిశెట్టి కృష్ణ మాట్లాడుతూ సీనియర్ డ్రైవర్లు 5 గురిని పెంటకోట శివరాం, గేదెల యాకోబు, కొక్కిరగడ్డ ఏసు రత్నం, జాన్ విక్టర్, పల్లయ్యలను సత్కరించామని తెలిపారు. అనంతరం పాత బస్టాండ్ నుంచి అంబేద్కర్ సెంటర్, బాంబే స్వీట్ సెంటర్ మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఆటో యూనియన్ నాయకులు పంపన గోపి, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన మద్ది ఆలయం



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : మండలంలోని గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామివారి ఆలయం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. స్వామివారికి అత్యంత ప్రీతికరమైన రోజు కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి, దర్శించుకున్నారు. రేవల్ల రాధాకృష్ణ భక్త సమాజం, తెల్లిగూడెం వారిచే హనుమాన్ చాలీసా పారాయణ చేశారు. మధ్యాహ్నం 1 గంట వరకు దేవస్థానానికి వివిధ సేవల రూపేణా ఒక లక్షా 27వేల 609 రూపాయలు ఆదాయం సమకూరింది. సుమారు 800మంది భక్తులు నిత్యాన్నదాన సత్రంలో అన్నప్రసాద వినియోగించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రంగారావు పర్యవేక్షించారని ఆలయ ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కీసర సరిత విజయభాస్కర్‌రెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.

## జగనన్న సురక్ష సేవలు అందించడం లో జిల్లా 2వ స్థానం :కలెక్టర్ పి. ప్రశాంతి



భీమవరం ఆగస్ట్ 1 ప్రభాతవార్త : జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు అవసరమైన సర్వీస్ లను అందజేయడంలో మన జిల్లా రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ శ్రీ పి.ప్రశాంతి తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పత్రికా విలేకరులతో సమావేశమై జగనన్న సురక్ష, లంక గ్రామాల్లో వరదలు, ఓట్ల నమోదు, జగనన్నకు చెబుదాం అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని జులై 1 నుండి నెలరోజుల పాటు నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలోని 6,40,108 కుటుంబాలకు గాను, వాటిలో 6,07,072 కుటుంబాలలో 9,532 ఇది వాలంటరీ ద్వారా సర్వే చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని 535 గ్రామ వార్డు సచివాలయాలలో 16 విడతలుగా జగనన్న సురక్ష గ్రామసభలు నిర్వహించడం జరిగిందన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 2,13,429 కుల ధృవీకరణ పత్రాలు, 2,09,816 ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, 93 వివాహ ధ్రువీకరణ పత్రాలు, 11,551 ఆధార్ కు ఫోన్ నెంబర్ అనుసంధానం, 486 జనన ధ్రువీకరణ పత్రాలు, 575 మరణ ధ్రువీకరణ పత్రాలు, 250 మ్యుటేషన్ ధ్రువీకరణలు, 422 కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రాలు, 61,937 సిసిఆర్సి కార్డులు, 2,847 కొత్త, స్ప్లిట్ చేసిన రైస్ కార్డులు, 388 హౌస్ హోల్డ్ మ్యాపింగ్ విభజన, 1,46,813 ఇతర ధ్రువీకరణ పత్రాలు మొత్తం 6,48,607 సర్వీసులను అందజేయడం జరిగిందన్నారు. గతంలో ఇన్నిధిన ధ్రువీకరణ పత్రాలకి అంత ప్రాధాన్యత ఇచ్చేవారు కాదని, ఇప్పుడు విదేశాలకు వెళ్లాలంటే తప్పనిసరిగా జన్మదిన పత్రం అవసరం అని ఈ సందర్భంగా తెలిపారు. గతంలో ప్రజలు ఎంతో వ్యయ ప్రయాసలతో కూడి సర్వీసులను పొందవలసి వచ్చేదని, ఇప్పుడు వారికి దగ్గరలోనే ఉచితంగా సర్వీసులు అందజేయడం ఎంత గొప్ప విషయం అన్నారు. లంకల్లో నేటికీ వరద నీరు ఉంది :కలెక్టర్ జిల్లాలోని యలమంచిలి లంక, ఆచంట, నరసాపురం లంక గ్రామాలు లోతట్టు ప్రాంతాల్లో వరద తాకిడికి గురై నేటికీ నీరు నిలిచి ఉందన్నారు. ఆయా గ్రామాలకు బోట్స్ ద్వారానే ప్రజలకు కావలసిన సేవలను అందజేయడం జరుగుచున్నదన్నారు. గోదావరి వరద ఉధృతి తగ్గినను లోతట్టుగా ఉండటం వలన నెమ్మదిగా నీరు తగ్గుతుందని తెలిపారు. నేటితో మొదటి స్థాయి హెచ్చరికను కూడా తొలగించడం జరిగిందన్నారు. రానున్న రెండు, మూడు రోజులు పునరావాస కేంద్రాలను కొనసాగించడం జరుగుతుందని, అలాగే కొన్ని పునరావాస కేంద్రాల వద్ద గ్రామాల్లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పునరావాస కేంద్రాలు నుండి వారి గ్రామాలకు వెళ్లే సమయంలో ప్రతి కుటుంబానికి రూ.2,000/- లు చొప్పున, అలాగే కుటుంబంలో ఒక్కరే ఉంటే రూ. 1,000/- లు చొప్పున వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. గోదావరి వరదల తో ప్రభావితమైన లంక గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టడంతో పాటు, బ్లీచ్ చల్లి మంచినీటి ప్యాకెట్లను పంపిణీ చేయడం జరుగుచున్నదని తెలిపారు. ఇదు లంక గ్రామాల్లో విద్యుదాఘాతంతో మరణించిన వారి కుటుంబాలకు ఇప్పించడం జరిగిందన్నారు. ఎస్ డి ఆర్ ఎఫ్ నిధుల నుండి రోజులపాటు ఒక్కొక్క పశువుకు దాణాను అందజేయడం జరుగుతుందన్నారు. గోదావరి ఏటి గట్టు పటిష్టతకు ప్రతిపాదనలను సిద్ధం చేసి నిధులు మంజూరుకు పంపడం జరిగిందని తెలిపారు. స్టూడెంట్ సర్వే, ఏ టీకేట్లు పటిష్టతకు అత్యవసర నిధులు కేటాయింపును కోరడం జరిగిందన్నారు. ఓట్ల నమోదులో అపోహలకు తావు లేదని, నమోదు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించడం జరుగుచున్నదన్నారు. ప్రస్తుతం మరణించిన వారి వివరాలను సేకరించి ఓట్లు తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికైతే ఎక్కువమంది కుటుంబాలు నివాసం ఉండటం వలన డోర్ నెంబర్ తో ఓట్లు నమోదు అవ్వడం జరిగిందని, అంతేకానీ ఒకే డోర్ నెంబర్ లో ఎక్కువ ఓట్లు నమోదు అవ్వడం కాదని, ఇటువంటి ప్రచారాలను నమ్మవద్దని తెలిపారు. ఏదైనా ఆరోపణలు వచ్చినప్పుడు వాస్తవాలతో అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి మూడు అంచెల పరిశీలన ఉంటుందని, క్షేత్రస్థాయిలో అధికారులు అర్జీ దారిని వివరాలు తీసుకున్న అనంతరం ఫోటోలతో సహా అప్లోడ్ చేయడం జరుగుతుందన్నారు. అర్జీదారుని ఫీడ్ బ్యాక్ ను కూడా తెలుసుకోవడం జరుగుతుందని, ఒకవేళ అర్జీదారుడు సంతృప్తి చెందకపోతే తిరిగి రీ ఓపెన్ చేయడం కూడా జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు.

## తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం .. డిఎంహెచ్ఓ మహేశ్వరరావు



భీమవరం ఆగస్టు 1 ప్రభాతవార్త : తల్లిపాలే అమృతమని, నవజాత శిశువు ఆరోగ్యంగా పెరగడానికి తల్లిపాలు ఎంతగానో దోహదపడతాయని డిఎంహెచ్ఓ డి మహేశ్వరరావు అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, ప్రభుత్వ వైద్య శాఖ ఆధ్వర్యంలో భీమవరం లూథరన్ కళాశాలలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ర్యాలీ నిర్వహించారు. డిఎంహెచ్ఓ మహేశ్వరరావు మాట్లాడుతూ ప్రకృతి సిద్ధంగా లభించే పాలు బిడ్డకు ఎంతో మేలు చేస్తాయని, బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు ఇవ్వాలని అన్నారు. బిడ్డ శారీరక మానసిక ఎదుగుదలకు అవసరమైన కొవ్వులు, పిండి పదార్థాలు, ప్రోటీన్స్, విటమిన్లు వంటి పోషకాలన్నీ తల్లిపాలలో సమతూకంలో ఉంటాయని, కావు తర్వాత మొదటి రెండు మూడు రోజుల్లో వచ్చే ముర్రుపాలు చాలా ముఖ్యమని, ఇవి ఒక రకంగా తొలి టీకా లాంటివని అన్నారు. ఆరోగ్య కార్యకర్తలు అప్పుడేపుట్టిన శిశువుకు నీరు, గ్లూకోజు నీరు, తేనెలాంటి పదార్థాలు తాగించొద్దని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన తరువాత మొదటి ఆరు నెలలు కూడా బిడ్డ ఎదుగుదలకు తల్లిపాలను మించిన ఆహారం మరొకటి లేదని, నేడు డాక్టర్లు కూడా బిడ్డకు తల్లిపాలు తప్పనిసరి అని చెబుతున్నారని అన్నారు. ఈనెల 7వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను అవగాహనా ప్రచార కార్యక్రమాలను తెలిపారు. అనంతరం ఆశ వర్కర్స్, హెల్త్ సూపర్ వైజర్స్ ఏఎన్ఎం, మెడికల్ ఆఫీసర్లతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డిఆర్ ఎంహెచ్ డాక్టర్ సుగుణ రావు, ఎస్ వో సర్వేశ్వర ప్రసాద్, కంప్యూటర్ సెక్షన్ పి భాస్కరరావు, హెల్త్ సూపర్ వైజర్స్, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## ఏ పి పి ఎస్ సి పరీక్షలు కట్టు దిట్టంగా జరపాలి



భీమవరం ఆగస్టు 1 ప్రభాతవార్త : ఏపిపిఎస్సి నిర్వహించే డిపార్ట్మెంటల్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.కృష్ణవేణి అధికారులకు సూచించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయం డిఆర్వో ఛాంబర్ నందు జిల్లా రెవెన్యూ అధికారి కె.కృష్ణవేణి ఏపిపిఎస్ సి అధికారులు, పోలీస్, విద్యుత్, వైద్యశాఖ, పరీక్షా కేంద్రాల చీఫ్ సూప రింటెండెంట్లు, లైజన్ అధికారులతో పరీక్షల నిర్వహణపై జిల్లా రెవిన్యూ అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ సర్వీస్ డిపార్ట్మెంటల్ పరీక్షలు రేపటి నుండి 02, 03, 04 తేదీలలో ఉదయం, సాయంత్రం రెండు పరీక్షా కేంద్రాలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. తాడేపల్లిగూడెం – పెదతాడేపల్లిలో శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాల, తాడేపల్లిగూడెంలో శశి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ %z% ఇంజనీరింగ్ కాలేజీలలో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రాలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఉదయం గం.10:00 నుండి గం.12:00 వరకు, సాయంత్రం గం.3:00 నుండి గం.5:00 వరకు జరుగుతాయని , మొత్తం 851 మంది వివిధ శాఖలు ఉద్యోగ అభ్యర్థులు హాజరవుతారని ఆమె తెలిపారు. అభ్యర్థులు ఏపిపిఎస్సి జారీచేసిన హాల్ టికెట్ తో పాటు, ఎంప్లాయి ఐడి కార్డు తప్పనిసరిగా తీసుకెళ్లాలని ఆమె సూచించారు. దివ్యాంగులు, గర్భిణీ స్త్రీలు ఉంటే వారికి గ్రౌండ్ ఫ్లోర్ లో పరీక్షలు వ్రాసేలా చూసి, ప్రత్యేక ఏర్పాటు చెయ్యాలన్నారు. మొబైల్ ఫోన్లు, కాలిక్యు లేటర్లు, ఐప్యాడ్, బ్లూటూత్, పేజర్ లేదా ఇంటర్నెట్ ప్రోగ్రామింగ్ చేయగల ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రానికి అనుమతి లేదని సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. పరీక్ష కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆమె అన్నారు. పరీక్షల అనంతరం పేపర్లు బండిల్స్ గా చేసి స్ట్రాంగ్ రూమ్ కి పంపించా లని జిల్లా రెవిన్యూ అధికారి కె. కృష్ణ వేణి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపిపిఎస్సి సహాయ కార్యదర్శి టియస్ రాజ గోపాల్, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, లైజన్ ఆఫీసర్లు, పోలీస్, విద్యుత్, హెల్త్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక సామాజిక సేవలకు ఆదర్శం అదిలక్ష్మి



భీమవరం ఆగస్టు 1 ప్రభాతవార్త :ఆధ్యాత్మిక సామాజిక సేవలకు ఆదర్శం స్వర్గీయ నాయుడు అదిలక్ష్మి అని, కష్టకాలంలో కుటుంబాలకు అతీతంగా సహాయ సహకారాలను అందిస్తూ ఎన్నో కుటుంబాలకు వెలుగునింపిన మహోన్నత వ్యక్తి ఆదిలక్ష్మి అని ఎఎంసి మాజీ చైర్మన్ ఏఎస్ రాజు అన్నారు. ప్రముఖ ఆధ్యాత్మికవరులాలు నాయుడు ఆదిలక్ష్మి వర్ధంతి కార్యక్రమాన్ని గునుపూడి నామవారి సెంటర్ లోని ఆంజనేయ స్వామి గుడి వద్ద వారి కుమారులు నాగేంద్ర, అయ్యప్పల ఆధ్వర్యంలో 500 మంది పేదవారికి అన్నదానం నిర్వహించారు. జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు తోట భోగయ్య , మాజీ కౌన్సిలర్లు నల్లం రాంబాబు, కోడే యుగంధర్, సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు నరహరిశెట్టి కృష్ణ మాట్లాడుతూ గతించిన వారి పేరిట సేవా కార్యక్రమాలు చేయడం భగవత్ సేవతో సమానమని అన్నారు. కార్యక్రమంలో ఆదిలక్ష్మి కుమారులు అయ్యప్ప, నాగేంద్ర, దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో కాయకూరలు కొనలేం



భీమవరం ఆగస్టు 1 ప్రభాతవార్త :భీమవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి ఆధ్వర్యంలో భీమవరం మండలం దొంగపిండి గ్రామంలో మహాశక్తి చైతన్యయాత్రను నిర్వహించి స్థానిక మహిళలకు చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా దొంగపిండి గ్రామ సర్పంచ్ బొడ్డు దేవర మాట్లాడుతూ జగన్ అధికారం చేపట్టక రాష్ట్రంలో పంచాయతీ నిధులు లేక అభివృద్ధి శూన్యమైందని నిత్యావసర సరుకులు కాయకూరల రేట్లు పెరిగి కేజీ టమాట 200 రూపాయలు అమ్ముతున్నారని విమర్శించారు. తెలుగు మహిళా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాదాసు కనకదుర్గ మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్లు ఎక్కడ చూసినా చెరువుల దర్శనమిస్తున్నాయని డ్రైన్లు పూడిక తీయకపోవడంతో అనేకచోట్ల డ్రైన్లు రోడ్లపై ప్రవహిస్తున్నాయని తెలిపారు. భీమవరం పట్టణ మహిళా అధ్యక్షురాలు ఎండి షమీనా మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలోకి రాగానే మహాశక్తి పథకాలను అమలు చేస్తారని చంద్రబాబుతోనే మహిళ అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు. ఈకార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బి.పద్మ భీమవరం మండల అధ్యక్ష కార్యదర్శులు రేపు వెంకన్న కౌరు పుష్పశంకర్ మండల తెలుగు యువత అధ్యక్షుడు కొయ్యలగడ్డ గణపతి బిజీపీ మండల అధ్యక్షుడు బొద్దు మోహన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేయండి...

### అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్...



భీమవరం ఆగస్టు 1 ప్రభాతవార్త :నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆదేశించారు. ఆ మేరకు మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో మున్సిపల్, ఆర్ అండ్ బి శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పలు శాఖలకు సంబంధించిన అభివృద్ధి పనులు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని, వాటిని మరింత వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా పట్టణంలో మున్సిపల్ నిధులతో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఇందులో భాగంగా సిసి రోడ్లు, డ్రైనేజ్ నిర్మాణాలు చేపట్టడం జరిగిందని అన్నారు. అదే మాదిరిగా పట్టణంలో మరికొన్ని అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలు కూడా పంపడం జరిగిందని, వాటికి త్వరలోనే ప్రభుత్వం నుండి ఆమోదం వస్తుందని అన్నారు. ఆర్ అండ్ బి శాఖ నిధులతో నియోజకవర్గంలో కొత్త రోడ్ల నిర్మాణం తో పాటుగా మరమ్మతులకు నోచుకున్నచోట మరమ్మతులు కూడా చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమీక్షలో మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ సుధాకర్, ఎం ఈ త్రినాధ రావు, టౌన్ ప్లానింగ్ ఏసిపి గౌరు, ఆర్ అండ్ బి శాఖ ఈ ఈ లోకేశ్వరరావు, డిఇ రామారావులు పాల్గొన్నారు.

## ఆగస్టు 2 నుండి 7 తేదీ వరకు డిపార్ట్మెంటల్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి : డి ఆర్వో మూర్తి

### -జిల్లాలో డిపార్ట్మెంటల్ పరీక్షలకు హాజరు కానున్న 181 మంది అభ్యర్థులు



ప్రభాతవార్త-ఏలూరు : ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో డిపార్ట్ మెంట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి అన్ని శాఖల అధికారులతో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా రెవెన్యూ అధికారి ఏవి ఎస్ఎస్ మూర్తి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని డిఆర్‌ఓ ఛాంబర్ లో మెడికల్, పోలీస్, ఆర్టీసీ, విద్యుత్, శాఖల అధికారులతో డిపార్ట్ మెంట్ పరీక్షల నిర్వహణపై డిఆర్‌ఓ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిఆర్‌ఓ ఎవిఎస్ఎస్ మూర్తి మాట్లాడుతూ ఆగస్టు 2 నుండి 7వ తేదీ వరకు డిపార్ట్మెంటల్ పరీక్షలు పెదపాడు మండలం వట్లూరులోని సిద్ధార్థ క్విజ్ సిటీ కంప్యూటర్స్ సంస్థలో ఆన్ లైన్ ఆఫ్ లైన్ లో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పరీక్షలకు వివిధ శాఖలకు చెందిన 181 మంది అభ్యర్థులు హాజరవుతారన్నారు. ఈ పరీక్షలు ఉదయం 10 గంటల నుండి ఒంటిగంట వరకు తిరిగి మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షకు హాజరయ్యే వారు ఉదయం 8:30 నుండి గ్రేస్ పిరియడ్ 9:30 వరకు మధ్యాహ్నం 1:30 నుండి 2.30 వరకు అభ్యర్థులను పరీక్షా కేంద్రానికి అనుమతిస్తారని, సమయానికి రాని వారిని పరీక్ష కేంద్రానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేపట్టాలని పోలీస్ అధికారులకు తెలిపారు. పరీక్షా కేంద్రం వద్ద జిరాక్సిలేటర్, ఏపిపిఎస్సి అధికారులు, పరీక్ష నిర్వాహకులు కేటాయించిన సిబ్బంది తప్ప ఇతర సిబ్బందిగాని, వ్యక్తులుగాని ఉండరాదని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు ఎలాంటి స్మార్ట్ వాచీలు మొబైల్ ఫోన్స్ ఐపాడ్ మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరన్నారు. పరీక్షా కేంద్రానికి సంబంధించిన ప్రాంతంలో ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులకు తెలిపారు. పరీక్ష నిర్వహించే తేదీల్లో పరీక్ష కేంద్రం నుండి వెళ్లే ఆర్టీసీ బస్సులను పరీక్ష కేంద్రం వద్ద రిక్వెస్ట్ స్టాపుగా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను సూచించారు. అలాగే పరీక్షా కేంద్రం వద్ద మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని మెడికల్ అధికారులకు సూచించారు. ఈ పరీక్షా కేంద్రానికి లైజన్ ఆఫీసర్ గా ఎన్వి.ప్రసాద్ నియమించినట్లు తెలిపారు. ఆన్లైన్ ద్వారా పరీక్షలు నిర్వహించే సమయంలో ఎటువంటి టెక్నికల్ సమస్యలు లేకుండా చూసుకోవాలని సిద్ధార్థ స్కూల్ ప్రతినిధికి సూచించారు. అభ్యర్థులు ఏపిపిఎస్సి జారీ చేసిన హాల్ టికెట్లుతో పరీక్ష కేంద్రానికి హాజరు కావలసి ఉంటుందన్నారు. సమావేశానికి ఏపిపిఎస్సి ఎస్ ఓ ప్రేమ కుమారి, ఏఎస్ఓ ఎం.భవాని, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ప్రసాద్ నాయుడు, హెల్త్ డిపార్ట్మెంట్ తరపున నరేంద్ర, సిద్ధార్థ స్కూల్ తరపున శ్రీనివాసరావు, ఆర్టీసీ తరపున వేణుగోపాల్, విద్యుత్ శాఖ తరపున ప్రవీణ్, కలెక్టరేట్ లోని హెచ్ సెక్షన్ సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

## ఓటర్ వెరిఫికేషన్ పక్కాగా జరగాలి



ఉండి. ఆగస్టు 1.ప్రభాత వార్త : గ్రామాలలో ఓటర్ వెరిఫికేషన్ పక్కగా జరగాలని స్థానిక ఇన్చార్జ్ తాసిల్దార్ వీరస్వామి నాయుడు బిఎల్వోలను ఆదేశించారు.స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ అసిస్టెంట్లు, విఆర్వోలకు ,బూత్ లెవెల్ సిబ్బందికి సమీక్ష సమావేశం వీరస్వామి నాయుడు అధ్యక్షతన మంగళవారం జరిగింది .ఈ సమావేశంలో వీరాస్వామి నాయుడు ఓటర్ వెరిఫికేషన్ గురించి పలు సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా వీరాస్వామి నాయుడు మాట్లాడుతూ గ్రామాలలో ప్రతి ఇంటికి ,గడపను సందర్శించి ఓటర్ వెరిఫికేషన్ పక్కాగా నిర్వహించాలని ఆదేశించడం జరిగిందన్నారు. .ఓటర్ వెరిఫికేషన్ బిఎల్ఓ లు అశ్రద్ధ చేయరాదని హితవు పలికారు. .ఏమైనా తప్పులు,ఒప్పులు ఉంటే వెంటనే సరి చేయాలని వివిధ చోట్ల మరణించిన, పెళ్ళిళ్ళు చేసుకుని వేరే చోటికి వెళ్లిన ఓట్లను గుర్తించాలని కోరారు. వెరిఫికేషన్ విషయంలో ఎటువంటి అశ్రద్ధ చేయరాదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు విఆర్వోలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## వన్డే విక్టరీ జోష్‌తో మరో టి20 సిరీస్!

### నేటి నుంచి భారత్ విండీస్ మధ్య ఐదు టి20 సిరీస్

**ట్రినిడాడ్,ఆగస్టు 2:** ప్రయోగాలుచేసి మరీ విండీస్‌పై వన్డేసిరీస్ సొంతంచేసుకున్న టీమిండియా రెండురోజుల వ్యవధిలోనే మరో సిరీస్‌కు సిద్ధం అయింది. ఈసారి వెస్టిండీస్‌తో టి20 సిరీస్‌లో తలపడుతోంది. హార్థిక్ పాండ్య నాయకత్వంలోని భారత్ బరిలోని దిగుతుండగా కీలక ఆటగాళ్లను ఎంపికచేసుకుని మరీ విండీస్ సిద్ధం అయింది. కుర్రాళ్లకు సదవకాశం వచ్చిన ఈసిరీస్‌ను వినియోగించుకుంటే వచ్చే ఏడాది జరిగే పొట్టికప్ సంగ్రామంలో ఆడే అవకాశం వచ్చింది. ఇకకొత్తసిరీస్‌లో ఐదు టి20ల సిరీస్ వచ్చింది. యువ బౌలర్లు అర్షదీప్‌సింగ్; ఉమ్రాన్ మాలిక్, ఆవేశ్‌ఖాన్,ముకేష్‌కుమార్, చాహల్, రవిబిష్ణోయ్, అక్షర్‌పటేల్‌తోకూడిన భారతబౌలింగ్‌దళం బరిలోకి వస్తున్నది. రోవ్‌మన్‌పావెల్, కేల్ మేయర్స్, రోస్టన్‌ఛేజ్, హెట్‌మెయిర్, పూరన్, హోల్డర్ వంటి హేమాహేమీలైన టి20 బ్యాటర్లను తట్టుకుని పరుగులు కట్టడిచేయాలి. భారత్ వెస్టిండీస్‌లమధ్య టి20 సిరీస్ మ్యాచ్‌లు తొలిటి20 గురువారం జరుగుతుంది. రెండో టి20 ఆరోతేదీ, మూడు ఎనిమిది, నాలుగో టి20 12వ తేదీ ఐదో టి20 మ్యాచ్ ఆగస్టు 13 జరుగుతుంది.రాత్రి ఎనిమిది గంటలకు ఈమ్యాచ్‌లన్నీ ప్రారంభం అవుతాయి. ఇక భారత్ జట్టులో హార్థిక్ పాండ్య, సూర్యకుమార్‌యాదవ్, ఇషాన్‌కిషన్, శుభ్‌మన్‌గిల్, యశస్విజైస్వాల్, తిలక్‌వర్మ,సంజుశాంసన్, అక్షర్‌పటేల్, చాహల్, అర్షదీప్‌సింగ్,ముకేష్‌కుమార్‌లుంటారని అంచనా. విండీస్‌నుంచి రోవ్‌మన్‌పావెల్, కేల్‌మేయర్స్, జాన్సన్ ఛార్లెస్, రోస్టన్ ఛేజ్,షిమ్రోఎన్ హెట్‌మెయర్, నికోలస్‌పూరన్; రొమారియో షెపర్డ్, ఒషానె థామస్, జాసన్ హోల్డర్, అకీల్ హుసేన్, అల్జారీజోసఫ్‌లను బోర్డునిర్ణయించింది.


## వన్డే ర్యాంకింగ్స్‌లో ఇషాన్, కుల్దీప్‌లు టాప్!

**ట్రినిడాడ్:** వెస్టిండీస్‌తో జరిగిన వన్డేసిరీస్‌ను 2:1తో టీమిండియా సాధించిన సంగతి తెలిసిందే. తాజాగా ఐసిసి బుధవారం ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్‌లో ఇషాన్‌కిషన్, కుల్దీప్ యాదవ్‌లు తన స్థానాలను మెరుగుపరుచుకున్నారు. బ్యాటింగ్ విభాగంలో ఇషాన్‌కిషన్ 43వ ర్యాంక్, బౌలర్లలో కుల్దీప్ 14వ ర్యాంకును సొంతంచేసుకున్నారు. విధ్వంసక ఓపెనర్ ఇషాన్ రెండో టెస్టు,మూడు వన్డేల్లో వరుసగా నాలుగు అర్ధసెంచరీలు కొట్టాడు. దాంతోఈ లెఫ్ట్ హ్యాండర్ 14 స్థానాలు ఎగబాకి 45వ ర్యాంకు సొంతంచేసుకున్నాడు. కుల్దీప్‌కూడా ఏకంగా 8స్థానాలు మెరుగుపడి 14వ ర్యాం కులో నిలిచాడు. ఈ సిరీస్‌లో కుల్దీప్‌మూడు వన్డేల్లోను ఏడు వికెట్లు తీసాడు.వన్డేసిరీస్‌లో రెండు, మూడు వన్డేలకు దూరంగా ఉన్న కోహ్లీ, రోహిత్‌లు ఒక్కో స్థానం కోల్పోయారు. అంతకుముందు టాప్10లో హిట్‌మ్యాన్ ఉంటే 11వస్థానం, 8వ స్థానంలో ఉన్న కోహ్లీ 9వ ర్యాంకుకు పడిపోయారు. ఇక బౌలింగ్ రాంకింగ్స్‌లో గాయంతో వన్డే సిరీస్‌కు దూరంఅయిన మహ్మద్‌సిరాజ్ ఒకస్థానం దిగజారి 677 పాయింట్లతోనాలుగో స్థానంలోనిలిచాడు. పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ అజం టాప్‌రాంక్ కాపాడుకున్నాడు. 886 పాయింట్లతో బాబర్ ఆజమ్ తొలిస్థానంలో ఉండగావండర్‌డుసెన్777 పాయింట్లతో రెండు,755 పాయింట్లతో ఫకర్‌జమాన్ మూడోస్థానంలో ఉన్నాడు. టీమిండియానుంచి శుభ్‌మన్‌గిల్ 724 పాయింట్లతో ఏడోస్థానంలో ఉన్నాడు. ఇకబౌలర్ల విభాగంలో జోష్ హేజిల్‌వుడ్ 705 పాయింట్లతో టాప్‌లో ఉంటే 686 పాయింట్లతో మిచెల్‌స్టార్క్, 682 పాయింట్లతో రషీద్‌ఖాన్‌లు రెండుమూడుస్థానాల్లో నిలిచారు.

## ఆట







## ఆస్ట్రేలియా ఓపెన్ సూపర్‌లో.. సింధు, ప్రణయ్,శ్రీకాంత్‌ల బోణీ

**సిడ్నీ:** భారత స్టార్ షట్లర్ పివిసింధు, ప్రణయ్; కిడాంబిశ్రీకాంత్‌లు ఆస్ట్రేలియా ఓపెన్ సూపర్ 500 బ్యాడ్మింటన్ టోర్నీలో బోణీచేసారు. బుధవారం జరిగిన మహిళల సింగిల్స్ తొలిరౌండ్‌లో మాజీ వరల్డ్ ఛాంపియన్ పివిసింధు 21-18, 21-13 తేడాతో భారత్‌కే చెందిన అష్మితా చాలిహాపై గెలుపొందింది. తనకంటే జూనియర్ అయిన అష్మితాపై పివిసింధు పూర్తి ఆధిపత్యం చెలాయించింది. రెండుగేమ్స్‌ను వరుసగా గెలిచి రెండోరౌండ్‌కు దూసుకువెళ్లింద.ఇ తొలిరౌండ్‌లో కాస్తపోరాడిన అస్మితా రెండో రౌండ్‌లో సింధు స్మాష్‌లైన్‌గేమ్‌కు చేతులెత్తేసింది. పురుషుల సింగడిల్స్‌లో ఆరోసీడ్ హెచ్‌ఎస్‌ప్రణయ్ 21-18, 16-21, 21-15 తేడాతో హాంకాంగ్ షట్లర్ లీచూక్‌యీని ఓడించాడు. ఈ విజయం కోసం ప్రణయ్ ఎక్కువ శ్రమించాడు. హాంకాంగ్‌ప్లేయర్ గట్టిపోటీ ఇవ్వడంతోమూడుగేమ్స్‌లోనూ ప్రణయ్ ఎంతోకష్టపడాల్సివచ్చింది. రెండో గేమ్ ఓడినా మూడో గేమ్‌లో పుంజుకుని హాంకాంగ్ ప్లేయర్‌ను మట్టికరిపించాడు. ఇక మరో మ్యాయచ్‌లో కిడాంబి శ్రీకాంత్ 21-18, 21-7 తేడాతో జపాన్ ప్లేయర్ కేంటా నిషిమోటోను చిత్తుచేసాడు. శ్రీకాంత్ ఆడుతూ పాడుతూ ఈగేమ్ గెలిచాడు. ముందురోజు ప్రారంభం అయిన ఈ టోర్నీలో కామన్వెల్త్ గేమ్స్ రజత పతకధారులు డబుల్ షట్లర్లు పుల్లెల గాయిత్రి ట్రీసీ జాలీలు శుభారంభంచేసారు. 17వ ర్యాంకర్ గాయత్రి ట్రీసా 21-16, 21-17 తేడాతో 29వ ర్యాంకర్ కేథరిన్ చోయిజోసెప్పైన్‌వు జోడీని మట్టికరిపించారు.

## వర్సిటీ గేమ్స్‌లో అథ్లెట్ పరుగు విడియో వైరల్!




**బీజింగ్:** చైనాలో జరుగుతున్న వేసవి వరల్డ్ యూనివర్సిటీగేమ్స్‌లో మహిళల 100 మీటర్ల రేసు విడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. కొత్త రికార్డులేమీ కాదు కానీ ఈ టోర్నీలో ఒక అథ్లెట్‌ప్రదర్శన విస్తుపోయేలాచేసింది. అంతర్జాతీయ టోర్నీలో పాల్గొన్న ఈ అథ్లెట్ కనీస పోటీ కూడా ఇవ్వలేదు. నిబంధనల ప్రకారం ఆటకు ముందు వార్మప్ మూవ్‌మెంట్స్‌కూడా చేయలేకపోయింది. ఆమెప్రవర్తన అక్కడున్నవారిని ఆశ్చర్యపోయేలాచేసింది. చెంగ్డూవేదికగా జరుగుతున్న 31వ సమ్మర్ వరల్డ్‌వర్సిటీగేమ్స్ జరుగుతున్నాయి.మహిళల 100 మీటర్ల రేస్ నిర్వహించగా సోమాలియా తరపున నస్రా అబుకర్ ఆలీ అనే అథ్లెట్‌పాల్గొంది. రేసుప్రారంభానికి ముందు ఆటగాళ్లంతా పోటీకి సిద్ధం అవుతూ వార్మప్‌మూవ్‌మెంట్స్‌చేస్తుంటే నస్రా వాటిని చేయలేకపోయింది. ఈ పోటీకి ఆమె ఏమాత్రం ఫిట్‌గా లేదు. ప్రారంభం కాగానే అథ్లెట్లు చిరుతల్లా దూసుకుపోతుంటే నస్రా మాత్రం చాలా నిదానంగా పరిగెత్తుతూ కనిపించింది. మిగిలినవారంతా 12 సెకన్లలోపే రేసును పూర్తిచేస్తే నస్రామాత్రం పార్కులో పరుగెడుతున్నట్లు బాధ్యతా రాహిత్యంగా ఉంది. ఈరేస్ వీడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అయింది. కాగా ఈ అథ్లెట్ నస్రా సోమాలియా అథ్లెటిక్ ఫెడరేషన్ అధ్యక్షుడు మేనకోడలు కావడం ఈ వివాదానికి మరింత ఆజ్యంపోసింది. బంధుప్రీతి కారణంగానే కనీస అర్హతకూడా లేని ఈమెను పోటీలకు ఎంపికచేసారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి.

## భద్రత రీత్యా భారత్ పాక్ మ్యాచ్ రీషెడ్యూల్!




**న్యూఢిల్లీ:** భారత్ వేదికగా అక్టోబరునుంచి ప్రారంభం అవుతున్న వన్డేప్రపంచకప్ కోసం అన్ని జట్లు సిద్ధం అవుతున్నాయి. భారత్ పాక్ మ్యాచ్‌తేదీపై మాత్రం ఇప్పటికీ అనిశ్చితి కొనసాగుతోంది. భద్రతా కారణాల రీత్యా ఈమ్యాచ్ తేదీ మార్పుపై బిసిసిఐ, ఐసిసి అధికారిక ప్రకటన చేస్తాయని తెలుస్తోంది. తేదీమార్పుపై అటు పాక్‌క్రికెట్‌బోర్డుకూడా అంగీకరించినట్లు తెలుస్తోంది. ముందుగా విడుదలచేసిన షెడ్యూలుప్రకారం భారత్ పాక్ మ్యాచ్ అక్టోబరు 15న అహ్మదాబాద్ వేదికగా జరగాలి. అయితే నవరాత్రి ఉత్సవాల ప్రారంభంరోజునే ఈమ్యాచ్ ఉండటంతో భద్రతా సంస్థలు మ్యాచ్‌తేదీనిమార్చాలని బిసిసిఐకి సూచించాయి. దీనితో మ్యాచ్‌తేదీని ఒకరోజు ముందుకు అంటే 14వ తేదీకి మార్చాలని నిర్ణయించినట్లు సమాచారం. పిసిబి కూడా ఈ తేదీకి అంగడీకరించింది. పాకిస్థాన్ తలపడే రెండు మ్యాచ్‌ల తేదీలమార్పులకు సంబంధించి ఐసిసి, బిసిసిఐ చేసినప్రతిపాదనలకు పిసిబి అంగీకరించిందని తెలుస్తోంది. అక్టోబరు 14న తెలామ్యాచ్ అంతకుముందు శ్రీలంకతోజరిగే మ్యాచ్ తేదీ కూడా మార్చాలనినిర్ణయించినట్లు సమాచారం. బాబర్ ఆజమ్ సేనశ్రీలంకతో హైదరాబాద్‌లో అక్టోబరు 12న మ్యాచ్ ఆడాలి. అయితే మొదటిమ్యాచ్ తేదీ మారుతుండటంతో ఈమ్యాచ్‌ను కూడా రెండురోజులముందుకు అంటే అక్టోబరు పదవ తేదీకి జరుపుతారని సమాచారం. దీనితో భారత్‌తోమ్యాచ్‌కుముందు పాకిస్థాన్‌కు మూడు రోజుల వ్యవది లభిస్తుంది. రెండుమ్యాచ్‌ల తేదీలను మార్చేందుకు ఐసిసి, బిసిసిఐలు పిసిబిన ఇసంప్రదించాయి. మరికొన్ని జట్లుకూడా మ్యాచ్‌లను రీషెడ్యూలుచేయాలనికోరుతున్నాయి. దీనితో త్వరలో అప్‌డేటెడ్ షెడ్యూలును ప్రకటించేందుకు బిసిసిఐ సిద్ధం అవుతోంది.

## వాణిజ్యం

## స్టాక్ మార్కెట్లకు ఫిట్చ్ రేటింగ్స్ ఎఫెక్ట్

**ముంబై, ఆగస్టు 2:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం భారీ నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లతో పాటు దేశీయ మార్కెట్ సూచీలు భారీగా పతనమయ్యాయి. అమెరికా సార్వభౌమ రేటింగ్‌ను ఫిట్చ్ రేటింగ్ ఏజెన్సీ తగ్గించడం ఇందుకు కారణం. ఎఎఎగా ఉన్న రేటింగ్‌ను ఎఎప్లస్‌కు తగ్గించడంతో పాటు రానున్న మూడేళ్లలో అగ్రరాజ్య ఆర్థిక వ్యవస్థ మరింత క్షీణిస్తుందని సంకేతాలిచ్చింది. పెరుగుతున్న రుణ భారాన్ని ఇందుకు కారణంగా చూపింది. 2011లోనూ ఇలానే స్టాండర్డ్ అండ్ పూర్ రేటింగ్ ఏజెన్సీ అమెరికా రేటింగ్‌ను తగ్గించింది. అప్పట్లో ప్రపంచ మార్కెట్లూ ఇలానే స్పందించాయి. ఇప్పుడూ అదే తరహాలో స్పందించడంతో సూచీలు పతనమయ్యాయి. దీంతో అంతర్జాతీయ మార్కెట్లు సహా దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలూ నష్టాల బాటపట్టాయి. దేశీయ సూచీల నష్టానికి కొన్ని ఇతర కారణాలూ తోడయ్యాయి. మొత్తానికి ఫిట్చ్ ఎఫెక్ట్‌తో సెన్సెక్స్ ఓ దశలో 1000కిపైగా నష్టపోయింది. తర్వాత కోలుకుంది. ఆసియా మార్కెట్లన్నీ నష్టాల్లో ముగియగా, యూరోపియన్ మార్కెట్లు కూడా నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ఉదయం 66,064.41 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైన సెన్సెక్స్ రోజంతా నష్టాల్లోనే కొనసాగించింది. ఓ దశలో వెయ్యికిపైగా పాయింట్లు క్షీణించి 65,431.68 వద్ద కనిష్టానికి చేరింది. చివరికి కాస్త కోలుకుని 676.53పాయింట్లు నష్టపోయి 65,782.78 పాయింట్లవద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 207 పాయింట్లు క్షీణించి 19,526.55 పాయింట్ల వద్ద నిలిచింది. నెస్లే ఇండియా, ఏసియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, టెక్ మహీంద్రా మినహా మిగిలిన అన్ని షేర్లూ క్షీణించాయి. దలాల్ స్ట్రీట్‌లో గత కొన్ని రోజులుగా విదేశీ ఇన్వెస్టర్లు అమ్మకాలకు దిగుతున్నారు. మంగళవారం నాటి ట్రేడింగ్ సెషన్‌లో రూ.93 కోట్ల విలువైన షేర్లను విక్రయించినట్లు డేటా చెబుతోంది.



## కింగ్ ఫిషర్‌తోనే మాల్యా పతనం: కిరణ్ మజుందార్

**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** ప్రముఖ పారిశ్రామికవేత్త విజయ్ మాల్యా గురించి తెలియని వారు చాలా తక్కువ మందే ఉంటారు. ఎందుకంటే బ్యాంకులకు రూ.9వేల కోట్లకుపైగా రుణాలు ఎగేసి, విదేశాలకు పారిపోయిన వ్యక్తిగా ఆయన ఆరోపణలు ఎదుర్కొన్నారు. ప్రస్తుతం బ్రిటన్‌లో తలదాచుకుంటున్న ఆయన్ను భారత్‌కు తీసుకు వచ్చే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. పరారీలో ఉన్న ఆర్థిక నేరగాడిగా ఆయనపై ముద్ర పడింది. దీనంతటికీ కారణం ఆయన స్థాపించిన కింగ్ ఫిషర్ ఎయిర్‌లైన్స్ అనే చెప్పుకోవాలి. 2008 వరకు విజయ్ మాల్యా దేశంలో లిక్కర్ కింగ్‌గా గొప్ప పేరు ప్రఖ్యాతులు పొందిన వ్యాపారవేత్త. మెక్ డొవెల్, యునైటెడ్ బ్రూవరీస్ సంస్థలకు అధినేతగా ఉన్నారు.



కానీ చివరకు వ్యాపారాలన్నీ అమ్ముకుని, కింగ్ ఫిషర్ ఎయిర్‌లైన్స్ మూసేసుకుని విదేశానికి పారిపోయే పరిస్థితికి దారి తీసిన కారణాన్ని మరో ప్రముఖ వ్యాపారవేత్త బయోకాన్ చైర్ పర్సన్ కిరణ్ మజుందార్ షా వెల్లడించారు. జెరోదా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ నిర్వహించిన పాడ్ కాస్ట్‌లో తన అభిప్రాయాలను ఆమె పంచుకున్నారు. మాల్యా తనకు మంచి స్నేహితుడిగా ఆమె పేర్కొన్నారు. తనను సోదరిగా ఆయన పిలిచే వారని చెప్పారు. యునైటెడ్ బ్రూవరీస్ గ్రూప్ అధినేతగా ఉన్న మాల్యా కొత్త వ్యాపారాల్లో ప్రయత్నాలు చేశారని, ఆ క్రమంలో 2003లో కింగ్ ఫిషర్ ఎయిర్‌లైన్స్ స్థాపించడమే ఆయన చేసిన పెద్ద తప్పు అని కిరణ్ మజుందార్ షా పేర్కొన్నారు. 2008లో ఎయిర్ డెక్కన్‌ను కొనుగోలు చేసిన తర్వాత నుంచి మాల్యా పతనం మొదలైనట్లు చెప్పారు. 'వేగంగా అంతర్జాతీయ సర్వీసుల్లోకి వెళ్లడమే పెద్ద తప్పిదం. ఎయిర్ డెక్కన్‌ను కొనుగోలు చేసిన నాటి నుంచి ఆయన సామ్రాజ్య క్షీణత మొదలైంది. ఎయిర్‌లైన్స్ ఆర్థికంగా లాభసాటి కాలేదు. బీర్ వ్యాపారం వెలిగిపోతోంది. దానికే పరిమితమై ఉంటే అతడు ఇప్పటికీ గొప్ప విజయవంతమైన వ్యాపారవేత్తగా కొనసాగే వారు అని కిరణ్ మజుందార్ షా వివరించారు.

## క్షీణించిన అమెరికా క్రెడిట్ రేటింగ్స్

**వాషింగ్టన్, ఆగస్టు 2:** అమెరికా ఆర్థిక పరిస్థితి ఏ మాత్రం బాగోలేదు. చైనా తర్వాత యుఎస్ పరిస్థితి సన్నగిల్లిందని రేటింగ్ ఏజెన్సీ చర్యలు హెచ్చరిస్తున్నాయి. ఇది నిజంగా అతిపెద్ద ఆర్థిక వ్యవస్థకు షాకింగ్ న్యూసే. ప్రముఖ రేటింగ్ సంస్థ ఫిట్చ్ అమెరికా క్రెడిట్ రేటింగ్ తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఇటీవలి సంవత్సరాల్లో యుఎస్ ఆర్థిక, రుణాల పరిస్థితి మరింత దిగజారిందని ఏజెన్సీ పేర్కొంది. 2011 తర్వాత అమెరికా క్రెడిట్ రేటింగ్ పడిపోవడం ఇదే తొలిసారి. ఈ క్రమంలో ఫిట్చ్ అమెరికా రేటింగ్‌ను ఎఎఎ నుంచి ఎఎప్లస్‌కి తగ్గించింది. పెరుగుతున్న అప్పుల భారం దృష్ట్యా తాజా తగ్గింపు జరిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అమెరికా అప్పులు జిడిపిలో 98శాతంగా ఉన్నాయి. గత 20యేళ్లలో అమెరికాలో పాలనా స్థితి మరింత దిగజారిందని ఫిట్చ్ పేర్కొంది. ఫిట్చ్ అనేది దేశాలు లేదా కంపెనీల క్రెడిట్ యోగ్యతను అంచనా వేసే ప్రపంచం లోని మూడు ప్రధాన స్వతంత్ర ఏజెన్సీల్లో ఒకటి. అయితే యుఎస్ ఆర్థిక మంత్రి జానెట్ యెల్లెన్ దీనిని ఏజెన్సీ తాజా చర్యను ఏకపక్షమైనదిగా పేర్కొన్నారు. 2018-2020 మధ్యకాలానికి సంబంధించిన పాత డేటా ఆధారంగా ఏజెన్సీ ఈ రేటింగ్‌ను ఇచ్చిందని ఆయన అన్నారు. రానున్న కాలంలో రేటింగ్ మరింతగా దిగజారే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పెట్టు బడిదారులు క్రెడిట్ రేటింగ్‌లను ఇన్వెస్ట్‌మెంట్ నిర్ణయాలు తీసుకోవటానికి బెంచ్‌మార్క్‌గా పరిగణిస్తారు. కంపెనీ లేదా ప్రభుత్వ సాధనాల్లో డబ్బు పెట్టుబడి పెట్టడంలో ఎంత రిస్క్ ఉంటుందో ఇది చూపిస్తుంది. యుఎస్ ప్రభుత్వ సాధనాల్లో పెట్టుబడి పెట్టడం సురక్షితమైనదిగా పరిగణించబడుతుంది. ఎందుకంటే దాని ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోని అతిపెద్ద పరిమాణాన్ని కలిగిఉంది. ఇతర దేశాల కంటే స్థిరంగా ఉంది. అయితే ఈ యేడాది ప్రభుత్వం తీసుకున్న రుణంపై భారీ రాజకీయ ప్రతిష్టంభన నెలకొంది. అమెరికా ఆర్థిక వ్యవస్థ దిగజారితే అది పరోక్షంగా ప్రపంచదేశాల ఆర్థికాలను దెబ్బతీస్తుంది.




## హార్లే డేవిడ్‌సన్ ధరలు పెంపు!

**ముంబై, ఆగస్టు 2:** హార్లే డేవిడ్‌సన్ ప్రియులకు భారీ షాక్. హీరో మోటోకార్ప్ హార్లే డేవిడ్‌సన్ బైక్స్ లేటెస్ట్ బైక్ ధరలను భారీగా పెంచేసింది. ఏకంగా రూ.,10,500మేర ధరలను పెంచింది. ఈ పెరుగుదల అన్ని వేరియంట్లకు వర్తిస్తుందని హీరోమోటోకార్ప్ ధృవీకరించింది. ధర పెంపు తర్వాత, హార్లే డేవిడ్‌సన్ ఎక్స్ 440 బైక్ ధర రూ.2,39,500 నుంచి ప్రారంభమవుతుంది. ప్రస్తుత ప్రారంభ ధర ఆగస్టు 3 వరకు అందుబాటులో ఉంటుంది. ఆసక్తి గల కొనుగోలుదారులు రూ.5వేల టోకెన్ మొత్తాన్ని చెల్లించి బైక్‌ను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చు. హీరో మోటోకార్ప్ గత నెలలో విడుదల చేసిన హార్లే డేవిడ్‌సన్ ఎక్స్ 440 కొత్త ధరను ప్రకటించింది. హీరో మోటోకార్ప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నిరంజన్ గుప్తా మాట్లాడుతూ, హార్లే డేవిడ్‌సన్ ఎక్స్ 440 ప్రారంభించినప్పటి నుంచి మంచి ఆదరణ లభించిందనీ, ఆన్‌లైన్ బుకింగ్‌ల తదుపరి విండోకు వర్తించే కొత్త ధరను ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు. హీరో మోటో భాగస్వామ్యంతో, అమెరికా ప్రీమియం ఆటోమొబైల్ హార్లే డేవిడ్‌సన్ భారత మార్కెట్‌లో తన పోర్ట్‌ఫోలియోను అందుబాటులోకి తెస్తోంది. డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతున్నట్లు హీరో మోటోకార్ప్ ధృవీకరించింది.




## ఇండిగో నికరలాభం రూ.3091 కోట్లు

**ముంబై,ఆగస్టు 2:** దేశీయ విమానయాన సంస్థ ఇండిగో అత్యధిక లాభాలను నమోదుచేసింది. మొదటి త్రైమాసికంలో రూ.3091 కోట్ల నికరలాభం ఆర్జించింది. రాబడులు కూడా 30శాతం పెరిగాయి. క్రమానుగతంగా లాభాలు 236శాతం లాభాలు ఆర్జించాయి. అంతకుముందు ఆర్థికసంవత్సరంలో ఇదే కాలంలో చౌకధరల విమానయానసంస్థ 1064.2 కోట్లనష్టం చవిచూసింది. ఏడాది గడిచేసరికి ఒక్కసారిగా లాభాల్లోకి దూసుకువచ్చింది. అదేవిధంగా మార్చి త్రైమాసికంలలో నికరలాభం కూడా 236శాతం పెరిగింది. 919.8 కోట్ల మేర నమోదయి లాభం ఒక్కసారిగా రూ.3091 కోట్లకు చేరింది. టికెట్ల ధరలు పెంచడం, పోటీ నీరసించడంతో ఇండిగో నికరంగా 16,683 కోట్ల అమ్మకాలుచేసింది. గత ఏడాదితోపోలిస్తే 29.7శాతం వృద్ధిని నమోదుచేసింది. 12,855.3కోట్లు గత ఏడాది తొలిత్రైమాసికంలో నమోదుచేసింది. మార్చి త్రైమాసికంతో పోలిస్తే 17.8శాతం పెరిగింది. ఇక రాబడులపరంగాచూస్తే 17160 కోట్లరూపాయలు ఆర్జించింది. నిర్వహణ పనితీరు, సేవల అమలు, మార్కెట్‌సానుకూల పరిస్థితులే రాబడులను పెంచినట్లు సిఇఒ పీటర్ ఎల్బర్స్ వెల్లడించారు. అంతేకాకుండా ఈత్రైమాసికంలోనే కొత్తగా 500విమానాలను ఆర్డర్‌చేసామని సిఇఒ తెలిపారు.

## బిఎఫ్ఎస్ఐ రంగాల్లో లాభాల వృద్ధి

### మోతీలాల్ ఓస్వాల్ అంచనా

**ముంబై, ఆగస్టు 2:** దేశంలోని బ్యాంకింగ్, ఫైనాన్స్, సర్వీసెస్ రంగాల పనితీరు అంచనాలకు అనుగుణంగానే ఉందని ప్రముఖ ఆర్థికసేవల సంస్థ మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ ప్రకటించింది. దేశీయ బ్రోకరేజి సంస్థ ఈ త్రైమాసికంలో ఈ రంగాల సేవలు 120 విభిన్న కంపెనీల సేవలను పరిగణనలోనికి తీసుకుని అంచనా వేసింది. వీటి అంచనాలు ఏటికేడాది చొప్పున చూస్తే 47శాతం పెరిగినట్లు వివరించింది. నిఫ్టీ 12 నెలల గరిష్టంగాను, ఐదు శాతం డిస్కౌంట్‌లో సుదీర్ఘ కాలంపు సగటులో నడిచినట్లు మోతీలాల్ ఓస్వాల్ వివరించింది. ప్రత్యేకించి బిఎఫ్ఎస్ఐ, ఆటో రంగాలు 42 శాతం వార్షిక వృద్ధితో ఉన్నాయి. ఆటోమొబైల్ రంగం 10,200 కోట్లు లాభాలు ఆర్జించింది. అదే గత ఏడాది తొలి త్రైమాసికంలో 2900 కోట్లు నష్టం చవిచూసింది. నిఫ్టీ 50సూచీలో ఉన్న 43 కంపెనీలు 43శాతం లాభాల్లో వృద్ధిని నమోదు చేసాయి. టాటామోటార్స్ బిపిసిఎల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకులున్నాయి. బ్యాంకుల రాబడుల వృద్ధి కూడా స్థిరంగా ఉంది. యూనియన్ బ్యాంకు 15 బేసిస్ పాయింట్లు పెరిగినట్లు మోతీలాల్ ప్రకటించింది. ఇక ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలపరంగా చూస్తే గత ఏడాది నుంచి చూస్తే మొదటి త్రైమాసికంలో రూ.24,300 కోట్లు లాభదాయకతను నమోదు చేసాయి. అంతకుముందు ఏడాది ఇదేకాలంలో రూ.8300 కోట్లు నష్టం చవిచూసిన కంపెనీలు ఈ సారి లాభాలు పెంచుకోగలిగాయి. ఇక ఐటి సేవలరంగపరంగా కంపెనీల పనితీరు నీరసించింది.




## ఆటో సేల్స్ రివర్స్‌గేర్!

**ముంబై, ఆగస్టు 2:** దేశీయంగా ఆటో అమ్మకాలు జులైలో నెమ్మదించాయి. మారుతి సుజుకీ, హ్యుండాయ్ మోటార్స్ కంపెనీల విక్రయాలు ఒక అంకె వృద్ధికి పరిమితమయ్యాయి. మారుతి సుజుకీ గత ఆర్థిక సంవత్సరం జులైలో మొత్తం 1,75,916 వాహనాలను విక్రయించగా, జులైలో ఈ సంఖ్య స్వల్పంగా 3శాతం పెరిగి 1,81,630 యూనిట్లకు చేరింది. 'ఈ జులైలో మా ఎస్‌యువి అమ్మకాలు 42,620 యూనిట్లు. కేరళ ఓనమ్ పండుగతో ప్రారంభం కానున్న పండుగ సీజన్ నుంచి ఆటో పరిశ్రమ అమ్మకాల్లో వృద్ధి ఆశించవచ్చు' అని కంపెనీ మార్కెటింగ్ సేల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శశాంక్ శ్రీవాస్తవ తెలిపారు. హ్యుండాయ్ మోటార్స్ ఇండియా ఈ జులైలో 66,701 యూనిట్లను విక్రయించింది. గతేడాది ఇదే ఏప్రిల్‌లో అమ్మిన 63,851 వాహనాలతో పోలిస్తే నాలుగు శాతం అధికం. 'స్పోర్ట్ యుటిలిటీ వెహికల్ వాహనాలకు డిమాండ్ లభించడంతో జులైలో దేశీయంగా 60వేలకుపైగా అమ్మకాలను సాధించగలిగాము' అని కంపెనీ సిఒఒ తరుణ్ గార్గ్ తెలిపారు. టాటా మోటార్స్ స్వల్పంగా అమ్మకాలు తగ్గాయి. గతేడాది జులైలో 81,790 వాహనాలను విక్రయించగా, ఈ జులైలో నాలుగుశాతం తగ్గుదలతో 80,633 యూనిట్లకు పరిమితమయ్యాయి. మహీంద్రా అండ్ మహీంద్రా అమ్మకాల్లో 18శాతం వృద్ధి సాధించింది. గతేడాది జులైలో మొత్తం 56,148 యూనిట్లకు విక్రయించగా, ఈ జులైలో 66,124 వాహనాలను అమ్మింది. ముఖ్యంగా ప్యాసింజర్ విభాగంలో 29శాతం వృద్ధిని నమోదు చేసింది. ద్విచక్ర వాహన విక్రయాలకు డిమాండ్ కొనసాగడంతో చెప్పుకోదగిన స్థాయిలో విక్రయాలు జరిగాయి. బజాజ్ ఆటో 10శాతం తగ్గుదలను నమోదు చేసింది. రాయల్ ఎన్‌ఫీల్డ్ 12శాతం, హీరోమోటోకార్ప్ 32శాతం, టివిఎస్ మోటార్స్ 4శాతం అమ్మకాలు చొప్పున పెరిగాయి. మొత్తంగా వార్షిక ప్రాతిపదికన ప్యాసింజర్ వాహనాల విక్రయాలు 3శాతం స్వల్ప పెరుగుదల నమోదు చేశాయి. ఈ జులైలో వీటి విక్రయాలు 3,52,492 యూనిట్లకు చేరాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.